1-9Pg1exHMNWJQE.qxd:1-9Pg1exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1

ఫండే
గత వారంట్లో వైనాన్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
1-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 214 పేజీలు: 12 వెల: 8.00

పుతిన్‌కు ఐసిసి అరెస్టు వారంటు

మారిన హర్యానా పోలింగ్ తేదీలు

5లో

# ముంచెత్తిన వాన



మొగల్రాజపురం ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఇళ్లు ధ్వంసమైన దృశ్యం

## • పొంగుతున్న వాగులు, వంకలు • విజయవాడ, గుంటూరు, విశాఖలో కుండపోత • రవాణాకు తీవ్ర అంతరాయం.. విద్యా సంస్థలకు సెలవులు

**విజయవాడ,ఆగస్టు31, ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి, భారీ వర్షాల ప్రభావం కృష్ణా, గుంటూరు, విశాఖ ఎన్టీఆర్, ఉమ్మడిగోదావరి జిల్లాలు,ప్రకాశం జిల్లాపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. విజయవాడ, గుంటూరు, విశాఖ నగరాలు తడిసి ముద్దయ్యాయి. ఈ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటలకు తీరని నష్టం వాటిల్లింది. విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. రోడ్లపైకి వరద నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎపిలో పలు రైళ్లను రద్దు చేసారు. ఆర్టీసీ బస్సు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేసారు. వరద కారణంగా కొండ చరియలు విరిగిపడి నలుగురు మృతి చెందారు. వారి కుటుంబాలు వొక్కింటి సీఎం చంద్రబాబు రూ.5లక్షలు నష్ట పరిహారం ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లా నల్లవాగులో ముగ్గురు గల్లంతయ్యారు. అయితే వారు సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. గుంటూరు జిల్లాలో మరో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని పెదకాకాని మండలం ఉప్పలపాడు,గోళ్ళమూడి మధ్య వరద ఉద్ధృతికి కాల్వలో కారుకొట్టుకుని పోయింది. అందులో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయురాలు రఘువేంద్ర, పిల్లలు సాత్విక్, మాణ్విక్ మరణించినట్లు సమాచారం. నంద్యాల జిల్లా ఆత్మకూరులో భారీ వర్షానికి ఇళ్ళు దెబ్బతిన్నాయి. వర్షం దాటికి కర్నూలు నుంచి గుంటూరు వెళ్ళే ప్రధాన జాతీయ రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎన్టీఆర్‌జిల్లా గంపలగూడెం మండలం విన



ఏలూరు ప్రాంతంలో ఉధృతంగా ప్రవహిస్తున్న ఎర్రకాలువ

>>2



పెదకాకాని మండలంలో వాగులోకి కొట్టుకుపోయిన కారు

## బెజవాడలో విరిగిపడిన కొండచరియలు

### ♦ ఐదుగురు దుర్మరణం ♦ పలు ఇళ్లు నేలమట్టం ♦ డివిజన్‌లో పలు రైళ్లు రద్దు

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపిలేని వర్షంతో పలు చోట్ల రహదారులు చెరువులను తలిపిస్తున్నాయి. విజయవాడలోని విద్యాధరపురం, ఆర్ఆర్ నగర్, మొగల్రాజపురం, కొత్తపేట, కారల్ మార్క్స్, మహాత్మాగాంధీ రహదారులు జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల రహదారులపై మోకాళ్ళ లోతు నీరు చేర్చింది. విజయవాడ బస్టాండ్ పరిసర ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో వాహనదారులు, స్దానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రామవరప్పాడు రింగ్‌రోడ్డు వద్ద భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. నిడమానురు వరకు వాహనాలు నిలిచిపోయాయి. భారీ వర్షాలకు మొగల్రాజపురం

>>2



శనివారం విజయవాడలో బస్సులోతు వరదనీరు

## కొట్టుకుపోయిన కారు

### ముగ్గురు మృతి: మృతుల్లో ఇద్దరు పాఠశాల విద్యార్థులు
### కుండపోతతో వణికిన గుంటూరు,పల్నాడు,బాపట్ల జిల్లాలు
### కొండ చరియలు విరిగిపడి వృద్ధురాలి మృతి
### చెరువును తలపించిన కాజ టోల్‌గేట్ పరిసరాలు
### సత్తెనపల్లి-అమరావతి మధ్య నిలిచిపోయిన రాకపోకలు

**గుంటూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** గత 48 గంటల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు రాజధాని అమరావతి ప్రాంతమైన గుంటూరు జిల్లాను అతలాకుతలం చేశాయి. ఎడతెరిపిలేని భారీ వర్షంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు చోట్ల రహదారులు చెరువులను తలపించాయి. గుంటూరు జిల్లాలో ప్రధానంగా గుంటూరు-పెదకాకాని-విజయవాడ జాతీయ రహదారులన్నీ నీటమునిగాయి. ఇదిలా ఉండగా కాజ టోల్ గేట్ ప్రాంగణం శనివారం ఉదయం నుంచి వర్షం నీటితో నిండిపోయి చెరువును తలపించింది. దీంతో గుంటూరు-విజయవాడ మార్గంలో ప్రయాణికులు, వాహన

>>3

## వరద సహాయక చర్యలకు ప్రత్యేక బలగాలు

### -హోం మంత్రి అనిత



**విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై హోం,విపత్తు నిర్వహణ శాఖ అప్రత్తమైంది. అన్ని జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి వంగలపూడి అనిత ఫోన్‌లో మాట్లాడి సమీక్షించారు. ప్రాణ,ఆస్థి నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. బెజవాడలో కొం చరియలు విరిగిపడి నలుగురు మృతి చెందడంపై ఆమె విచారం వ్యక్తం చేశారు.


**భారీ వర్షాలపై మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష**

భారీ వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించిన ఆయన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. విజయవాడలో పలు ప్రాంతాలు నీట మునగడంపై ఆరా తీశారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల్లో నీరు పారేలా అడ్డంకులు తొలగించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

మా న్‌హోల్స్,విద్యుత్ స్థంభాల విషయంలో అప్రమత్తం చేయాలన్నారు. ప్రజా ప్రతినిథులంతా అందుబాటులోనే ఉన్నారని, వర్ష ప్రభావం తగ్గే వరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వారితో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు.

### వరద సహాయక చర్యల్లో అలసత్వం వద్దు
### సహాయక శిబిరాలు ఏర్పాటు చేయాలి
### కొండ చరియల వల్ల మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహకారం: సిఎం చంద్రబాబు

## అంతా అప్రమత్తం.. పూర్తి సాయం



**విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు,వరదల సమయంలోప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయి అప్రమత్తతో ఉంటే ప్రజల ఇబ్బందులను తగ్గించవచ్చని సిఎం చంద్రబాబు సూచించారు. ఇరిగేషన్,రెవిన్యూ శాఖలు సమన్వయంతో చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై భారీ స్థాయిలో నీరు చేరి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోందన్నారు. వీటిపై దృష్టి పెట్టాలని పరిస్థితికి అను గుణంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలన్నారు.

రాష్ట్రంలో భారీ వర్షాలపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, మంత్రులు, జిల్లా కలెక్టర్లు. ఎస్పీలు ఆయా శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వర్షాలపై పరిస్థితిని ముఖ్యమంత్రి సమీక్షించారు. భారీ వర్షాలరీత్యా ఎక్కడిక్కడ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సూచనలు చేయాలన్నారు. అవసరమైన సహాయక చర్యలకు ప్రభుత్వ సిబ్బంది ఉండాలని చెప్పారు. మ్యాన్‌హోల్,కరెంట్ తీగలు తెగిపడే అవకాశం ఉన్నందున ప్రమాదాలు జరుగకుండా చూడాలన్నారు. భారీ వర్షాలున్న ప్రాంతాల్లో విద్యాసంసలకు సెలవు ప్రకటించాలని ఆదేశించారు. వాగులు,వంకల వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలున్నా పంపిణీలో సచివాలయ ఉద్యోగులకు సిఎం చంద్రబాబు వెసులుబాటు కల్పించారు. ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులుంటే వచ్చే ఒకటి రెండు రోజుల్లో పంపిణీని పూర్తి చేయచ్చని తెలిపారు. ఈ విషయంలో సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి తీసుకురావద్దని,టార్గెట్ పెట్టవద్దని ఆయన కలెక్టర్లను ఆదేశించారు.

వర్షాలు లేని ప్రాంతాల్లో యథావిధిగా పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయి అప్రమత్తతో ఉంటే ప్రజలు ఇబ్బందులను తగ్గించవచ్చును. ఇరిగేషన్, రెవెన్యూశాఖలు సమన్వయంతో చెరువులపరిస్దితిని ఎప్పటి

>>2

## భారీ వర్షాలతో పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 31 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో రానున్న 3 రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నాయని వాతావరణశాఖ ఇచ్చిన ముందస్తు హెచ్చరికలతో దక్షిణ మధ్య రైల్వే నేడు, రేపు (ఈనెల 1,2 తేదీల్లో) రెండు రోజులపాటు అనేక రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ-తెనాలి-విజయవాడ మధ్య తిరిగే నంబర్ 07279/75 మెమో ప్రత్యేక రైలు సర్వీసును, గూడురు-విజయవాడల మధ్య తిరిగే నంబర్: 07458 ప్రత్యేక రైలును ఆదివారం రద్దు చేశారు.

వీటితోపాటు తెనాలి-రేపల్లె-తెనాలి మధ్య తిరిగే నంబర్: 07874/75 మెమో ప్రత్యేక రైలును, గుడివాడ-మచిలిపట్నం-గుడివాడల మధ్య తిరిగే నంబర్: 07868/69 మెమో ప్రత్యేక రైలును, భీమవరం-నిడదవోలు-భీమవరం మధ్య తిరిగే నంబర్: 07885/86 డెమో ప్రత్యేక రైలును, ఒంగోలు-విజయవాడ మధ్య తిరిగే నంబర్: 07576 మెమో ప్రత్యేక రైలును, విజయవాడ-మచిలిపట్నంల మధ్య తిరిగే నంబర్: 07898 మెమో ప్రత్యేక రైళ్లను ఆదివారం రద్దు చేయగా, మచిలిపట్నం - విజయవాడ

>>2



శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కొట్టుకుంటున్న కమిషనర్ కనకారావు, డిఇ భవాని శంకర్

## మున్సిపల్ కౌన్సిల్‌లో బాహాబాహీ

### ఉపముఖ్యమంత్రి ఊరిలో ఉద్యోగుల కొట్లాట
### కమిషనర్ కనకరావు, డిఇ భవాని శంకర్ మధ్య ఘర్షణ
### నివ్వెరబోయిన కౌన్సిలర్లు, పిఠాపురం ప్రజలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 31, ప్రభాతవార్త:** పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో సాధారణ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ వైస్‌చైర్ పర్సన్ పచ్చిమళ్ల జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అజెండా అంశాలపై చర్చ జరుగుతుండగా, కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. కమీషనర్ కనకారావు, మున్సిపల్ డిఇ భవాని శంకర్ తీవ్ర వాగ్వాదానికి దిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఎన్నికలు సమయంలో డిఇ భవాని శంకర్ సెలవుపై వెళ్లడంతో కొంతకాలంగా ఇద్దరి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. డిఇ విధి నిర్వహణలో ఉండగా మున్సిపల్ కాంట్రాక్టర్ బిల్లులకు సంబంధించి ఇచే ఫైల్స్‌పై కమీషనర్ సంతకాలు చేయించుకోవడం వివాదానికి దారి తీసింది. ఈ విషయంలో ఇద్దరి మధ్య మాటలు యుద్ధం చోటుచేసుకుని, చివరికి కౌన్సిల్ సభ్యులందరూ చూస్తుండగా బాహాబాహికి దిగారు. వ్యక్తిగత దూషణలు చేసుకుని కొట్టుకునే స్థాయికి దిగజారారు. కౌన్సిలర్లు ఉన్నారని కూడా చూడకుండా ఒకరిపై ఒకరు పరస్పర దాడులు చేసుకుని సమాజం సిగ్గుపడేలా ప్రవర్తించారు. సమావేశంలో ఉన్న కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది ఏమి చేయాలో అర్థం కాక అయోమయం పరిస్థితిలో ఉండిపోయారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి పరస్పర విభేదాలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం మంచి పని కాదని కౌన్సిలర్లు మండిపడ్డారు. ఇదిలా ఉంటే పిఠాపురం నియోజకవర్గంగా చేసుకుంటానని పిఠాపురాన్ని తన ఊరుగా మార్చుకుంటానని మాట ఇచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఊరులో మున్సిపల్ ఉద్యోగులు కొట్లాట రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో కమీషనర్ కనకారావు, డిఇ భవానీ శంకర్ ఒకరిపై ఒకరు సభ్య సమాజం సిగ్గుపడేలా అధికారులు తీరు కొట్లాటతో తేటతెల్లమయ్యింది. పోరా యూజ్‌లెస్ ఫెల్లో అంటూ ఒకరు.. పనికిమాలిన వెధవ అంటూ మరొకరు పత్రికలలో వాడరాన్ని బూతులు తిట్టుకుని ఉపముఖ్యమంత్రి ఊరుకు చెడ్డపేరు తెచ్చారని కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ ఉద్యోగులు వాపోయారు. ఒకరిపై ఒకరు కలబడి కొట్టుకోవడంతో ఇద్దర్ని విడదీసిన కౌన్సిలర్లు, అధికారులు తీరును చూసి నివ్వెరబోయారు. విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు వెంటనే విచారణచేపట్టారు. ఏది ఏమైనప్పటికీ అధికారులు తీరుని తప్పు పట్టిన పిఠాపురం ప్రజలు విచారణ

>>2

## చీటీ డబ్బు అడిగితే చితకబాది చంపేశారు!

### నలసానిపల్లెలో దారుణం.. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన భార్య

**గంగవరం,ఆగస్టు 31, ప్రభాతవార్త :** కష్టపడి చీటీలు కట్టి అవసరానికి చీటి పాడుకొని ఆ డబ్బు అడిగిన పాపానికి ఓ వ్యక్తిని చితకబాది చంపేసిన దారుణ సంఘటన చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో చోటు చేసుకుంది. మృతుని భార్య ధనమ్మ ఫిర్యాదు మేరకు వివరాలిలా..వి కోట సత్యసాయి నగర్‌లో నివాసం ఉంటున్న ప్రకాష్ చెట్లు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ప్రకాష్, ధనమ్మ దంపతులకు మండలంలోని కీలపట్ల పంచాయతీ నలసానిపల్లె గ్రామంలో బంధువులు ఉన్నారు. దీంతో నలసానిపల్లె గ్రామానికి చెందిన జి.ఎస్.శంకరయ్య చీటీలు నడుపుతుండడం,అతను ఈ దంపతులకు సమీప బంధువు కావడంతో శంకరయ్య వద్ద ప్రకాష్ రూ.10 లక్షలు చీటీను వేశాడు.

ప్రకాష్ తన కుటుంబ అవసరాల నిమిత్తం ఏడాది క్రితం తన చీటిని రూ.10 లక్షలకు గాను రూ.6 లక్షలకు పాడుకున్నాడు. చీటిఎత్తి ఏడాది గడుస్తున్న శంకరయ్య ప్రకాష్‌కు చీటి డబ్బులు ఇవ్వలేదు. ఇది ఇలా ఉండగా ప్రకాష్ బావ మర్ధి శోభన్‌బాబు, శారదమ్మ దంపతులకు కూడా శంకరయ్య వద్ద చీటిల డబ్బులు రూ.40లక్షలు ఇవ్వాల్సి ఉండగా శోభన్‌బాబు,శారదమ్మ దంప తులు ఈ నెల 28న నలసానిపల్లె గ్రామానికి వచ్చి శంకరయ్య తమకు ఇవ్వాల్సిన చీటి డబ్బులు గురించి అడిగితే శంకరయ్య కుటుంబ సభ్యులు సుబ్రమణ్యం స్వామి, చిన్నబిడ్డ, రాజేష్, మహేష్, సుధాకర్, రాజేంద్ర,స్వప్న,పార్వతీ,శోభలు ఆ దంపతులపై దాడి చేశారు.

దీనిపై శోభన్‌బాబు,శారదమ్మలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ



మృతుడు ప్రకాష్ (ఫైల్)

>>2



ధ్వంసమైన ఇంటి శిథిలాలను తొలగిస్తున్న సహాయక బృందాలు

# కొండచరియలు

>> సున్నపుబట్టి సెంటర్ వద్ద కొండ చరియలు విరిగిపడ్డాయి.ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు.పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో శాసనసభ్యుడు గద్దె రామ్మోహనరావు పర్యటించి,బాధితులకు సహాయక చర్యలు అందజేసారు.బెంజ్ సర్కిల్ ఫ్లైఓవరు కింద భారీగా వర్షపు నీరు చేరింది.దీంతో జాతీయ రహదారిపై వాహన రాకపోకలకు ఇబ్బంది తలెత్తింది.విజయవాడలోని దుర్గగుడి ఫ్లైఓవర్‌ను తాత్కాలికంగా మూసివేసారు.బ్రిడ్జి దగ్గర వర్షపు నీరు నిలవడంతో మూడు బస్సులు,ఒక లారీ అందులో చిక్కుకున్నాయి. దాంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. గుంటూరు నగరంలో భారీ వర్షం తీవ్ర ప్రభావం చూపిస్తోంది.గడ్డిపాడు చెరువు పొంగిపోర్లుతుంది.దీంతో సమీపంలోని ఇళ్ళలోకి నీరు చేరింది. టోల్‌ప్లాజా వద్ద జాతీయరహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గుంటూరు ఆటోనగర్,పెదకాకాని పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలు నీటమునిగాయి.వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎన్టీఆర్ జిల్లా ప్రాంతాల్లో విజయవాడ నగరం పరిస్థితిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టరు జి.సృజన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు.జరిగిన నష్టంపై ఆరా తీసారు.కొండ ప్రాంతాలు,నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విజయవాడ సమీప ప్రాంతాలు గన్నవరం,మైలవరం,తిరువూరు,నున్న,కీసరపల్లి,గొల్లపూడి ప్రాంతాల్లో భారీ వర్షాలు ప్రభావం జనంపై తీవ్రంగా ఉంది.వర్షం తగ్గే వరకు ప్రజలు బయటకు రావొద్దని అధికారులు ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నారు.ప్రకృతి విపత్తుల శాఖ అలెర్ట్ మేసేజ్‌లు ఎప్పటికప్పుడు వేస్తున్నారు.

**ప్రకాశం బ్యారేజీకి భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు**

భారీ వర్షాలు కారణంగా ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి కొనసాగుతుంది. ప్రస్తుతం బ్యారేజీకి 3.24లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది.దీంతో అప్రమత్తమైన అధికారులు మొత్తం 70 గేట్లు ఎత్తి 3.2లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. భారీ వర్షాలు కారణంగా కొండ చరియలు విరిగిపడుతుండటంతో విజయవాడ దుర్గగుడి ఘాట్ రోడ్డును అధికారులు మూసివేసారు. విజయవాడ దుర్గగుడి ఫ్లైవోవరును కుడా తాత్కలికంగా మూసివేసారు.



ధ్వంసమైన ఇళ్లను పరిశీలిస్తున్న పోలీసులు


భారీ వర్షాలు కారణంగా విజయవాడ, గుంటూరు నగరాలను అతాకుతలం చేస్తున్నాయి, ఎడతెరపిలేని వర్షాలు రోడ్లతో పాటు రైలు పట్టాలను ముంచెత్తాయి.దీంతో విజయవాడ డివిజన్ పరిధిలో భద్రతా కారణాల రీత్యా పలు రైళ్ళను రద్దు చేసారు.శని,ఆది,సోమవారాల్లో 20 వరకు రైళ్ల రద్దు చేసారు.

**అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన మంత్రి పి.నారాయణ**

విజయవాడలో వర్షంపై అధికారులను మంత్రి నారాయణ అప్రమత్తం ఏశారు. నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్రతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు,రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైనేజి వ్యవస్థకు ఆటంకం లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు.బస్‌స్టేషన్ ప్రాంతంలో వరద నీరు చేరుతున్నందున ఆ ప్రాంతాల్లో అలెర్ట్‌గా ఉండాలని అధికారులను ఆదేశించారు.

# ముంచెత్తిన వాన

>> గడప గ్రామంలోని రాళ్ళచెరువుకు గండిపడింది.ఆయకట్టు కిందపంట పొలాలను వరద నీరు ముంచెత్తడంతో రైతులు,గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.చందర్లపాడు మండలం నందిగామ నడుమ రాకపోకలు నిలిచిపోయాయి. అడవిరావులపాడు,ముప్పాళ్ళ,చందావురం గ్రామాల వద్ద కాజ్‌వేలపైకి నల్లవాగు వరద చేరడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కృష్ణా.గుంటూరు జిల్లాల,నది పరివాహక ప్రాంతాలకు రవాణా సదుపాయాలు లేకుండా పోయాయి. పెనుగంచిప్రోలు, కీసర, అయితవరం వద్ద మున్నేరు పొంగి ప్రవహించడంతో వాహనాల రాకపోకలు మందగించాయి, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిందిజ.రెవెన్యూ అధికారులు, పోలీసులు 65వ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను పరిస్థితులను బట్టే అనుమతిస్తున్నారు.దీంతో ట్రాఫిక్ ఇబ్బంది కలిగింది. ఆర్డీవో రవీంద్రరావు ఈ ప్రాంతాల్లో పరిస్థితులను సమీక్షిస్తున్నారు.తెనాలి డివిజన్ వర్షాలు కారణంగా పంటపొలాలు ముంపుకు గురయ్యాయి.,విశాఖ,గుంటూరు.ఎన్టీఆర్,కృష్ణా జిల్లాల్లో వర్షాలు కారణంగా విద్యాసంస్థలకు శెలవు ప్రకటించారు. ఎ,కొండూరు మండలం కృష్ణారావు పాలెం- కేశ్యాతండా మధ్య వాగులో వరద ఉధృతి పెరిగింది,దీంతొ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.గంపలగూడెం మండలం తోటమూల - వినగడప మధ్య ఉన్న కట్టలేరు వాగుకు వరద పోటెత్తింది.దీంతో సమీపంలోని 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి,మచిలీపట్టణంలో భారీవర్షం పడుతుంది, శ్రీకాకుళం, విజయనగరం,తిరుపతి,నెల్లూరు,చిత్తూరు తదితర జిలాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షం ప్రభావం స్పష్టంగా ఉంది,పంటలకు ఈ వానలు భారీ నష్టాన్ని కలిగిస్తున్నాయని రైతులు వాపోతున్నారు.ఆయా జిల్లాల్లో అధికారులు పరిస్థితులను సమీక్షిస్తున్నారు.



ప్రకాశం బ్యారేజినుంచి గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదలచేస్తున్న దృశ్యం

# పూర్తి సాయం

>> కప్పుడు పరిశీలించాలి. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై భారీ స్థాయిలో నీరు చేరి ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతోందన్నారు. వీటిపై దృష్టి పెట్టాలన్నారు. పరిస్థితికి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు.
వర్షాలు,వరదలు కారణంగా మంచినీరు,ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉంది.దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.అల్లూరి జిల్లాలో కలుషిత ఆహార ఘటన జరిగింది.వీటిపై అధికారులు సీరియస్‌గా దృష్టిపెట్టాలి.బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలన్నారు. ముఖ్యంగా ఏజెన్సీలలో జ్వరాల బారిన పడిన గిరిజనులకు వైద్యం అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఏజెన్సీలలో జ్వరాల బారిన పడిన గిరిజనులకు వైద్యం అందేలా చూడా లన్నారు.
ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు,వాగులు దాటేందుకు ప్రజలను అనుమతించవద్దు,ఈ విషయంల కఠినంగా వ్యవహరించాలన్నారు.వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా వివిధ శాఖల అధికారులు నిత్యం సంప్రదింపులు జరుపుకుని సమన్వయంతో పనిచేయాలన్నారు. తద్వారా ప్రజలకు సత్వర సాయం అందుతుంది. క్రైసిస్ మేనేజ్మెంట్ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు వర్షాలపై సమాచారం ఇవ్వాలన్నారు. భారీ వర్షాలు, వరదలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లుకు అలెర్ట్ మేసెజ్‌లు ఇవ్వాలి. విజయవాడలో కొండ చరియలు కూలి మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.వరద ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లో సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి,వరద బాధితులను సురక్షప్రాంతాలకు తరలించాలన్నారు.వారి అక్కడ అన్ని సహాయకచర్యలుండాలి.వైద్య ఆరోగ్య సేవలు ఉండాలన్నారు.విద్యుత్తు సరఫరాకు ఇబ్బంది ఉండకూడదని స్పష్టం చేసారు.ప్రతి కుటుంబానికి కచ్చితంగా నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.ఇక రైళ్లు,బస్సులు రాకపోకలు ఆయా స్టేషన్లలో నిలిచివున్న ప్రయాణికులకు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.వారికి ప్రత్యామ్నయ ప్రయాణ సదుపాయాలు కల్పించాలన్నారు.అక్కడా వైద్యసేవలు అందుబాటులో ఉండాలన్నారు.

**వర్షంలోను పింఛన్లు పంపిణీ**

ఉదయం నుండే నగదును లబ్ధిదారులకు అందచేస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాలు మినహా ఇతరచోట్ల పంపిణీ చేపట్టారు. సెప్టెంబరు 1 సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేపట్టారు. వరద ప్రాంతాల్లో ప్రజలు బయటకు రావద్దని మంత్రి సూచించారు. ప్రాణ,ఆస్థి నష్టం జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం,విపత్తు నిర్వహణ శాఖ అలర్ట్ మెసేజ్‌లు గమనించి తగినరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొండ చరియలు విరిగిపడే,లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలని తెలిపారు. వర్షాన్ని లెక్కించకుండా సచివాలయ సిబ్బంది సాయంత్రం నాలుగు గంటల సమయానికి 78శాతం లబ్దిదారులకు పెన్షన్‌ను అందించారు.

# జలదిగ్బంధంలో జడ్చర్ల

## పరవళ్లు తొక్కుతున్న దుందుభి వాగు

## పలుచోట్ల అలుగులు పారిన చెక్ డ్యాములు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31, ప్రభాతవార్త** : ఉమ్మడి మహబూబ్‌నరగ్ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు ఎండతెరపి లేని వర్షం కురుసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని నూతనంగా నిర్మించిన 100పడకల దవాఖానలోకి వర్షపు నీరు చేరడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. మహబూబ్‌నగర్, జడ్చర్లలోని లోతట్టు ప్రాంతాలకు వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలు కాలనీల్లో డ్రైనేజీలు నిండి వరద నీరు రోడ్లపైకి రావడంతో కాలనీవాసులు, పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షానికి దుందుభీ పరవళ్లు తొక్కుతున్నది. దుందుభీపై నిర్మించిన చెక్ డ్యాంలు అలుగులు పారడంతో నాయకులు సందర్శించారు. దుందుభీ పొడవునా చెక్ డ్యాంలు అలుగు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉమ్మడి పాలమూరులోని చెరువులు అలుగెళ్లాయి. లింగాలమండలం చెన్నం పద్మనపల్లి గ్రామాల మధ్య , ఊర్కొండ మండలం మాధారం -సిర్సవాడ మధ్య దుందుభీ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సూచి బోర్డులు ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలోని మన్నెవాగు ఉప్పొంగడంతో ముచ్చింతల వద్ద గండిపడింది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద పెద్దవాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిగా 88.3మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది.

# పలు రైళ్లు రద్దు

>> మధ్య తిరిగే నంబర్: 07899 మెమో ప్రత్యేక రైలును, విజయవాడ-ఒంగోలు మధ్య తిరిగే నంబర్ 07461 మెమో ప్రత్యేక రైలు సర్వీసులను ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు రద్దు చేశారు. గుంటూరు-రేపల్లె-గుంటూరు మధ్య తిరిగే నంబర్: 07784/85, గుంటూరు-విజయవాడ మధ్య తిరిగే నంబర్: 07976, విజయవాడ-నర్సాపూర్ మధ్య తిరిగే నంబర్: 17269 ప్రత్యేక రైలు సర్వీసులను సోమవారం రద్దు చేశారు.

# బాహాబాహీ

>> అధికారులు తీసుకునే చర్యలు ఈ విధంగా ప్రవర్తించే ఉద్యోగులందరికీ గుణపాఠం కావాలని కోరుతున్నారు.

**కొట్లాటకు కారుకులపై చర్యలు తీసుకోవాలి**

శనివారం నిర్వహించిన సాధన కౌన్సిల్ సమావేశంలో కమీషనర్ కనకారావు, డిఈ భవాని శంకర్లు కొట్లాటపై కౌన్సిల్ సభ్యులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వివాదానికి కారణమైన వారిపై విచారణ అనంతరం తగు చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు కౌన్సిలర్లు తెలిపారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 31/08/2024
M.R.P. `.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 362700
2nd Prize Rs.7000/- 29173
3rd Prize Rs.3500/-
11460 24940 36899 49084 52324
57519 59414 63982 85603 92441
4th Prize Rs.200/-
1045 1702 2512 2530 2895
2940 3265 4242 4431 8380
5th Prize Rs.100/-
0066 1106 1542 3949 4550
4739 4802 7693 8008 9318
6th Prize Rs.50/-
0021 2029 3728 4983 6626 8002
0167 2064 3796 5008 6754 8191
0263 2126 3818 5079 6789 8253
0935 2186 3848 5095 6918 8273
0938 2468 3975 5207 6946 8359
1142 2596 3996 5277 7080 8501
1169 2668 4049 5506 7257 8575
1186 2692 4084 5538 7322 8757
1258 3078 4229 5626 7508 8779
1326 3165 4312 5671 7677 9236
1379 3439 4364 5990 7688 9431
1487 3453 4435 5996 7742 9514
1629 3475 4471 6169 7927 9595
1706 3547 4519 6284 7934 9754
1852 3611 4643 6402 7957 9841
1867 3624 4726 6454 7967
1896 3657 4932 6575 7979

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 408752
2nd Prize Rs.7000/- 88971
3rd Prize Rs.3500/-
01965 15927 31204 37661 39541
50806 55870 66457 94621 96891
4th Prize Rs.200/-
0523 2040 2942 3660 4542
5592 5789 5814 7093 7724
5th Prize Rs.100/-
0452 0704 1333 3206 5895
7131 7790 8046 8223 9860
6th Prize Rs.50/-
0009 2618 3836 5003 6580 8883
0243 2639 3890 5296 7132 8940
0350 2679 3957 5334 7323 9070
0422 2743 4115 5399 7385 9219
0440 2912 4131 5461 7422 9231
0451 2914 4133 5466 7637 9387
0593 3129 4183 5485 7672 9402
0761 3171 4185 5507 7817 9417
0942 3207 4196 5724 7847 9420
1275 3209 4225 5866 7947 9477
1307 3378 4278 6003 7958 9602
1503 3623 4368 6094 8166 9708
1610 3641 4607 6185 8227 9787
1742 3738 4774 6254 8542 9794
1761 3752 4914 6319 8778 9887
2212 3818 4998 6362 8809
2260 3824 4999 6572 8875

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 830562
2nd Prize Rs.7000/- 97366
3rd Prize Rs.3500/-
06809 12203 26193 28168 42204
62676 72880 74426 75083 76621
4th Prize Rs.200/-
0460 2051 2352 3667 4042
7107 7295 7441 7804 8804
5th Prize Rs.100/-
1732 1888 2216 2453 4821
5410 7130 7290 7719 8793
6th Prize Rs.50/-
0018 1743 4522 5731 6964 7669
0120 2015 4575 5757 7004 7671
0283 2018 4622 5775 7038 7980
0335 2150 4630 5789 7050 8045
0427 2179 4740 5932 7095 8117
0513 2388 4794 6042 7117 8170
0628 2523 4798 6236 7154 8287
0673 2557 4880 6333 7175 8593
0735 2774 5255 6355 7200 8751
0971 2816 5321 6356 7237 9275
1107 3474 5425 6441 7280 9336
1228 3717 5470 6509 7321 9568
1316 3795 5488 6669 7374 9682
1370 3888 5558 6737 7477 9824
1548 4320 5662 6771 7552 9878
1559 4456 5663 6826 7562
1620 4513 5695 6907 7623

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 289418
2nd Prize Rs.7000/- 06526
3rd Prize Rs.3500/-
02877 08065 10398 10805 12590
19297 21236 34379 58952 65445
4th Prize Rs.200/-
0526 0889 2467 3031 4998
5100 6509 6718 7823 8384
5th Prize Rs.100/-
0086 0298 0593 0715 1702
5049 5944 6566 8977 9199
6th Prize Rs.50/-
0118 1995 3635 4737 6569 8358
0399 2020 3639 4990 6646 8429
0562 2033 3668 5042 6647 8479
0700 2237 3800 5043 6730 8590
0753 2276 3962 5061 6768 8707
0771 2690 3981 5092 6949 8727
0828 2711 4124 5132 7176 8756
0835 2785 4209 5243 7713 8821
0906 2802 4273 5330 7804 8854
1027 3099 4309 5472 7859 9034
1031 3140 4342 5802 7968 9095
1111 3204 4382 5854 7976 9375
1136 3205 4383 6008 8016 9710
1432 3503 4481 6013 8108 9747
1462 3583 4515 6063 8226 9976
1689 3592 4563 6354 8235
1912 3603 4566 6388 8279

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 556960
2nd Prize Rs.7000/- 66608
3rd Prize Rs.3500/-
10272 11054 26340 31228 47860
51022 52191 76942 95905 98930
4th Prize Rs.200/-
0158 1045 1406 1866 2001
2858 5068 5892 7179 9678
5th Prize Rs.100/-
0421 2253 2575 3250 4122
4162 6084 7965 8052 8997
6th Prize Rs.50/-
0027 2083 3965 5888 6927 8489
0104 2251 4045 5895 6990 8577
0183 2264 4277 5933 7041 8606
0325 2390 4334 6023 7580 8644
0442 2597 4438 6110 7587 8795
0666 2609 4620 6134 7783 8848
0690 2698 5006 6188 7820 8849
0859 2777 5173 6348 7947 8883
1000 2838 5322 6356 8021 9025
1137 3154 5373 6396 8079 9253
1142 3389 5550 6450 8089 9452
1666 3404 5639 6477 8138 9472
1800 3473 5652 6488 8267 9768
1876 3498 5701 6528 8360 9841
1900 3641 5824 6575 8361 9853
1946 3739 5865 6738 8450
1971 3797 5877 6757 8481

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 982841
2nd Prize Rs.7000/- 22983
3rd Prize Rs.3500/-
09801 12552 46347 47065 47745
48042 59741 59749 64601 77885
4th Prize Rs.200/-
0508 1530 2663 3494 4778
5011 6118 6892 7447 8594
5th Prize Rs.100/-
1303 1593 1790 1859 3261
4614 5833 7091 7754 8630
6th Prize Rs.50/-
0046 1705 3540 5324 6491 8414
0134 1941 3648 5498 6547 8479
0250 2012 3748 5501 6568 8528
0326 2043 3867 5511 6816 8774
0428 2059 3988 5637 6826 8782
0803 2172 4114 5649 6915 8944
0869 2312 4383 5656 6948 8950
1028 2554 4384 5663 7036 8956
1109 2593 4424 5679 7188 9042
1346 2882 4711 5695 7242 9169
1372 2923 4814 5875 7723 9187
1455 2930 4851 5898 7911 9376
1464 3011 5058 5920 8061 9439
1475 3140 5134 5923 8146 9596
1546 3311 5164 6185 8194 9832
1617 3394 5251 6322 8223
1634 3473 5293 6360 8297

## THE GOVERNMENT OF BODOLAND
Results of 31/08/2024
M.R.P. `.2/-

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 782704
2nd Prize Rs.7000/- 93567
3rd Prize Rs.3500/-
05574 15034 35222 57492 80123
90832 92003 95156 95190 99787
4th Prize Rs.200/-
0854 0917 1018 1865 2726
3910 5202 7922 9264 9425
5th Prize Rs.100/-
2102 3572 4365 6686 7243
7507 8229 9008 9502 9964
6th Prize Rs.50/-
0106 1477 3491 5085 6507 8538
0110 1491 3708 5433 6710 8583
0263 1626 3892 5504 6746 8676
0388 1830 3895 5579 6762 8806
0428 1845 3916 5657 6825 8829
0590 1874 3923 5669 7154 8964
0746 1927 3968 5758 7269 9355
0795 2232 4026 5826 7397 9456
0813 2473 4133 5841 7848 9462
0831 2556 4140 6033 7849 9585
0964 2767 4232 6074 7852 9601
1068 2788 4265 6082 7917 9811
1071 3084 4612 6107 7951 9888
1158 3096 4627 6182 8064 9947
1248 3234 4763 6283 8080 9993
1329 3433 4935 6319 8265
1443 3471 5046 6483 8467

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 879627
2nd Prize Rs.7000/- 71310
3rd Prize Rs.3500/-
13355 15313 21995 27270 58363
61052 65567 70284 75697 88893
4th Prize Rs.200/-
0494 1916 1962 2607 3683
4791 5860 6282 6976 8167
5th Prize Rs.100/-
1269 1575 2207 2649 2851
3901 4253 4737 5651 7837
6th Prize Rs.50/-
0063 1292 3307 5070 6716 8004
0155 1538 3761 5072 6730 8173
0303 1693 3790 5453 6843 8373
0440 1872 3876 5463 6868 8440
0526 1890 3877 5544 7043 8592
0592 1900 3922 5602 7328 8667
0838 1907 4032 6013 7339 8668
0842 2258 4037 6055 7352 8737
0929 2282 4124 6090 7488 8964
0940 2340 4353 6176 7584 9045
0957 2349 4386 6225 7652 9602
0984 2532 4457 6385 7657 9697
1048 2683 4524 6387 7672 9704
1084 2738 4565 6471 7728 9849
1204 2742 4654 6524 7883 9983
1211 3005 4962 6549 7936
1245 3168 4982 6654 7970

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 984167
2nd Prize Rs.7000/- 34072
3rd Prize Rs.3500/-
09703 13081 26882 27025 32724
36946 44014 58736 61206 97983
4th Prize Rs.200/-
0590 0940 1754 2361 2546
5033 5054 5125 7798 8618
5th Prize Rs.100/-
0535 0720 2038 3304 5534
5925 6874 8343 8369 9954
6th Prize Rs.50/-
0172 1631 3157 4702 6974 8291
0239 1655 3297 4786 6999 8296
0270 1697 3442 5028 7137 8383
0299 1751 3491 5032 7143 8458
0422 1766 3492 5432 7249 8510
0494 1843 3538 5438 7379 8711
0495 1870 3604 5793 7499 9129
0551 2000 3619 6064 7587 9184
0572 2212 3678 6166 7607 9457
0690 2388 3804 6377 7958 9481
1110 2485 4081 6550 7998 9603
1137 2507 4147 6573 8015 9691
1232 2639 4164 6784 8097 9731
1355 2777 4246 6785 8104 9816
1470 2791 4306 6844 8169 9983
1516 2919 4609 6884 8204
1598 2981 4623 6904 8264

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 874536
2nd Prize Rs.7000/- 55050
3rd Prize Rs.3500/-
03085 06604 07510 35830 47571
49415 67316 86703 94588 96183
4th Prize Rs.200/-
0983 1586 2786 2861 2923
3930 4032 5513 6551 6590
5th Prize Rs.100/-
1077 1271 1280 2607 3109
3911 4702 6016 6063 6856
6th Prize Rs.50/-
0079 1666 2955 5486 6755 8214
0097 1670 3025 5594 6780 8599
0101 1750 3055 5622 6783 8720
0163 1769 3067 5627 6803 8904
0173 1780 3261 5671 6817 9077
0178 1867 3299 5777 6844 9115
0384 1913 3414 5947 7066 9120
0447 2095 3474 6037 7091 9153
0715 2197 3765 6211 7269 9511
0725 2295 4001 6241 7336 9605
0967 2297 4063 6317 7384 9668
1055 2306 4358 6361 7434 9767
1158 2411 4529 6454 7493 9865
1222 2439 4593 6493 7965 9883
1283 2475 5193 6572 7970 9970
1295 2585 5196 6584 8022
1466 2801 5296 6585 8212

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 153101
2nd Prize Rs.7000/- 97586
3rd Prize Rs.3500/-
18202 29569 31259 42176 53852
64695 75464 75741 86748 97754
4th Prize Rs.200/-
0637 0770 1656 2846 5244
6291 6382 8548 8557 9028
5th Prize Rs.100/-
2037 3216 4563 5386 5414
5459 6822 7049 7316 7636
6th Prize Rs.50/-
0043 0830 3401 4808 6486 8224
0112 0924 3635 4885 6722 8306
0160 1127 3710 4898 6763 8784
0177 1484 3792 4996 6829 8793
0240 1587 3851 5074 6945 8863
0323 1672 3985 5103 7032 8940
0375 1731 4023 5216 7111 9044
0424 2049 4069 5265 7115 9203
0481 2325 4115 5332 7155 9257
0485 2344 4125 5440 7312 9430
0557 2540 4148 5745 7356 9541
0561 2614 4249 5753 7381 9810
0602 2960 4450 5803 7462 9848
0643 2965 4473 5818 7482 9945
0728 3021 4486 6087 7506 9959
0782 3133 4637 6378 7866
0805 3311 4647 6421 8038

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 863450
2nd Prize Rs.7000/- 96443
3rd Prize Rs.3500/-
17431 17924 28468 39661 41533
52625 63611 74246 74752 85652
4th Prize Rs.200/-
0707 1948 2473 2769 5186
6665 6949 7194 7321 8180
5th Prize Rs.100/-
0244 1462 2209 2744 4658
4781 7344 8442 8716 8846
6th Prize Rs.50/-
0411 1724 3692 5092 6980 8652
0473 1787 3926 5121 7083 8772
0670 1880 4154 5207 7162 8785
0687 1932 4201 5289 7164 8801
0728 2031 4219 5334 7178 8968
0821 2089 4329 5523 7474 9122
0893 2394 4353 5580 7503 9141
1149 2508 4470 5660 7570 9162
1166 2615 4558 5993 7650 9210
1244 2624 4592 6109 7693 9211
1410 2643 4640 6280 7795 9271
1445 2694 4731 6377 8003 9311
1515 2743 4739 6420 8113 9530
1518 2817 4750 6541 8168 9604
1615 3209 4795 6677 8223 9634
1636 3313 4883 6756 8338
1653 3502 5063 6890 8357

# దేశవ్యాప్తంగా వారం రోజులు ఒకమోస్తరు నుంచి భారీ వర్షాలు

## తుపాను తరహాలో వస్తున్న 'ఆస్నా' ప్రభావమే

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** భారీ వర్షాలు వరదలతో దేశం అతలాకుతలం అవడానిక్రిప్రధాన కారణం తుపానుతరహాలో వస్తున్న ఆస్నా ఈశాన్య అరేబియా సముద్రంలో నెలకొనడం, పాకిస్థాన్‌కోస్తా తీరం వెంబడి కదిలి పశ్చమదిశగా సాగుతుండటంతో ఆ ప్రభావం భారత్‌పైనా పడుతోంది. దేశంలో దీర్ఘకాలిక సగటు 167.9 మిల్లీమీటర్లలో 109శాతం వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ డైరెక్టర్‌జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర అన్నారు. గడచిన ఆరు గంటల్లో గంటకు 15 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తున్నాయి.
ఈశాన్యం, పరిసరాల్లోని వాయవ్య అరేబియా సముద్రంలో కూడా ఈ ప్రభావం కనిపిస్తోంది. గుజరాత్‌లోని నాలియా, పాకిస్థాన్‌లోని కరాచి, ఆగ్నేయంలో ఉన్న పాస్ని ఒమన్‌లోని మసట్ దేశాల్లోని తీరప్రాంతాల్లో భారీ ప్రభావం చూపిస్తోంది. పశ్చిమదిశగా సాగుతూ వాయవ్యం వైపుకు మళ్లి ఆపై ఈశాన్య, వాయవ్య అరేబియా సముద్రంలోనే కేంద్రీకృతం అవుతుందని వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. సెప్టెంబరు రెండవ తేదీవరకూ కూడా ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయనిఅలాగే ఆస్నా ప్రభావం కూడా ఉంటుందని వెల్లడించారు. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరప్రాంతాల్లోని బంగాళా ఖాతంలో అల్పపీడనం నెలకొనడంతో వర్షాలు కురుస్తున్నాయి. ఆస్నా ప్రభావంతో వచ్చే ఏడురోజులపాటు తేలికపాటినుంచి ఒకమోస్తరు నుంచి భారీ వర్షాలుగా మారే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. కోస్తా కర్ణాటక, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానామ్, లక్షద్వీప్, కేరళ, మాహే ద్వీపకల్ప ప్రాంతాల్లో భారీ వర్షాలుంటాయి. అలాగే తెలంగాణ, కర్ణాటక లోతట్టు ప్రాంతాలు, రాయలసీమ, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్‌ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖప్రకటించింది. ఆదివారం తెలంగాణ, కోస్తా ఆంధ్ర, యానామ్ ప్రాంతాల్లో భారీ వర్షాలుంటాయి. అలాగే రానున్న రెండుమూడురోజులపాటు కోస్తా కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలుంటాయి. వచ్చే ఏడురోజుల్లో కేరళ, మాహేప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మృత్యుంజయ్‌కోరారు. పశ్చిమ, మధ్యభారత్‌లో వారం మొత్తం ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలుంటాయి వెల్లడించారు.
పశ్చిమమధ్యప్రదేశ్; మరాట్వాడా ప్రాంతాల్లో ఒకటి, రెండు తేదీల్లోను, విదర్భలో మరో రెండురోజులపాటు, ఛత్తీస్‌ఘర్, గుజరాత్ రీజియన్‌లో నాలుగో తేదీవరకూ వర్షాలుంటాయి. ఇక అండమాన్ నికోబార్‌దీవులు, ఒడిశాల్లో కూడా వర్షాలుంటాయి. ఈశాన్య భారత్‌తోపాటు పశ్చిమబెంగాల్, సిక్కిం, బీహార్, జార్ఖండ్‌లలో కూడా ఈ వారంలో భారీవర్షాలుంటాయని అంచనావేసారు.
బెంగాల్‌సిక్కిం, ఒడిశా, అండమాన్ నికోబార్ దీవుల్లో ఐదో తేదీ వరకూ చెదురుమదురు వర్షాలతోపాటు భారీ అతిభారీ వర్షాలుంటాయి. వాయవ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గంటకు 45నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు 65 కిలోమీటర్లవరకూ పెరుగుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశాప్రాంతా లకు ఈ ప్రభావం ఉంటుంది. జమ్ముకాశ్మీర్, లడక్, గిల్గిట్ బాల్టిస్తాన్; ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పురాజస్థాన్ ప్రాంతాలతోపాటు ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీఘర్, ఢిల్లీ, పంజాబ్ పశ్చిమరాజస్థాన్‌లలో ఈవారం మొత్తం వర్షాలుంటాయని అంచనావేసారు. రానున్న ఏడురోజుల్లో తూర్పురాజస్థాన్ ప్రాంతంలో భారీ వర్షాలుంటాయి.

# చితకబాది చంపేశారు!

>> నెల 29న ప్రకాష్,ధనమ్మ దంపతులు కూడా తమకు ఇవ్వాల్సిన చీటి డబ్బు తమకు ఇవ్వాలని చీటి నిర్వాహకుడు శంకరయ్య ఇంటి వద్దకు వెళ్లి అడగగా ఆగ్రహించినశంకరయ్య కుటుంబ సభ్యులు ప్రకాష్,ధనమ్మ దంపతులను కూడా విచక్షణ రహితంగా చితకబాదారు.దీంతో ఆ దంపతులు జరిగిన విషయాన్ని వారి కుటుంబసభ్యులకు, గ్రామ పెద్దలకుచెప్పగా ఏదో ఆవేశంలో పొరబాటు జరిగిందని నచ్చచెప్పి ఈనెల 30న రాత్రి నలసాని పల్లె గ్రామంలో ఇరుగ్రామాల పెద్దలసమక్షంలో పంచాయతీ మాట్లాడుతుండగా ప్రకాష్ ఒక్కసారిగా కుప్పకూలి కిందకు పడిపోయాడు.దీంతో కుటుంబ సభ్యులు వెంటనే పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ప్రకాష్ మృతి చెందాడు.దీంతో మృతుని భార్య ధనమ్మ,కుటుంబ సభ్యులు శంకరయ్య కుటుంబ సభ్యుల దాడి కారణంగానే తనభర్త మృతిచెందాడని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది.పోలీసులు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి తె.5.22
ఆశ్లేష రా.9.48
వర్జ్యం ఉ.9.35-11.20
దు.సా.4.46-5.36
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి - వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** ఉద్యోగులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మిథునం:** పారిశ్రామిక, కళారంగాలవారికి ప్రభుత్వం నుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

**సింహం :** సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**కన్య :** సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**తుల :** ఉద్యోగావకాశాలు పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** మీ మాటకు విలువ పెరుగుతుంది. బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**ధనుస్సు:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మకరం:** ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి. వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తారు. వాహనయోగం.

**కుంభం :** రాజకీయ, కళ, పారిశ్రామిక రంగాలవారికి కొంత అనుకూలంగా వుండును.

**మీనం :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మంగళగిరిలో పరిస్థితుల పర్యవేక్షణ

**- మంత్రి లోకేష్ ఆదేశాలతో సహాయక చర్యలు**

**- కొత్తపేటలో కొండచరియలు విరిగిపడి మృతిచెందిన నాగరత్నమ్మ కుటుంబానికి రూ.5లక్షల పరిహారం**

**గుంటూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరిలో వరద సహాయక చర్యలను అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షిస్తునాననరు. టిడిపి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ద్వారా గంట గంటకు పరిస్థితిని మంత్రి లోకేష్ సమీక్షిస్తున్నారు. ముంపు ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. మంత్రి ఆదేశాలతో వరద ముంపు ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన ఆహారం, మంచినీరు సరఫరా చేశారు. స్థానిక నాయకుల ద్వారా తాడేపల్లి నులకపేట క్వారీ ఏరియాలో భోజనాలు పంపిణీ చేయించారు. డోలాస్ నగర్‌లో రోడ్డుపై అడ్డంగా చెట్లు పడిపోవటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచరం తెలుసుకున్న వెంటనే చెట్లు తొలగించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. దీంతో రోడ్డుపై పడిన చెట్లను సిబ్బంది తొలగించారు. ఆత్మకూరులో కాలువ కట్ట తెగి నిర్వాసితులైన దాదాపు వందమందికి ఆత్మకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతోపాటు నియోజకవర్గంలోని మరికొన్ని పాఠశాలల్లో ఆశ్రయం కల్పించారు. వారికి అవసరమైన ఆహారాన్ని టిడిపి నాయకులు, సచివాలయం సిబ్కబ్బంది అందించారు. నవులూరులో పోతురాజు చెరువు నిండి కట్టపై నుంచి నీరు కారవటంతో పగిలిన తూములను తొలగించి నీరు సులభంగా బయటకు పోయేలా చర్యలు చేపట్టారు. బకింగ్‌హాం కెనాల్‌కు పెద్దఎత్తున చేరిన వరదనీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేశారు. టిడ్కో గృహ సముదాయాల్లో పెద్దఎత్తున వరదనీరు చేరటంతో క్రేన్లు వినియోగించి వరదనీటిని మళ్లించారు.



నది కాదు రోడ్డె!(కుంపిని వాగు ప్రభావం)

# ఏలూరు జిల్లాలో కుంభవృష్టి

**ఏలూరు,ఆగష్టు 31 ప్రభాతవార్త:** బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గడిచిన 48 గంటల్లో భారీ వర్షపాతం నమోదయ్యింది.ఏజెన్సీ నుండి తీరం వరకు వర్షం హోరెత్తడంతో ఏర్లుపోటెత్తాయి. ఏలూరు,జంగారెడ్డిగూడెం,కైకలూరు,నరసాపుర, భీమవరం డివిజన్లలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది.ఆకాశం చిల్లుపడిందా! అన్నట్లుగా తెల్లవార్లు వర్షం జోరుగా కురిసింది దీంతో శనివారం ఉదయానికి పశ్చిమ గోదావరిలో అత్యధిక వర్షపాతం పాలకొల్లు,నరసాపురంలో నమోదయ్యింది 15 నుండి 20 సెం.మీ మధ్య వర్షంపడగా యలమంచిలి,భీమవరం, పెనుమంత్ర, వీరవాసరం మండలాలలో 10సెం.మీ పైగా వర్షపాతం నమోదయ్యింది. ముదినేపల్లిలో 18సె.మీ వర్షపాతం నమోదు కాగా కైకలూరు,మండవల్లి,కలిదిండి,ఆగిరవల్లి

### హోరెత్తిన వర్షం పోటెత్తిన ఏర్లు

### జిల్లా కేంద్రంలో వాన బీభత్సం

మండలాల్లో 11 నుండి 13 సెం.మీ వర్షపాతం నమోదయ్యింది. శనివారం అంతా వర్షం పడుతూనే ఉంది. భారీ వర్షాలతో రెండు జిల్లాలలోను జలాశయాలు,మురుగు కాలువులు పొంగి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల రోడ్లపై చేపలు దొరకడంతో నెట్లతో చేపలను పట్టడం మొదలుపెట్టారు. ఏలూరు జిల్లా దాదాపుగా కొల్లేరుగా మారింది. ఎర్రకాలువ జలాశయం పోటెత్తడంతో డ్యాం నుండి గంటకు 2022 క్యూసెక్కుల నీరును విడుదల చేసారు. చాట్రాయి,ఆగిరవల్లి,నూజివీడు మండలాలలో వర్షం కారణంగా రోడ్లు చెరువులుగా మారాయి.కైకలూరు, ముదినేపల్లి, ఏలూరు, నూజివీడు ప్రాంతాలలో పలు రహదారుల రాకపోకలు నిలిచిపోయాయి. నల్గొండపల్లి వద్ద కుంపిని వాగు పొంగడంతో రహదారి నదిగా మారి రాకపోకలు నిలిచి పోయాయి.భారీవర్షం కారణంగా మార్కెట్లు వెలవెలపోయాయి. బస్‌స్టాండ్‌లు ఖాళీగా కనబడ్డాయి కాగా సార్వా వరిచేలు పల్లపు ప్రాంతాలలో చెరువులుగా మారాయి.దాదాపు 10వేల పైగా ఎకరాలు ముంపు బారిన పడ్డాయని అధికారులు తెలిపారు.

## డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుదాం - తిరుపతిలో భారీ ర్యాలీ

**తిరుపతి,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఉన్న సవాళ్లలో మత్తుపదార్థాలు ఒకటని, ఈ పెనుభూతాన్ని సమూలంగా పారద్రోలాలనే ముఖ్య ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం "నాషా ముక్త్‌భారత్ అభియాన్"మాదకద్రవ్యాల రహిత భారత్‌గా తీర్చిదిద్దాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం తిరుపతి జిల్లాలో ఎస్వీయూనివర్సిటీ, వివిధ కళాశాలల విద్యార్థులతో, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో పోలీసుశాఖ సంయుక్తంగా మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్‌గా ,మాదక ద్రవ్యరహిత తిరుపతిగా ర్యాలీని చేపట్టామన్నారు. ఈ ర్యాలీని ఎస్వీయూనివర్సిటీ నుండి ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుపతి డిఎస్పీ జె.వెంకటనారాయణ, రామకృష్ణమాచారి, అధ్యాపకులు పాల్గొన్నారు. సే నోటుడ్రగ్స్-డ్రగ్స్



కిల్స్ యు స్లోలీ నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది. తిరుపతి జిల్లాలో మత్తుపదార్థాలు, డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం ఉంటే హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

## టోల్‌గేట్‌లో లారీ యజమానులు ధర్నా

**- మంత్రి ఆదేశాలతో టోల్‌ఫీజులు తగ్గింపు**



టోల్‌గేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న లారీ యజమానులు

**లేపాక్షి, ఆగస్టు 31 ప్రభాతవార్త** శ్రీసత్యసాయి జిల్లా లేపాక్షి మండలంలోని చోళసముద్రం టోల్‌ప్లాజాలో వాహనాలకు సంబంధించి రుసుమును అధికం చేశారని నిరసిస్తూ లారీ యజమానులు, కార్మికులు టోల్‌గేట్ వద్ద లారీలను రహదారికి అడ్డు పెట్టి శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ యజమానులు మాట్లాడుతూ ప్రస్తుతం డీజిల్‌తో పాటు ట్యాక్స్‌లు కూడా అనూహ్య రీతిలో పెరిగాయని ప్రస్తుతం వాటికి తోడు టోల్‌ఫీజులు కూడా పెరగడంతో తమకు భరించడం తడిసి మోపడవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు రెండు గంటల పాటు లారీ యజమానులు నిరసన వ్యక్తం చేశారు. చిలమత్తూరు పర్యటనకు విచ్చేసిన మంత్రి సవితమ్మ విషయం తెలుసుకుని టోల్‌గేట్ వద్దకు చేరుకుని జాతీయ రహదారి టోల్ నిర్వాహకులతో చర్చించి టోల్ ఫీజులు తగ్గే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు లారీ యజమానులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కుమార్, షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి:మంత్రి అనగాని



**సచివాలయం,ఆగస్టు 31,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి.అత్యవసరం అయితే తప్పించి ఎవరూ బయటకు రావోద్దు,జలమయమైన లోతట్టు ప్రాంతాల్లో రోడ్డు,రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడకుండా రెవెన్యూ,యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడిన చోట్ల తక్షణమే చర్యలు తీసుకోవాలి,వర్షాలకు ఉధృతంగా ప్రవహించే వాగుల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏరా ్పటు చేసిప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలి.పలు చోట్ల విష జ్వరాలు ప్రబలిన నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది అలర్ట్‌గా ఉండాలి.గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలి.ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపట్టాలి.
అలాగే ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో చెరువులు నిండుతాయి.అలాంటి చోట్ల నీటిపారుదల శాఖ అధికారులు చెరువులను నిత ్యం పర్యవేక్షించాలి.

అవసరమైతే యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలి.అలాగే పెన్షన్ పంపిణీ సమయంలో ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా రెవెన్యూ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలి.భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో పాఠశాలలకు శెలవు ప్రకటించాలి.

మత ్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళకుండా హెచ్చరికలు జారీ చేయడంతో పాటు ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్ళినవారు జాగ్రత్తగా తీరం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

## నూజివీడు ట్రిపుల్ ఐటిని దారిలో పెడతాం

**కళాశాల వ్యవహారంలో సిఎం సీరియస్, పనిచేయని కాంట్రాక్టర్లకు గుడ్‌బై:మంత్రి పార్థసారథి**

**ఏలూరు,ఆగష్టు 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కళశాలలు, హాస్టల్స్ కొన్ని తీవ్రమైన సమస్యల్లో చిక్కుకున్నాయి. ఒక దాని వెంట ఒకటి తెరపైకి వస్తున్నాయి.ఇందులో నూజివీడు ట్రిబుల్ ఐటీ వ్యవహారం తెలిసిందే దీనిపై రాష్ట్ర సమాచార శాఖామంత్రి కొలుసు పార్థసారధి దృష్టిపెట్టారు. ప్రతీష్టాకరమైన ట్రిబుల్ ఐటీ జ్వరాలు, పారిశుద్యం,క్యాంటీన్ సమస్యలతో అప్రతిష్టగా మారింది.దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖా మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందించారు.ఈ క్యాంపస్‌లో శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ కూడా కలవడంతో విద్యార్థుల సంఖ్య



విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న మంత్రి

8వేలకు పెరిగింది. సంఖ్యాపరంగా విద్యార్థులు పెరగడం,వసతులు తగ్గడంతో సమస్యలు జోరందుకున్నాయి.ట్రిబుల్ ఐటీని దారిలో పెట్టేందుకు మంత్రి పార్థసారధి నడుం బిగించారు. శనివారం ఆయన ఆకస్మికంగా క్యాంపస్‌ను తనిఖీ చేసారు. త్రాగునీరు, అల్పాహారం,పారిశుద్యం,వాష్‌రూమ్స్ తనిఖీ చేసారు. మెస్‌హాలు,కిచెన్ రూం పరిశీలించి తగు ఆదేశాలు ఇచ్చారు. సాంకేతికతను జోడించి అన్నీ విభాగాలలోను మెరుగైన పరిస్థితి తేవాలన్నారు. ప్రతి మెస్‌కు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఫుడ్ టెక్నాజిస్ట్‌ను నియమించ మన్నారు. ఆహార పదార్థాలను రుచి చూసారు.ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి పర్యవేక్షన జరిపారు. నాణ్యమైన త్రాగునీరు అందించమని సూచన చేసారు.

# వాగులోకి కొట్టుకుపోయిన కారు

>> దారులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కోనాల్సి వచ్చింది. కాగా భారీ వర్షాలకారణంగా గుంటూరులోని గడ్డిపాడు చెరువు పొంగిపోర్లుతోంది. సమీంలోని ఇళ్లన్నీ వర్షపునీటితో నిండిపోయాయి. ప్రజలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇక్కట్లకు లోనయ్యారు. దీంతో కాలనీలో స్థానిక తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్ పర్యటించిన ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాచర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. భారీ వర్షం కారణంగా గుంటూరు ఆటోనగర్, పెదకాకాని పోలీసు స్టేషన్ ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి.నంబూరు గ్రామంలోని చెరువు పొంగిపోర్లటంతో గ్రామంలోని నివాస గృహాల్లోకి వాన నీరు చేరింది. అంతేకాకుండా గ్రామంలోని వీధులన్నీ జలమయం అయ్యాయి.

**గుంటూరు కార్పొరేషన్ రోడ్డులో మోకాళ్లలోతు నీరు:**

గుంటూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద భారీ వర్షాలకు మోకాళ్లలోతు నీరు చేరుకుంది. దీంతో ప్రజల రాకపోకలు, వాహనదారులకు ఇక్కట్లు తప్పలేదు. అంతేకాకుండా నిత్యం ట్రాఫిక్ రద్దీగా ఉండేఈ ప్రాంతం శనివారం నాటి భారీ వర్షం కారణంగా మరింత జఠిలమైంది. సిటీలోని శివారు కాలనీలు భారీ వర్షం నీటితో ముంచెత్తింది. ఇళ్లలోకి వర్షం నీరు చేరటంతో నివాసితులు ఇబ్బందులు పడ్డారు. అయితే విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు.

**వాగులోకి కొట్టుపోయిన కారు: ముగ్గురు మృతి**

పెదకాకాని మండలం ఉప్పలపాడు సమీపంలోని వాగులో కారు కొట్టుకుపోయింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిసునతన్న ముగ్గురు మృతిచెందారను. నంబూరులోని ఓ పాఠశాలలో



ఉప్పలపాడుకు చెందిన రాఘవేంద్ర టీచర్‌గాపనిచేస్తున్నారు. శనివారం ఉదయం నుంచి భారీ వర్షం కారణంగా పాఠశాల యాజమాన్యం శెలవు ప్రకటించటంతో అదే పాఠశాలకు చెందిన ఉప్పలపాడు వాస్తవులు అయిన ఇద్దరు విద్యార్థులను తీసుకుని రాఘవేంద్ర స్వగ్రామానికి బయలుదేరారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పటికీ ఆగకుండా కారును నడపటంతో వరద ఉధృతికి కారు కొట్టుకు పోయింది. ఈ దుర్ఘటనలో రాఘవేంద్రతోపాటు కారులో ఉన్న విద్యార్థులు సాత్విక్, మాన్విక్‌లు మృతిచెందారు. స్థానికుల సహకారంతో కారుతోపాటు వాగులో కొట్టుకుపోయిన మృతదేహాలను వెలుపలికి తీశారు.

**ప్రమాదకరస్థాయిలో పొట్టేళ్ల వాగు ప్రవాహం:**

భారీ వర్షాల కారణంగా మంగళగిరి నియోజకవర్గం, రాజధాని ప్రాంతం అమరావతిలోని పొట్టేళ్ల వాగు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. రత్నాల చెరువులోని నీరు సమీప నివాస గృహాలకు చేరటంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. టిడ్కో, తాడేపల్లిలోని ప్రాంతాల్లోని నివాస గృహాలు నీటమునిగాయి. బాపట్ల జిల్లాలో శనివారం తెల్లవారుజామునుంచి భారీ వర్షం కురుస్తోంది. వేమూరు నియోజకవర్గం కొల్లూరలో రహదారులన్నీ జలమయం అయ్యాయి. అదేవిధంగా చీరాల, వేటపాలెం, ఇంకొల్లు, చినగంజాం, మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, అద్దంకి, కారంచేడు, రేపల్లె, నగరం ప్రాంతాల్లో భారీగా కుండపోత కురుస్తూనే ఉంది. దళితవాడలోని రైతు సేవా కేంద్రంలోకి భారీగా వర్షం నీరు చేరింది.

**వర్షం నీటిలో దిగ్బంధమైన ఆర్టీసీ బస్సు:**

పల్నాడు జిల్లాలో భారీ వర్షం నమోదైంది. ప్రధాన రహదారున్నీ పూర్తిగా జలమయం అయ్యాయి. ప్రధానంగా వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. అచ్చంపేట రహదారిపై 4 అడుగల మేర నీరు ప్రవహిస్తోంది. దీంతో శనివారం నాడు ప్రయాణికులు, స్థానికులు, పలువురు విద్యార్థులతో వచ్చిన ఆర్టీసీ బస్సు వరదనీటిలో చిక్కుకు పోయింది. దీంతో ఆఘమేఘాల మధ్య ట్రాక్టర్ సాయంతో బస్సును వరద నీటి ఉధృతి నుంచి బయటకు చేర్చారు. పల్నాడు జిల్లాలోని కొన్ని గ్రామాలు కూడ నీట మునిగాయి. పల్నాడు జిల్లా సత్తెనపల్లి-అమరావతి మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇక్కడి వంతెనపై నీరు ప్రవహించటంతో తీవ్ర అంత రాయం ఏర్పడింది. మరోవైపు పంటపొలాల్లో వర్షపునీరు చేరటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# తిరుమల సమాచారం

## నేడు శ్రీవారి పుష్కరిణి పునఃప్రారంభం

**- పుష్కరిణి హారతి పునరుద్ధరణ**



**తిరుమల,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో వేలపుణ్యతీర్థాలు కలిసే స్వామివారి పుష్కరిణి ఆదివారం ఉదయం నుండి భక్తులకు అందుబాటులోకి రానుంది. వెంకన్నసాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నెలరోజులుగా స్వామివారి పుష్కరిణిని టిటిడి మూసివేసిన విషయం విదితమే. నెలరోజులపాటు స్వామి పుష్కరిణిని మరమ్మతులు చేపట్టారు. దాదాపు వందమంది కార్మికులు రాత్రింబగళ్ళు కష్టపడి స్వామిపుష్కరిణి శుద్ధి కార్యక్రమం పూర్తి చేశారు. పుష్కరిణి చుట్టూ మెట్లకు బంగారు రంగులు వేశారు. శోభాయమానంగా తీర్చిదిద్దారు. దాదాపు కోటిలీటర్ల నీటితో స్వామి పుష్కరిణిని నింపారు. అక్టోబర్‌లో జరగనున్న వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందుగానే తిరుమలలోని పవిత్ర పుష్కరిణిని మరమ్మతులు చేస్తారు. ఈ సమయంలో పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్‌పనులు చేపట్టారు. ఆదివారం ఉదయం నుండి భక్తులను పుష్కరిణి స్నానానికి అనుమతినించ నున్నారు. సాయంత్రం పుష్కరిణి హారతి పునరుద్ధరణ జురుగుతుంది.

## అంగప్రదక్షణ టోకెన్లు లక్కీడిప్‌కు!

**- ఉచిత టోకెన్లకు రూ.500 డిపాజిట్! - భక్తుల్లో గందరగోళం**

**తిరుమల,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు...అనాధరక్షకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రతిశనివారం వేకువజామున స్థానికులు అంగప్రదక్షణలో దర్శనం చేసుకునేందుకు జారీచేసే టోకెన్ల విధానం మళ్ళీ గందరగోళంగా మారింది. టిటిడి అధికారుల అనాలోచిత నిర్ణయాలతో స్థానికులనుండి విమర్శలు, నిరసన వ్యక్తమవుతోంది. సాధారణంగా ఆఫ్‌లైన్‌లో జారీ చేసే 750 అంగప్రదక్షణ టోకెన్లను మూడేళ్ళ నుండి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. శనివారం రోజుమాత్రం 250 టోకెన్లు ఆఫ్‌లైన్‌లో తిరుపతి,తిరుమల, రేణిగుంట వాసులకు అందజేసేవారు. అయితే ఈ విధానాన్ని రెండువారాలుగా మార్పుచేసి ఆన్‌లైన్‌లో ఉంచడంతో స్థానిక భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారంరోజు 250 టోకెన్లను మాత్రం ఇప్పుడు తాజాగా లక్కీడిప్‌కు టిటిడి అధికారులు మార్పుచేశారు. అదీ భక్తులు ముందుగా 500 రూపాయలు డిపాజిట్ చేయాలి. లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు రాకుంటే డిపాజిట్ స్థానికేతరులకు తిరిగి ఇవ్వబడదని టిటిడి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 250 అంగప్రదక్షణ టోకెన్లకు భక్తులు ఇకనుండి ప్రతి గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు తమ ఆధార్ కార్డుతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వీరికి సాయంత్రం 5గంటలకు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు కేటాయిస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు వారి ఫోన్‌లకు మెసేజ్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉంచుతారు. లక్కీడిప్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు 500రూపాయలు డిపాజిట్ చేయాలి. టిక్కెట్లు పొందిన భక్తులు తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుండి రాత్రి 8గంటల వరకు అంగప్రదక్షణ టిక్కెట్లు పొందవచ్చు. తిరుపతి అర్బన్, తిరుమల స్థానికులు కాని భక్తులు టోకెన్లు పొందని వారికి డిపాజిట్ నగదు తిరిగి చెల్లించబడు తంది. స్థానికేతరులు లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు పొందకుంటే వారికి డిపాజిట్ నగదు తిరిగి చెల్లించరు. అంగప్రదక్షణకు అనుమ తించరని టిటిడి పేర్కొంది. ఇప్పటికే ఈ అంశంపై ఈనెల 9న "వార్త"కథనం ప్రచురించింది. శనివారం ఒక్కరోజుమాత్రం స్థానికులు తిరుమల వేంకటేశ్వరస్వామికి పూర్వీకుల నుండి చేసుకుంటున్న సేవలకు గాను తరతరాలుగా శనివారం అంగప్రదక్షణ చేసి మొక్కులు తీర్చుకోవడం పరిపాటిగా వస్తోంది. దీంతో శనివారం ఒక్కరోజు మాత్రం పూర్తిగా లేకున్నా 500 వరకు టోకెన్లు స్థానికులకే ఆఫ్‌లైన్‌లో జారీ చేసేలా టిటిడి అధికారులు చూడాలని పలువురు భక్తులు కోరుతున్నారు. ప్రస్తుతం టిటిడి అధికారుల తాజా నిర్ణయంతో అంగప్రదక్షణ టోకెన్లుకు డిపాజిట్ చేయాలన్నారు.

## అందరికీ శుభాలు కలగాలి - తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయం డైరెక్టర్ డాక్టర్ అనురాధమేడోజు, పిసిసిఎఫ్ ఆర్ కె సుమన్, తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సెందిల్‌కుమార్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రెడ్‌బుక్ రాజ్యాంగం కాదు

**ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించాలి**

**ముచ్చుమర్రి ఘటనలో ఘోరవైఫల్యం :మాజీమంత్రి రోజా**



**తిరుమల,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడునెలలకాలంలోనే విద్యార్థినులు, యువతులు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని, ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుచేస్తూ పాలనలో వైఫల్యం చెందిందని వైసిపి మాజీమంత్రి ఆర్‌కె రోజా ఘాటువ్యాఖ్యలు చేశారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో పాలన అస్తవ్యస్తంగా తయారైందని, పోలీసు అధికారులు యువతులపై దారుణాలు జరుగుతున్నా స్పందించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. గుడ్లవల్లేరులోని కళాశాల హాస్టల్‌లో హిడెన్ కెమెరాలు పెట్టారంటూ విద్యార్థినులు ఫిర్యాదు చేసినా, ఏమీ జరగలేదని ఎస్పీ చెప్పడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వపాలనలో ర్యాగింగ్ విపరీతంగా జరిగిందన్నారు. ప్రభుత్వం మహిళలకు, విద్యార్థినులకు రక్షణ కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. ముచ్చుమర్రిలో 9వతరగతి విద్యార్థినిపై దారుణంగా అత్యాచారంచేసి హత్యచేసి శవాన్ని కనిపించకుండా చేసిన నేరస్థులను ఇప్పటి వరకు పట్టుకోలేదని, కనీసం శవాన్ని కూడా కనిపెట్టలేకపోయారన్నారు. మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగితే ప్రత్యేక విమానంలో డిజిపి, అడిషనల్ డిజిని పంపిన సిఎం చంద్రబాబునాయుడు .ముచ్చుమర్రి ఘటనపై కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శ కూడా చేయలేదని విమర్శించారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి జగన్ పాలనలో యువతులు, మహిళలపై నేరాలకు పాల్పడాలంటే భయపడ్డారని, ఆ దిశగా చట్టం అమలుచేశామన్నారు. గత మూడునెలల్లో పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని రోజా ఆరోపించారు. తాను పార్టీమారుతున్నట్లు వస్తున్న ఆరోపణలను ఆమె ఖండించారు.తాను ఏ పార్టీలోకి వెళ్ళనని, వైసిపితోనే ఉంటానని రోజా స్పష్టం చేశారు. శనివారం ఉదయం ఆమె విఐపి బ్రేక్‌లో తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు.

## లోతట్టు, కొండ ప్రాంత ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలి : మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్త** గురువారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్ని జలమయమై ఉన్నందున,రాగల 2 రోజులు భారీ వర్షాలు పడే సూచన ఉన్నందున లోతట్టు,కొండ ప్రాంతాలలో నివసించే ప్రజలందరూ సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్ళాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ప్రజలను కోరారు. ప్రమాదాలు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావద్దని ప్రజలు తమ ప్రయాణాలను రద్దు చేసుకోవాలని ఎక్కడైనా గృహాలు బలహీనంగా ఉంటతే వెంటనే పునరావాస కేంద్రానికి తరలి వెళ్ళాలన్నారు.

01-9Pg3exHMNWJQE-ff.qxd:01-9Pg3exHMNWJQE-ff.qxd 1/1/02 6:26 AM Page 1

# అమృత్-2 పథకంలో రూ.29కోట్లు మంజూరు

## 20కి.మీలు కొత్త పైప్ లైన్లు:ఎస్‌డికె నగర్, మిట్టకండ్రిగలో రిజర్వాయర్లు



ఎస్‌డికె నగర్‌లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి మున్సిపాలిటికి కేంద్ర ప్రభుత్వం అమృత 2ఓ పథకంలో రూ.29కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో పనులు చేపట్టటానికి మున్సిపల్ ఇంజనీర్ ఆర్ లలిత ప్రతిపాదనలు రూపొందించారు. టెండర్లు పిలవటానికి అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటి పుణ్యక్షేత్రంలో ఉంది. ఇక్కడకు నిత్యం దేశ విదేశాల నుంచి ప్రతినిధులు అతిథులు వస్తుంటారు. కాబట్టి ఈ మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు స్వచ్ఛ మున్సిపాలిటిగా ప్లాస్టిక్ రహితంగా తీర్చి దిద్దుటకు ప్రభుత్వాలు ఆదేశిస్తున్నారు. తిరుపతి మున్సిపాలిటి అభివృద్ధికి తిరుమలేశుని నిధులను అందిస్తున్నారు. అభివృద్ధి చేపడుతున్నారు. అయితే శ్రీకాళహస్తి మున్సిపాలిటి అభివృద్ధి దేవస్థానం నుంచి పైసా రావటం లేదు. పైగా మున్సిపాలిటికి చెల్లించాల్సిన పన్నులు కూడా సక్రమంగా చెల్లించటం లేదు. మున్సిపాలిటి పరిధిలో పార్కింగ్ నిర్వహించుకుంటూ పాత ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన టెండర్లో వాటాను కూడా ఇవ్వటం లేదు.

**ఎస్‌డికె నగర్ అభివృద్ధికి ప్రాధాన్యత:** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో నేడు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు ఎస్‌డికె నగర్. ఇక్కడ పెద్ద పెద్ద అపార్టుమెంట్లు రూపుదిద్దుకుంటున్నాయి. అయితే ఇక్కడ కనీస సదుపాయాల్లేదు. సరైన రోడ్లు లేదు. మంచినీటి సరఫరా లేదు. సరైన లైటింగ్ లేదు. ఈ దుస్థితిని గుర్తించిన అధికారులు అమృత పథకం నిధులతో అభివృద్ధికి నిర్ణయించారు. ఇక్కడ ప్రత్యేకంగా పైప్‌లైన్ వేయించనున్నారు. అంతేకాక మంచినీటి సరఫరాకు ప్రత్యేక రిజర్వాయర్‌ను నిర్మించుటకు ప్రతిపాదించారు. ముఖ్యంగా అమృత నిధులు కేవలం మంచినీటి సరఫరాకు ఉద్దేశించారు. దాంతో ఈ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన కాలువలు నిర్మించారు. కానీ సబ్‌లేన్లు నుంచి కాలువల్లేదు. ఈ దుస్థితికి అమృతపథకం నిధులతో పరిష్కారం కొంత వరకు అయినా లభిస్తుంది.

**20కిలో మీటర్లు పైప్‌లైన్లు:** అమృతపథకంలో మొత్తం 20కిలో మీటర్లు పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ డిఇఇ లలిత వివరించారు. రాజీవ్‌నగర్‌లో మొత్తం మంచినీటి సరఫరాకు సంబంధించి పైప్‌లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభాతవార్తకు వివరించారు. దాంతో ఇక్కడ పూర్తిగా మంచినీటి సరఫరా సమస్య ఉండదు. ఇది సుమారు 95శాతం ఉంటుంది. మిగిలిన ఐదుశాతం నాలుగుమాడావీధుల్లో పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. 2002-2004లో 500 మీటర్ల దయా పైపులు ఏర్పాటు చేసారు. ఇవి ఎక్కడ బడితే అక్కడ లీకేజీలు వస్తున్నాయని వాటిని మార్చనున్నట్లు తెలిపారు. కాగా శ్రీకాళహస్తిలో మూడువేల కొళాయి కనెక్షన్లు ఇవ్వనున్నట్లు ఆమె వివరించారు. అయితే ఇందుకు బిపిఎల్ వారికి ఒక కనెక్షన్‌కు రూ.212లు, అంతకు పై బడ్డ వారికి కనెక్షన్‌కు రూ.6వేలు, కమర్షియల్‌కు కనెక్షన్‌కు రూ.9.5వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అమృత నిధులతో మిట్టకండ్రిగ వద్ద మరో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి మంచినీటి సరఫరాను అందించుటకు ప్రణాళికలు రూపొందించామన్నారు.

# అనంతకు జాతీయ స్థాయి క్రికెటర్ల రాక

## - 5వ తేది నుంచి దులీప్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్

## - అరుదైన అనుభూతినిచ్చే వేడుక ఎసిఎ త్రిమెన్ కమిటీ సభ్యుడు మాంచో ఫెర్రర్



మీడియాతో మాట్లాడుతున్న మాంచో ఫెర్రర్

**అనంతపురం క్లాక్‌టవర్,ఆగస్టు31,ప్రభాతవార్త:** అనంతపురంలో క్రికెట్ సందడి మొదలైంది. ఈ సారి దిగ్గజ క్రికెటర్లు క్రీడాభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. జాతీయ స్థాయి క్రికెటర్లతో కూడిన దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌కు అనంతపురం వేదికకానుంది. అనంతపురం నగర శివారులోని ఆర్డీటీ స్పోర్ట్స్ ఆకాడమీలో 5వ తేది నుంచి 22వ తేది వరకు దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చకచకా చేస్తున్నారు. మ్యాచ్‌లు వీక్షించేందుకు శనివారం పాస్‌లు జారీ చేయడంతో క్రికెట్ అభిమానులు వేలాదిగా ఆర్డీటీ స్టేడియంకు చేరుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు మధ్య దాదాపు 10 వేల పాస్‌లు పంపిణీ చేశారు.

అనంతపురంలో దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప అవకాశమని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) త్రిమెన్ కమిటీ సభ్యుడు మాంచో ఫెర్రర్ అన్నారు. శనివారం అయన పాస్‌ల పంపిణీతో పాటు స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం మాంచో ఫెర్రర్ మీడియాతో మాట్లాడుతూ క్రికెట్ ప్రేమికులకు ఇదొక అరుదైన అనుభూతినిచ్చే వేడుక. అంతర్జాతీయ పోటీల తరువాత జాతీయ క్రీడలకు అత్యంత ప్రధానమైనది దులీప్ ట్రోఫీ అన్నారు. స్పోర్ట్స్ విలేజ్‌లో ఒకే సారి రెండు మ్యాచ్‌లు నిర్వహిస్తున్నప్పటికి ప్రేక్షకులు తిలకించేందుకు ఒక మైదానంలోకి మాత్రమే అనుమతిస్తాము. మి గ్రౌండ్‌లో కూర్చునేందుకు ఏలాంటి సౌకర్యలు లేనందున అక్కడికి ఏవరినీ అనుమతించరు. మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్ జియోలో ప్రత్యక్ష ప్రసారం అవుతాయని వెల్లడించారు. మ్యాచ్‌ల నిర్వహణ కోసం క్రికెట్ అభిమానులు సహకరించాలని కోరారు. మ్యాచ్‌లు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరిస్తే మున్ముందు అనంతపురం జిల్లాకు బీసీసీఐ మరిన్ని మ్యాచ్‌లు కేటాయించేందుకు అవకాశం ఉంటుందని మాంచో ఫెర్రర్ పేర్కొన్నారు. క్రికెట్ మ్యాచ్‌లకు పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. మ్యాచ్ నిర్వహించే సమయంలో స్టేడియం చుట్టూ పక్కల పెద్ద ఎత్తున పోలీసు బలగాల పర్యవేక్షణ ఉంటుందని అనంతపురం రూరల్ డీఎస్పీ ఎం.వి.శివారెడ్డి వెల్లడించారు. స్టేడియం సమీపంలోనే ప్రత్యేకంగా వాహనాల కోసం పార్కింగ్ ఏర్పాటు చేశారు. మ్యాచ్‌లు జరిగే రోజున ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు మాత్రమే గ్రౌండ్‌లోకి ప్రవేశం ఉంటుంది. అ తరువాత గేట్లు మూసివేస్తామని తెలిపారు.

# అండర్ డ్రైనేజీ కి రూ.15 కోట్లు, తాగునీటికి రూ.3కోట్లు

## పనులను ప్రారంభించిన మంత్రి నారాయణ

**నెల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త- వైద్యం ;** అండర్ గ్రౌండ్‌డ్రైనేజీ పనులను పూర్తి చేసేందుకు రూ.15 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని వెంకటేశ్వరపురంలోని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా గతంలో ఆగిపోయిన అభివృద్ధి పనులన్నింటిని పునఃప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వరపురం ఇస్లాంపేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పునఃప్రారంభ పనులను మంత్రి ప్రారంభించారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూగర్భ డ్రైనేజీ బ్లూప్రింట్ ప్లానింగ్‌ను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం రోడ్ కట్టింగ్‌మిషన్‌తో మంత్రి స్వయంగా పనులు ప్రారంభించారు. దీంతో అక్కడ ఉన్న వారంతా హర్షం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఆగిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంత్రి నారాయణ చొరవతో పునర్జీవం వచ్చిందంటూ సంతోషించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ 2014-2019 లో తాను మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరును స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.580 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించామన్నారు. అదే విధంగా రాబోయే తరవాల వారిని దృష్టిలో పెట్టుకుని నగర వాసులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు సంగం బ్యారేజీ నుంచి మరో రూ.550 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టులు కూడా గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 95 శాతం మేర పనులన్ని పూర్తయ్యాయని, కేవలం 5 శాతం పనులు మాత్రమే ఉన్నాయన్నారు. మిగిలిన పనులు చేసి ఉంటే మూడు నెలల్లో అయిపోయి ఉండేవన్నారు. గత ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని సర్వనాశనం చేశారని తెలిపారు. 427 కిలో మీటర్ల లైన్ వేయాల్సి ఉంటే 390 కిలోమీటర్ల టీడీపీ ప్రభుత్వంలోనే ఆయిపోయిందని, మిగిలింది 36 కిలోమీటర్లేనని, అయితే దాన్ని కనీసం టచ్ కూడా చేయలేదన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన ఈ పనులను ఎల్ అండ్ టీ కంపెనీ వారితో మాట్లాడి ఆగిపోయిన పనులను పునఃప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

ఇందుకు వారు గత ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదని చెప్పడంతో తాను వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేలా రూ.15 కోట్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం, మరో రూ.3 కోట్లు తాగునీటి పథకం కోసం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి మీద నమ్మకంతో ఎల్‌అండ్‌టీ కంపెనీ వారు పనులు ప్రారంభిస్తున్నామని చెప్పినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు నోడల్ అధికారులు :ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

**తిరుపతి,ఆగస్ట్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్‌కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించినట్లు ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. ఏపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భంలో సరఫరా పునరుద్దరణ పనులను నోడల్ అధికారులు పర్యవేక్షిస్తారని అన్నారు. సంస్థ పరిధిలో అనంతపురం సర్కిల్‌కు చీఫ్ జనరల్ మేనేజర్ డిఎస్ వరకుమార్, నెల్లూరు సర్కిల్‌కు సిజిఎం కె.ఆదిశేషయ్య, తిరుపతి సర్కిల్‌కు జిఎం సిహెచ్ రామచంద్రరావు,



కడప సర్కిల్‌కు జిఎం పి.మురళి, కర్నూలు సర్కిల్‌కు జిఎం ఎస్‌కె ఇస్మాయిల్‌అహమ్మద్‌లను నియమించామన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సరఫరా పునరుద్దరణ పనులను వేగవంతం చేయడం కోసం అధికారులు ,సిబ్బందితో ప్రత్యేక బృందాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షం కురుస్తున్న సమయంలో ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకవద్దని, లైన్లక్రింద నిల్చోవద్దని కోరారు. విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, లైన్లు తెగడం వంటి సంఘటనలు తెలిస్తే 1912,1800425155333నంబర్‌లకు కాల్‌చేసి తెలియజేయాలన్నారు. ఇంకా సంస్థ వాట్సాప్ 9133331912 నంబర్‌కు సమస్యను వాట్సాప్‌చాట్ ద్వారా అధికారులకు తెలపాలని సిఎండి కోరారు.

# ప్రపంచస్థాయి రైఫిల్ షూటింగ్ కు ప్రోత్సాహమందించండి: సిఎంకు అసోసియేషన్ వినతి

**విజయవాడ, ఆగస్టు 31, ప్రభాత'వార్త' :** ప్రపంచస్థాయిలో రైఫిల్‌షూటింగ్ క్రీడాకారులను తయారుచేయడం కోసం 60 ఎకరాల భూమిని కేటాయించి మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైఫిల్ అసోసియేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ 24వ బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా శనివారం విజయవాడలో ముఖ్య అతిథి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రదాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా 180 మంది విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. వివిధ నేపథ్యాల నుండి 800 మందికి పైగా పాల్గొని అసాధారణ ప్రతిభను ప్రదర్శించారన్నారు. 10ఎం ఎయిర్ ఫిస్టల్ సబ్‌యూత్‌లో 1 బంగారు పతకం, జూనియర్ మహిళలు మరియు యూత్‌లో 2 రజత పతకాలు, సీనియర్ మహిళా విభాగంలో 1కాంస్యం సాధించిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

రాఫ్ (ఆర్ఏఏపి) ప్రెసిడెంట్ సలిలిత్ తొట్టెంపూడి మాట్లాడుతూ రాష్ట్రానికి గర్వకారణంగా గుర్తింపు తెచ్చిన క్రీడాకారుల అసాధారణ ప్రతిభకు వన్నె దిద్దడానికి తమకు ప్రభుత్వం సహకరించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

# దులీప్ ట్రోఫీని విజయవంతంగా నిర్వహించాలి

## కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగరంలోని ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహించే దులీప్ ట్రోఫీని అత్యంత ప్రతిష్టాత్మకంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహించే దులీప్ ట్రోఫీపై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, ఆర్డీటి, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురంలో మొట్టమొదటిసారి నిర్వహించే దులీప్ ట్రోఫీ కోసం జిల్లా యంత్రాంగం తరుపున అన్ని రకాల సహకారం అందించాలన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 నుండి 22వతేదీ వరకు నిర్వహించే దులీప్ ట్రోఫీలో భారత క్రికెట్ జట్టు క్రీడాకారులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌కు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, 160 కెవి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని దాని నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఫైర్ సేఫ్టీ, డిజాస్టర్ రెస్పాన్స్ మెకానిజం పాటించాలన్నారు. క్రికెట్ మ్యాచ్‌ల నేపథ్యంలో మెడికల్ అరెంజ్‌మెంట్స్ చేయాలని, మంచి నైపుణ్యం గల డాక్టర్లను నియమించాలన్నారు. అనంతపురం నగరంలోని ప్రైవేటు ఆసుపత్రుల జాబితాను తయారు చేయాలని, అంబులెన్స్‌లను సిద్ధంగా వుంచాలని, అవసరమైన మందులను, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో వుంచాలని, పిహెచ్‌సి సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రతి టీంకు సంబంధించి ఒక లైజన్ ఆఫీసర్‌ను నియమించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియచేయాలన్నారు. జిల్లాలోని అధికారులు దులీప్ ట్రోఫీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పి జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ఆదిత్యవర్మ, మున్సిపల్ అడిషనల్ కమీషనర్, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, డిఎస్‌డిఓ షఫీ, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, కుమార్, రంజీ క్రికెటర్ షాబుద్దీన్, కోచ్ యుగంధర్, ఆంధ్ర మీడియా కో ఆర్డినేటర్ రాజగోపాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చేతకానితనంతో ఖజానా ఖాళీ

## పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ

**నెల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త- వైద్యం :** వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతకానితనంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ చేశాడని, అయినా ముఖ్యమంత్రి నారా చంద్రాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నిధులు లేమి ఉన్నా పింఛన్లు సకాలంలో అందజేస్తున్న ఘనత బాబుకి దక్కుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగరంలోని 11వ డివిజన్‌లో ఉదయం నుండి పింఛన్లను నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ రోజు తెల్లవారుజామున 6 గంటల నుంచే అధికారులు ఇంటింటికి వెళ్లి లబ్దిదారులైన వారందరికి పెన్షన్ నగదును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విధంగా చెప్పిన సమయానికి పెన్షన్ పంపిణీ చేయడం మూడో నెల అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ చేయాలని ఉన్నప్పటికి ఈ నెలలో మాత్రం ఒకటో తేదీ ఆదివారం రావడంతో అధికారులను ఇబ్బంది పెట్టకూడదని ఉద్దేశంతోనే ఒక రోజు ముందుగానే పింఛన్ పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం పెన్షన్ నగదు కోసం కూటమి ప్రభుత్వం సంవత్సరానికి రూ.36 వేల కోట్లు నగదును వెచ్చిస్తుందన్నారు. గత ప్రభుత్వ అవగాహన పాలన రాహిత్యంతో ఖజానా ఖాళీ అయిందని మండిపడ్డారు. అయినప్పటికి ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబునాయుడు సమయానికి పెన్షన్ నగదు ఇంటింటికి తీసుకెళ్లి ఇచ్చేలా ఆదేశించడం కూటమి ప్రభుత్వానికి ఉన్న కమీట్‌మెంట్ అని తెలిపారు. ఉదయం 6గంటల నుంచి పెన్షన్ పంపిణీ మొదలుపెట్టిన అధికారులందరికి తాను అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం గత ప్రభుత్వం రకరకాలుగా డైవర్ట్ చేసిందని మండిపడ్డారు. మున్సిపల్ శాఖలో 2023-24 సంవత్సరానికి గాను మొదటి ఆరు నెలలకు 454 కోట్లు రూపాయలు ఇస్తే ఆ నిధులను మున్సిపాలిటీకి ఇవ్వమని చెబితే గత ప్రభుత్వం ఆ నిధులను కూడా ఏ విధంగా వాడేసారో అర్థం కావట్లేదని మంత్రి నారాయణ ఆగ్రహించారు. వాటిలో పాటు పంచాయతీ డిపార్టుమెంట్‌కు ఇచ్చిన రూ.900 కోట్ల రూపాయలను కూడా గత ప్రభుత్వం



దుర్వినియోగం చేసిందన్నారు. ఈ నిధులన్ని కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు లోకల్ బాడీలకు ఇస్తుందని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారులు వచ్చాక ముందుగా లోకల్ బాడీస్ బలోపేతం కావాలనే ఉద్దేశంతో ఓ ప్రణాళిక బద్ధంగా పరిపాలన విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిర్వాహకం కారణంగా ఖజానా ఖాళీ అయినప్పటికి రాష్ట్ర అభివృద్ధి ధ్యేయమని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.454 కోట్ల రూపాయలను మున్సిపల్ శాఖకు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను మున్సిపాలిటీలకు ఇస్తే మళ్లీ కేంద్రం నిధులను మంజూరు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మ్యాచింగ్ ఫండ్ లేని వాటిని ఎవరు వదలుకోరని చెప్పారు.

# బిజెపికి చంద్రబాబు మద్దతు ఉపసంహరించుకోవాలి

## -భూ అక్రమాలపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి

## -సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ

**తిరుపతిరూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం సంక్షోభంలో పడబోతుందని.... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిజెపికి మద్దతు ఉపసంహరించుకోవాలని సిపిఐ జాతీయ కార్యధర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేసారు. దేశంలో ప్రధాని మోదీ గ్రాఫ్ రోజురోజుకి పడిపోతుందని, మోదీ తీరుపై ఆర్‌ఎస్‌ఎస్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. గతంలో పోల్చితే బిజెపికి 60సీట్లు తగ్గాయని, మోదీ నియంతృత్వానికి ప్రజలు విసిగిపోయారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు భయంతో కాకుండా రాజ్యాంగబద్దంగా ఏ.పి. హక్కులను అడగాలన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన భూఅక్రమాలపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు. శనివారం బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో నిత్యవసర వస్తువుల ధరలతో పాటు ఇంధన వస్తువుల ధరలు పెరగాయని ఆవేదన వ్యక్తం చేసారు. 2014లో రూ.2.25వేల కోట్ల ఎన్‌పీఏ ఉండేదని, ఇప్పుడు రూ.17లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. ఆదాని, అంబాని వంటి కార్పోరేట్ శక్తుల ఆస్తులు పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదలుగా మారుతున్నారన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదని, ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ మాట తప్పారన్నారు. ధరలు పెరుగుదలకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అందోళన చేయనున్నట్లు తెలిపారు. ముంబాయి సినీనటి కాదంబరి జెత్వానీని వేధించిన పోలీసు అధికారులను, నేతలను విజయవాడలో కట్ డ్రాయర్లతో ఊరేగిస్తేగాని బుద్ధిరాదన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇటీవలకాలంలో యాప్‌ల పేరుతో పేదలకు రుణాలు ఇస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇక హైద్రాబాద్‌లో హైడ్రా పేరుతో అక్రమణ తొలగింపును నారాయణ సమర్థించారు. ఏ.పి.లోను చంద్రబాబునాయుడు అక్రమణలకు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువును మించిన శిష్యుడు అయ్యారని, రేవంత్‌రెడ్డికి ఉన్న ధైర్యంలో 50శాతం చంద్రబాబుకు ఉన్న అలా చేసేవాడని ఏద్దేవ చేసారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, తిరుపతి జిల్లా కార్యధర్శి పి.మురళి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధకృష్ణ, నగర కార్యధర్శి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అభయ వెంకటేశ్వరునికి అలంకారాలు: శనీశ్వరునికి అభిషేకాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. శనివారం త్రయోదశి కావటంతో శనీశ్వరుని ఆలయం వద్ద , అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహాన్ని కన్నులుమిరుమిట్లు గోల్పునట్లు ముస్తాబు చేసారు. శనీశ్వరుని విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది.

అనూహ్యంగా పెరిగిన రద్దీ:

నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'.

కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.


# ఎడతెరిపి లేని వర్షం.. స్తంభించిన జనజీవనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 31, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో శనివారం కురిసిన ఎడతెరిపి లేని వర్షాలకు జనజీవనం స్తంభించింది. అంబాజీపేట మండలంలో శుక్రవారం రాత్రి నుండి శనివారం రాత్రి వరకు కురిసన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొనుగోలుదారులు బయటకు రాకపోవడంతో దుకాణ సముదాయాలు వెలవెలబోయాయి. భారీ వర్షాలు కురుస్తాయని ఉన్నతాధికారుల నుండి సమాచారం రావడంతో ప్రాథమిక, ఉన్నత



పాఠశాలలో, కళాశాలలకు శనివరం సెలవు ప్రకటించారు. సమాచారం తెలియక పాఠశాలలు, కళాశాలకు వచ్చిన విద్యార్థులు వర్షంలోనే వెనుదిరిగి వెళ్లారు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం: మాజీ ఎంపి చింతామోహాన్



**గూడూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని తిరుపతి మాజీ ఎంపి చింతా మోహాన్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద తిరుపతి మాజీ ఎంపి చింతామోహాన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ దేశానికే ప్రమాదమని పేర్కొన్నారు. వర్గీకరణ విషయంలో జోక్యం చేసుకొని బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం కూలిపోయిందన్నారు. వర్గీకరణ విషయంపై మోడీ, చంద్రబాబు ఇద్దరు కలిసి కుట్రపన్నారని ఆరోపించారు. పవిత్రమైన తిరుపతి తిరుమల దేవస్థానంలో కోట్లాది రూపాయిలు ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. విఐపి బ్రేక్ దర్శనాల టికెట్లను కొంత మంది దళారులు బ్లాక్‌లో అమ్ముకోవడం దారుణమైన విషయమని తెలిపారు. ముంబై స్టాక్ ఎక్స్చేంజ్ కేంద్రంగా బిజేపి రెండు లక్షల కోట్ల రూపాయిల అవినీతికి పాల్పడిందని అన్నారు. చంద్రబాబు అన్న క్యాంటీన్ల పేరుతో పేద ప్రజలను దగా చేస్తున్నారని తెలిపారు. సెప్టెంబర్ 6న తమ్మిన పట్నంకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ విభజన హామీ చట్టంలోని దుగ్గరాజపట్నం ఓడరేవుకు శంకుస్థాపన చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి అధికారం కోల్పోవడంతో నాయకులు పార్టీలో ఉండలేక రాజీనామాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామకృష్ణారావు, దర్శి నాగ భూషణం, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# మారిన హర్యానా పోలింగ్ తేదీలు

## పండుగల కారణంగా తేదీలు మార్చినట్లు ప్రకటించిన ఇసి

**చండీగఢ్, ఆగస్టు 31:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఓట్లలెక్కింపు తేదీలను ఎన్నికల సంఘం మార్పులుచేసింది. బిష్ణోయ్‌కులస్తులు తమకు పండుగ ఉన్నందున పోలింగ్ తేదీలు మార్చాలని చేసిన విజ్ఞప్తిని అనుసరించి ఎన్నికల సంఘం సవరించిన తేదీలను ప్రకటించింది. హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికలకు సంబంధించి ముందుప్రకటించిన తేదీలు కాకుండా కొత్త తేదీలను ప్రకటించింది. అక్టోబరు ఎనిమిదవ తేదీకి హర్యానా ఎన్నికల పోలింగ్ తేదీలను మార్చింది. గతంలో నాల్గవ తేదీగా ప్రకటించిన ఈ మార్పులు ఇక అమలుకు వస్తాయని వెల్లడించింది. బిష్ణోయ్ సామాజిక వర్గం శతాబ్దాలుగా మాకు అసోజ్ అమావాస్య పండుగ నిర్వహించుకుంటామని, గురు జాంబేశ్వర్ జ్ఞాపకార్థం జరిగే ఈ వేడుకలకు పోలింగ్ అంతరాయం కలిగిస్తోందని వారు విజ్ఞప్తిచేసారు. అఖిలభారత బిష్ణోయ్ మహాసభ ఇందుకు సంబంధించి హర్యానా పోలింగ్ మార్చాలని కోరింది. పంజాబ్, రాజస్థాన్, హర్యానాల్లో శతాబ్దాలుగా ఈ పండుగ జరుపుకుంటామని అందువల్ల విధిగా తేదీలు మార్చాలని కోరింది. అసోజ్ మాసంలో వచ్చేఅమావాస అత్యంత పవిత్రంగా భావిస్తామని చెప్పారు. ఈ ఏడాది ఈ అసోజ్ అమవాస్య అక్టోబరురెండవ తేదీ వచ్చిందని, వేలాదిగా బిష్ణోయ్ కుటుంబాలు సిర్సా, ఫతేహాబాద్; హిసార్‌లలో నివసిస్తున్నారని, ఇపుడు పోలింగ్‌కోసం రాజస్థాన్‌కు రావాల్సి ఉందని ఈ వేడుకతో ఓటుహక్కు వినియోగించుకోలేకపోతున్నామని అందువల్ల పోలింగ్ తేదీలు మార్చాలని కోరారు. 2022 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎన్నికల సంఘం బిష్ణోయ్‌కులస్తుల విజ్ఞప్తిమేరకు వారం రోజులపాటు వాయిదావేసింది. గురురవిదాస్ జయంతికోసం భక్తులు వారణాసికి వెళుతుండటంతో ఎన్నికలను వాయిదావేసింది. అలాగే 2022లో మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎన్నికల సంఘం పోలింగ్ తేదీలను మార్చింది. క్రైస్తవ సోదరులు ఆదివారం ప్రార్థనలు ఉండటంతో పోలింగ్ వాయిదావేసింది. 2023లో రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే మార్పులుజరిగాయి. దేవుతని ఏకాదశిరోజున పోలింగ్ రావడంతో ఆరోజు రాజస్థాన్‌లో గణనీయంగా వివాహాలున్నాయి. దీనితో అప్పుడు కూడా ఎన్నికలను మార్చారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాగే 2012లో మార్పులుజరిగాయి. బరవాఫత్ సందర్భంగా భారీ ఎత్తున సామూహిక వివాహాలు జరుగుతాయి. ఆరురోజుల పోలింగ్ విధుల తర్వాత సెప్టెంబరు 30వ తేదీ శెలవుదినంగా తీసుకోవచ్చుని ఈసారి ఎన్నికల సంఘం కూడా ప్రకటించింది.




# అమెరికా పర్యటనకు రాహుల్‌గాంధీ

## కీలక సమావేశాల్లో పాల్గొననున్న కాంగ్రెస్ నేత



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సెప్టెంబరు 8నుంచి 10 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. వాషింగ్టన్ డిసి, డల్లాస్‌లలో జరిగే పలు ముఖ్య సమావేశాల్లో ఆయన పాల్గొంటారు. ఇందులో టెక్సాస్ విశ్వవిద్యాలయంలో ఒక కార్యక్రమం జరగనున్నది. రాహుల్ పర్యటనపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ శ్యామ్ పిట్రోడా తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత నియామకమయ్యాక రాహుల్ అమెరికా వెళ్లడం ఇదే తొలిసారి. రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నేత అయినప్పటి నుంచి ఆయనతో మాట్లాడాలని ఎన్నారైలు, దౌత్యవేత్తలు, వ్యాపార ప్రముఖులు, అంతర్జాతీయ మీడియా నుంచి చాలా అభ్యర్థనలు వచ్చాయని పిట్రోడా పేర్కొన్నారు. సెప్టెంబరు 8న డల్లాస్‌లో, 9-10 తేదీల్లో వాషింగ్టన్‌డిసిలో ఉంటారని తెలిపారు. డల్లాస్‌లో టెక్సాస్ యూనివర్సిటీ విద్యార్థులతో,విద్యాసంఘం ప్రతినిధులతో కలిసి సంభాషించనున్నట్లు తెలిపారు. అలాగే, పలువురు సాంకేతిక నిపుణులను కలువనున్నట్లు తెలిపారు. రెండోరోజు వాషింగ్టన్‌డిసికి వెళ్లారని చెప్పారు. అక్కడ థింక్ ట్యాంక్స్, నేషనల్ ప్రెస్‌క్లబ్‌తో పాటు పలువురితో సంభాషించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పర్యటన చాలా విజయవంతమవుతుందని భావిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ ఐదుసార్లు ఎంపిగా గెలుపొందారు. ప్రస్తుతం రాయ్‌బరేలీ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. గతంలో ఆయన తల్లి సోనియాగాంధీ ఇదే నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహించిన సంగతి తెలిసిందే. గత పార్లమెంట్ ఎన్నికల్లో రాయ్‌బరేలీతోపాటు కేరళ వయనాడ్‌లోని లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. ఉప ఎన్నికల్లోఆయన సోదరి ప్రియాంకగాంధీ వాద్రా పోటీ చేయ నున్నారు. రాహుల్‌గాంధీ తొలిసారిగా 2004లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి గెలిచి లోక్ సభకు వెళ్లారు.

# పుతిన్‌కు ఐసిసి అరెస్ట్ వారంటు

## మంగోలియాలో అరెస్ట్ చేసే అవకాశం



**మాస్కో, ఆగస్టు 31:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అంతర్జాతీయ న్యాయస్థానం అరెస్ట్ వారెంట్ జారి చేసిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల నుంచి రష్యాకు పిల్లలను చట్టవిరుద్ధంగా తరలించడం వంటి యుద్ధ నేరాలకు బాధ్యుడిగా పేర్కొంటూ ఈ మేరకు వారెంట్ జారీ చేసినట్లు ఐసిసి స్పష్టం చేసింది. అయితే రెండో ప్రపంచయుద్ధం జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు సెప్టెంబర్ 2న పుతిన్ మంగోలియా వెళ్లనున్నారు. అయితే పుతిన్‌ను ఐసిసికి తరలించాలని మంగోలియా అధికారులను ఉక్రెయిన్ కోరినట్లు సమాచారం. అంతేకాకుండా ఐసిసిలో మంగోలియా సభ్యదేశంగా ఉండటంతో పుతిన్ అక్కడికి వెళ్లినప్పుడు ఆయనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పుతిన్ అరెస్ట్‌పై గత యేడాది పలు వార్తలు వచ్చాయి. అయితే రష్యాలో ఉన్నంతవరకు పుతిన్‌కు అరెస్టు భయం లేదని, ఒకవేళ రష్యాను వీడితే మాత్రం ఆయన్ను అదుపులోకి తీసుకోవచ్చని పలు నివేదికలు వెల్లడించాయి. అయితే ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పుతిన్‌పై దాదాపు అన్ని పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో ఆయన ఇతర దేశాలకు వెళ్లడం సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో పుతిన్ మంగోలియాను సందర్శిస్తుండటం ప్రాముఖ్యం సంతరించుకుంది. ఈ అనుమానాలపై క్రెమ్లిన్ స్పందించింది. పుతిన్ అరెస్టు వారెంట్‌పై చింతించాల్సిన అవసరం లేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. మంగోలియాతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయని ధీమా వ్యక్తంచేశారు. కాగా భారత్ ప్రధాని మోడీ ఇటీవల రష్యా పర్యటనకు వెళ్లారు. అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమై ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం గురించి మాట్లాడుతూ శాంతియుత మార్గాల్లో సంక్షోభానికి ముగింపు పలకడం, అక్కడ శాంతి స్థిరత్వం కోసం భారత్ పూర్తి మద్దతు అందిస్తుందని మోడీ హామీ ఇచ్చారు. యుద్ధభూమిలో దేనికీ పరిష్కారాలు లభించవు. చర్చలు, దౌత్యమే ముందుకెళ్లే మార్గాలు అని ఈ సందర్భంగా ఆయన పుతిన్‌కు సూచించినట్లు సమాచారం.



రష్యాలో 22 మందితో ప్రయాణిస్తున్న

# హెలికాప్టర్ అదృశ్యం

**మాస్కో, ఆగస్టు 31:** రష్యా తూర్పు ప్రాంతంలోని కమ్‌చత్కా ద్వీపకల్పంలో 22 మందితో ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అదృశ్యమైంది. వీరిలో 19 మంది ప్రయాణికులు, ముగ్గురు సిబ్బంది ఉన్నారు. ఈ విషయాన్ని ఫెడరల్ ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ కూడా ధ్రువీకరించింది. ఎంఐ-8టి శ్రేణికి చెందిన ఈ హెలికాప్టర్ వచ్కజెట్స్ అగ్నిపర్వతం సమీపం నుంచి బయల్దేరింది. కానీ, గమ్యస్థానానికి చేరలేదు. అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ డబుల్ ఇంజిన్ హెలికాప్టర్‌ను 1960ల్లో డిజైన్ చేశారు. ఈ మోడల్‌ను రష్యా, పొరుగు దేశాల్లో అత్యధికంగా వినియోగిస్తుంటారు. ఈ యేడాది ఆగస్టులో కూడా కమ్‌చత్కాలో ఇటువంటి హెలికాప్టరే 16 మంది ప్రయాణికులతో సహా కుప్పకూలిపోయింది. ఈ హెలికాప్టర్‌ను విట్యాజ్ ఏరో కంపెనీ నిర్వహిస్తోంది. ఈ హెలికాప్టర్ నాడు మాస్కో పర్యాటకులను సెయింట్ పీటర్స్ బర్గ్‌కు తరలిస్తోందని ప్రభుత్వరంగ న్యూస్ ఏజెన్సీ ఆర్‌ఐఎ పేర్కొంది.

# వందేభారత్‌తో అన్ని వర్గాలకు

# సౌకర్యవంతమైన ప్రయాణం: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ఏళ్లతరబడి నెలకొన్న సమస్యలకు పరిష్కారంచూపించడంలో భారతీయ రైల్వేలు ఎంతో ప్రగతిని సాధించాయని ప్రధాని మోడీ ప్రశంసించారు. సమాజంలోని అన్ని వర్గాలవారికి సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే రైల్వే లక్ష్యమని అప్పటివరకూ ఆగేది లేదని అన్నారు. మూడు వందేభారత్ రైళ్లను శనివారం వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం సమస్యలకు పరిష్కారం చూపడమే కాకుండా రైల్వే కొత్త ఆశలు చిగురింపచేస్తోందని అన్నారు. లక్నో, మీరట్, మదురై బెంగళూరు, చెన్నై నాగర్‌కోయిల్‌ల మధ్య వందేభారత్‌రైళ్లను శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోడానికి దక్షిణాది రాష్ట్రాలు వేగంగా వృద్ధిచెందడం కీలకమని పేర్కొన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు పెంచిన బడ్జెట్ కేటాయింపులవల్ల దక్షిణాదిలో రైలు రవాణా మరింత బలోపేతం అవుతుందన్నారు. వందేభారత్‌రైలు వల్ల మీరట్, లక్నో మధ్య ప్రయాణసమయం గంటమేర ఆదా అవుతోందన్నారు. అలాగే చెన్నై ఎగ్మోర్ నాగర్‌కోయిల్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌వల్ల రెండు గంటలు, మదురై బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వల్ల గంటన్నరవరకూ ప్రయాణ సమయం ఆదా అవుతుందని మోడీ చెప్పారు.

# భారత్-బంగ్లా సంబంధాల్లో హసీనా అప్పగింతే కీలకం

## బిఎన్‌పి ప్రధాన కార్యదర్శి మిర్జాఫఖ్రూల్ ఇస్లాం అలంగిర్



**ఢాకా, ఆగస్టు 31:** భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల సరికొత్త అధ్యాయం ప్రారంభంలో మాజీ ప్రధాని హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధానకార్యదర్శి మిర్జా ఫఖ్రూల్ ఇస్లాం ఆలంగిర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్‌లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరుదేశాల సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బిఎన్‌పి కోరుకుంటోందని ఆయన తెలిపారు. గతంలో ఉన్న విభేదాలను మరిచి తాము ముందుకు వెళ్లాలనుకుంటున్నామన్నారు. భారత భద్రతకు ముప్పు కలిగించే ఎటువంటి చర్యలనైనా తమ భూభాగంపై అనుమతించబోమన్నారు. ఒకవేళ బిఎన్‌పి ప్రభుత్వం బంగ్లాదేశ్‌లో అధికారం చేపడితే అదానీతో గతంలో అవామీలీగ్ కుదుర్చుకున్న ఒప్పందాన్ని పునః సమీక్షిస్తామని ఆలంగిర్ తేల్చిచెప్పారు. ఆ ఒప్పందం బంగ్లాదేశ్ ప్రజలపై తీవ్రమైన ఒత్తిడి తెస్తోందన్నారు. ఇక బంగ్లాదేశ్ ప్రజలను అర్థం చేసుకోవడంలో భారత్ దౌత్యం విఫలమైందని అభిప్రాయపడ్డారు. ప్రజా తిరుగుబాటుతో హసీనా ప్రభుత్వం కూలిపోయినా.. న్యూఢిల్లీ బిఎన్‌పితో సంప్రదింపులు జరపడంలేదని తెలిపారు. ఇప్పటికే అమెరికా, చైనా, యుకె, పాకిస్థాన్ తమను సంప్రదించాయని గుర్తుచేశారు. మైనారిటీల రక్షణ బంగ్లాదేశ్ అంతర్గత విషయమని తేల్చిచెప్పారు. హిందువులపై దాడులు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. వాటిల్లో చాలావరకు రాజకీయ ప్రేరేపితమైనవి వెల్లడించారు. యేడాదిలోగా దేశంలో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో చేసిన నేరాలు, అవినీతికి షేక్ హసీనా ఢాకాలో కచ్చితంగా విచారణను ఎదుర్కొని తీరాల్సిందేనని పేర్కొన్నారు. ఆమెకు, అవామీలీగ్ పార్టీకి అండగా నిలిస్తే.. తమ దేశంలో భారత్‌పై అభిప్రాయం దెబ్బతింటుందన్నారు. ఇప్పటికే పలుమార్లు బిఎన్‌పి హసీనా అప్పగింత డిమాండ్‌ను తెరపైకి తెచ్చింది. కొన్ని వారాల క్రితం ఆలంగిర్ డిమాండ్ చేశారు. భారత్ నుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని అప్పట్లో ఆరోపించారు. హసీనా హయాంలో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించాయి. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదులు చేశాయి. దీంతో మాజీ ప్రధాని, ఆమె అనుచరులపై పోలీసులు 31 కేసులు నమోదు చేశారు.

# హిమాచల్ వరదలకు 150 మంది మృతి

## రూ.1265 కోట్ల ఆస్తి నష్టం



**సిమ్లా, ఆగస్టు 31:** హిమాచల్‌ప్రదేశ్‌లో సంభవించిన వరదలు వర్షాలకు ఇప్పటివరకూ 150 మంది చనిపోయినట్లు తేలింది. గత జూన్ 27వ తేదీనుంచి నేటివరకూ సంభవించిన భారీ వర్షాలు వరదలకు ప్రాణనష్టంజరిగిందని చెపుతున్నారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ కేంద్రం సమాచారం ప్రకారం మొత్తం 1265 కోట్లమేర నష్టం జరిగిందని 40 రోట్లు మండిజిల్లాలోను, పది రోడ్లు కాంగ్రా, కుల్లులో తొమ్మిది,సిమ్లాలో ఐదు రోడ్లు ఉన్నావ్, సిరౌక్మర్, చంబా, లాహౌల్, స్పిటి ప్రాంతాల్లో కూడా రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని చెప్పారు. వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఐదు విద్యుత్, 19 మంచినీటిసరఫరా స్కీంలు భారీగా దెబ్బతిన్నట్లు తేలింది. స్థానిక వాతావరణశాఖ మండిలో ఆకస్మిక వరదలుంటాయని ముందే హెచ్చరించింది. సిమ్లా, మండి, సిర్మౌర్ ప్రాంతాల్లో ఈ వరదలు రావచ్చని హెచ్చరించింది. అంతేకాకుండా పసుపురంగు హెచ్చరికలు కూడా జారీ చేసింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుంద నిసెప్టెంబరు రెండువరకూ ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడించింది. నైనా దేవి ప్రాంతంలోనే 66.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సుందర్‌నగర్ 47.1 మిల్లీమీటర్లు, జుమ్మర్‌హట్టిలో 22.8, బర్థరి 16.2మిల్లీమీటర్లు, సిమ్లాలో 16 మిల్లీమీటర్లు, బిలాస్‌పూర్‌లో 15.8 మిల్లీమీటర్లు, మనాలిలో 15 మిల్లీమీటర్లు, ఉనాలో 13 మిల్లీమీటర్లు, ధర్మశాలలో 12 మిల్లీమీటర్లు, కాంగ్రలో 10.4 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. హిమాచల్ వర్షపాతం ఇప్పటివరకూ 23శాతం తక్కువ వర్షపాతమే ఉంది. 608.7 మిల్లీమీటర్లు గతంలో కురిసిన వర్షపాతం కంటే ఈసారి 608.7 మిల్లీమీటర్లుమాత్రమే కురిసింది. రెండు రోజుల క్రితం వరకూ లాహౌల్; స్పిటి జిల్లాలోని కుంకుమ్‌సేరి ప్రాంతంలో 9.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బిలాస్ పూర్‌లో 33.9 డిగ్రీలు ఉంటే కుంకుమ్‌సేరిలో అతి తక్కువ వర్షపాతం నమోదయింది.

# చైనాతో ఇతర దేశాలకు సమస్యే


## విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** పొరుగుదేశం చైనాపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలు చైనా నుంచి సమస్యలు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. వాటితో పోలిస్తే భారత్‌కు ఉన్న సమస్య ఇంకాస్త ఎక్కువని తెలిపారు. ఆంగ్ల పత్రిక ఎకనామిక్ టైమ్స్ నిర్వహించిన ఈవెంట్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. సరిహద్దు వివాదం కారణంగా చైనాతో మనకు సమస్య ఉంది. అలాగని చైనాతో మనకు మాత్రమే కాదు. ప్రపంచంలోని పలు దేశాలు తలనొప్పి ఎదుర్కొంటున్నాయి. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఆ దేశం గురించి చర్చించుకుంటూ ఉంటారు. యూరప్ వెళితే చైనా నుంచి ఎదురవుతున్న ఆర్థిక, జాతీయ భద్రత ముప్పు గురించి ప్రస్తావిస్తారు. అమెరికా



వెళ్లినా చైనా నుంచి ఎదురవుతున్న ఆర్థిక, జాతీయ భద్రత ముప్పుగురించి ప్రస్తావి స్తారు. అమెరికా వెళ్లినా ఇదే సమస్య. కాబట్టి చైనాతో భారత్‌కు మాత్రమే సమస్య అని భావించకూడద న్నారు జైశంకర్. దశాబ్దాల క్రితం ప్రపంచదేశాలు చైనా సమస్యను పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు అదే పెద్ద సమస్యగా మారింది. ప్రపంచదేశాలతో పోల్చినప్పుడు చైనాతో మనకున్న సమస్యను మరింత తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుంది. మరీ ముఖ్యంగా సరిహద్దు పంచుకుంటున్నందున భారత్‌వంటి దేశాలు పెట్టుబడుల గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ చైనా నుంచి పెట్టుబడులు ఆహ్వానించకూడదని గానీ, ఆ దేశంలో వాణిజ్య సంబంధాలు నెరపకూడదనిగానీ ప్రభుత్వం అనుకోవడం లేదని, నిశిత పరిశీలన అవసరమన్నారు. కేవలం చైనా నుంచి వచ్చే పెట్టుబడులు మాత్రమే కాదు, ఏ పెట్టుబడుల విషయంలోనైనా ఆచితూచి వ్యవహరించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు.

# నితీష్‌కుమార్ ఎన్నిక చెల్లందంటూ దాఖలైన పిటిషన్ డిస్మిస్



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జెడియు అధ్యక్షుడిగా జరిగిన ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలుచేసిన పిటిషన్‌ను ఢిల్లీహైకోర్టు డిస్మిస్ చేసింది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ జనతాదళ్ యునైటెడ్ పార్టీకి జాతీయ అధ్యక్షుడుగా నియమించడాన్ని సవాల్‌చేస్తూ పిటిషన్ దాఖలుచేసారు. నితీష్‌కుమార్ ముఖ్యమంత్రిగా ఉంటూనే పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం న్యాయసమ్మతం కాదని వాదించారు. అయితే ఈ పిటిషన్ విచారణకు స్వీకరించేందుకు ఎలాంటి ఆధారాలు లేవని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుష్పేందర్‌కుమార్ కౌరవ్ కొట్టివేస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 29ఎ ప్రకారం ఈ ఎన్నిక చెల్లదంటూ పిటిషన్‌ను దాఖలుచేసారు. ఇరుపక్షాల వాదనలు విన్నతర్వాత న్యాయమూర్తి పుష్పేంద్ర కుమార్ ఈ రిట్‌పిటిషన్ విచారణార్హం కాదని స్పష్టంచేసారు. జెడియులో ఒక వర్గం ఈ పిటిషన్ దాఖలు చేసింది. పార్టీ గుర్తులకు సంబంధించి 15వ పేరాలో జారీచేసిన ఉత్తర్వులను ఉటంకిస్తూ దాఖలయింది. 2017 నవంబరు 17వ తేదీ ఇచ్చిన ఉత్తర్వులను పరిగణనలోనికి తీసుకుని ఈ ఉత్తర్వులు జారీ చేసింది. నితీష్‌కుమార్ వర్గం భారీ మెజార్టీతో పగ్గాలు చేపట్టింది. జెడియు పార్టీకి అధికారికంగా బాణం గుర్తును ఎన్నికల సంఘం కేటాయించింది. తదనంతరం పిటిషనర్ గోవింద్ యాదవ్‌ను పార్టీనుంచి బహిష్కరించారు. ఎన్నికల గుర్తులు ఉత్తర్వ్యులను అనుసరించి ఈ ఉత్తర్వులు దాఖలుచేసారు. అలాగే నితీష్‌కుమార్ జెడియు అధ్యక్షుడిగా చేసిన ఎన్నిక చెల్లదంటూ యాదవ్‌మరో పిటిషన్ దాఖలుచేసారు. జనతాదళ్‌లో తాను కీలక నాయకుడిని అని పార్టీలో అనేక కీలకపదవుల్లోకొనసాగానని జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడుగా కూడా కొనసాగానన్నారు. జాతీయ మండలి నితీష్‌కుమార్ ఎంపికను సక్రమంగా నిర్వహించలేదని, పార్టీ రాజ్యాంగం అతిక్రమించి అంతర్గత ప్రజాస్వామ్య ప్రక్రియను కూడా ఉల్లంఘించిందని యాదవ్ వాదించారు. అయితే యాదవ్‌దాఖలుచేసిన పిటిషన్‌లో ఆయన డిమాండ్‌చేసినట్లు చెల్లదనేందుకు ఆధారాలు న్యాయమూర్తి అన్నారు.

# సాయం అందడంలేదని ఫినాయిల్ తాగిన యువకుడు

**జామ్‌నగర్, ఆగస్టు 31:** గుజరాత్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు ఉప్పొంగడంతో పలు ప్రాంతాల్లో వరదలు పోటెత్తాయి. తమ నివాసాలు నీటిలోమునిగిపోవడంతోప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తమకు తాత్కాలిక వసతి ఆహారం అందించాలని వేడుకుంటున్నా అధికారులు చర్యలు చేపట్టడంలో అలసత్వం చూపిస్తున్నారని ఒక యువకుడు తీవ్ర నిరాశకు గురయి ఫినాయిల్‌తాగి నిరసన వ్యక్తంచేసాడు. పోలీసుల వివరాలప్రకారం బాధితుడు జిల్లా అభివృద్ధి అధికారి భంభీనిఆశ్రయించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనితో అధికారులు ముంపుప్రాంతాలకు వచ్చినపుడు విపుల్ అనే యువకుడు డిడిఒపై వారికి ఫిర్యాదుచేసాడు. కనీస అవసరాలు కూడా తీర్చకపోతే అధికారులు ఉండి ఏం లాభం అంటూ ప్రశ్నించారు. తన నిరసనను తెలుపుతూ వెంట తెచ్చుకున్న ఫినాయిల్ తాగాడు. అధికారులు వెంటనే ఆతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వరదల కారణంగా చాలామంది ప్రజలు ఇళ్లలోనే చిక్కుకుపోయారని వారిని



రక్షించి తాత్కాలిక వసతికల్పించాలని ఆతడు కోరాడు. ఈ సమస్యలపై జిల్లా పంచాయతీకి పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదు. గ్రామంలో కనీస వసతులు లేకపోవడం వల్ల వర్షాకాలం వస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయాడు. జామ్‌నగర్ కలెక్టర్ భవిన్ పాండ్యా మాట్లాడుతూ గడచిన కొదినదరోజులనుంచి భారీ వర్షాలు కురుస్తున్నా యని డ్యామ్‌లు పొంగి పొర్లుతున్నాయని అన్నారు. ఆర్మీ, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు ఇప్పటికే సహాయ చర్యల్లో పాల్గొన్నాయని వరదల్లో చిక్కుకున్న దాదాపు 20 వేలమందిని రక్షించామన్నారు. వారిని సహాయ శిబిరాలకు తరలించి ఆహారం వైద్యసదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. గుజరాత్‌లో వరదలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఇళ్లపైకి చేరుకుని సాయం కోసం ఎదురు చూస్తున్న వారిని ఎన్డీఆర్‌ఎఫ్ ఎస్‌డీ ఆర్‌ఎఫ్ భారత వైమానిక దళం భారత తీర గస్తీదళాల సాయంతో రక్షిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కేంద్రం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# మేఘాలయ సరిహద్దులో బంగ్లానేత మృతదేహం

## బంగ్లా హైకమిషన్‌కు అప్పగించిన భారత్ అధికారులు



**షిల్లాంగ్, ఆగస్టు 31:** బంగ్లాదేశ్ ఆవామి లీగ్‌కు చెందిన ప్రముఖ నేత ఇషాక్ ఆలీఖాన్ పన్నా మృతదేహం మేఘాలయ సరిహద్దుల్లో లభించడంతో నాయకుడి భౌతిక కాయాన్ని బంగ్లా కమిషన్ అధికారులకు అప్పగించారు. బంగ్లాదేశ్ ఛాత్రాలీగ్‌కు ప్రధాన కార్యదర్శిగాను, ఆవామీ లీగ్‌లో కీలక సభ్యునిగాను కొనసాగారు. ఆయన మృతదేహం బంగ్లాదేశ్ హైకమిషన్‌కు అప్పగించారు. నాయకుడు మృతదేహం ఇప్పటికీ సరిహద్దుల్లోనే ఉందని, డాకీలాండ్‌పోర్టు ద్వారా ఆతని స్వగ్రామం పిరోజ్‌పూర్ జిల్లాకు తరలిస్తారని హైకమిషన్ స్పష్టంచేసింది. కేంద్రంనుంచి స్పష్టమైన ఆదేశాలు వెలువడేంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోలదని, ఈ రాజకీయ వేత్త బాడీని తమ రాష్ట్రసరిహద్దుల్లోనే గుర్తించడంతో ఇపుడుకేంద్రం ఆదేశాలతోనే అప్పగించామని మేఘాల ప్రభుత్వం చెపుతోంది. బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వం కుప్పకూలిన తర్వాత పన్నా బంగ్లాను వీడి భారత్‌కు వచ్చేసారు. అయితే భారత్‌లోకి అక్రమంగా వలస వచ్చారని, డోనా భోయి ప్రాంతంనుంచి భారత్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. భారత సరిహద్దుకు 1.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈస్ట్ జైన్‌టియా హిల్స్ జిల్లానుంచి భారత్‌లోప్రవేశించాడని తెలుస్తోంది. ఈనెల 26వ తేదీ ఆయన మృతదేహాన్ని గుర్తించారు. బంగ్లాదేశ్‌పాస్‌పోర్టు ఉండటంతో బంగ్లావాసిగా తెలిపారు. పన్నా కుటుంబానికి అత్యంత సన్నిహితుడయిన వ్యక్తికి మృతదేహం బంగ్లా హైకమిషన్ సమక్షంలో అప్పగించారు. డిప్యూటి సిఎం, హోంశాఖ మంత్రి ప్రెస్టోన్ టైన్సాంగ్ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు, బంగ్లా, భారత్ హైకమిషనర్లకు సమాచారం అందించామని కేంద్ర హోంశాఖనుంచి ఉత్తర్వులు అందగానే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పన్నానుంచి ఫోరెన్సిక్ పరీక్షలకు నమూనాలను కూడా సేకరించారు. మృతికి గల కారణాల దర్యాప్తుకోసం వీటిని విశ్లేషిస్తారని హోంమంత్రి తెలిపారు.

# వాయుసేన హెలికాప్టర్‌నుంచి తెగి కూలిపోయిన క్రిస్టల్ హెలికాప్టర్

**కేదార్‌నాథ్(ఉత్తరాఖండ్), ఆగస్టు 31:** కేదార్‌నాథ్‌లో ఇటీవల ఒక క్రిస్టల్ హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో దెబ్బతిన్నది. ఈహెలికాప్టర్‌ను తరలించేందుకు సైన్యం జోక్యం చేసుకని ఆర్మీ ఎంఐ 17 హెలికాప్టర్‌ను రప్పించారు. ఇందుకు ప్రత్యేకమైన కేబుల్స్‌తోక్రిస్టల్ హెలికాప్టర్‌ను కట్టి నేటి ఉదయం తరలించారు. కొద్దిదూరం ప్రయాణించిన వెంటనే కేదార్‌నాథ్ గచౌర్‌మధ్య భీంబాలి ప్రాంతంలో ఎంఐ17 హెలికాప్టర్‌కు అమర్చిన తీగలు తెగిపోయాయి. కొన్నివేల అడుగుల ఎత్తునుంచి క్రిస్టల్ హెలికాప్టర్ కొండపై పడిపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకూ ఎవ్వరూ గాయపడలేదని సమాచారం వస్తోంది. ఉత్తరాఖండ్‌లో భారీవర్షాల కారణంగా కేదార్‌నాథ్ యాత్రను ఆగస్టులోనిలిపివేసారు. దీనితో యాత్రీకులు వాయుమార్గంలో ఇక్కడికి వస్తున్నారు. ఈ క్రిస్టల్ హెలికాప్టర్‌ను యాత్రీ కులను తరలించేందుకు వినియోగిస్తున్నారు. మరోవైపు వర్షాల కారణంగా గౌరీకుండ్ కేదార్ నాథ్‌ల మధ్య చిక్కుకుపోయిన వేలాదిమంది యాత్రీకులను రక్షించేందుకు సైన్యం వాయుసేన చినూక్ ఎంఐ17 హెలికాప్టర్లను వినియోగిస్తున్నాయి.

## పాత్రికేయుల సమస్యలపై స్పందించండి

### మంత్రి నారా లోకేష్ కివినతి పరతం అందజేత - మంత్రినారాలోకేష్‌తో ఏపీ మీడియా ఫెడరేషన్ విశాఖ యూనిట్ సభ్యుల భేటీ

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త



గత కొంత కాలంగా అమలుకు నోచుకోని పాత్రికేయుల సమస్యలపై ఏపీ మీడియా ఫెడరేషన్ విశాఖ యూనిట్ స భ్యులు రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను శుక్ర వారం కలిసి తమ సమస్యలను విన్నవించారు రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖ నగరకు వచ్చిన మంత్రి నారాలోకేష్‌ను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసిన పాత్రికేయులు వారి సమస్యలను ఆయనకు విన్నవించారు. ఈసందర్భంగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉండిపోయిన హౌసింగ్ సైట్స్ సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని జర్నలిస్టుల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వాలనికోరుతూ మంత్రికి వినతిపత్రం అందించారు. మంత్రి నారాలోకేష్ ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో ప్రకటించారు. మెయిన్ స్ట్రీమ్ మీడియాతో సమానంగా తగిన గౌరవాన్ని పొందేలా ఆన్లైన్ వెబ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ సదుపాయం కల్పించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈవిషయంపై ఏపీ మీడియా ఫెడరేషన్ విశాఖజిల్లా అధ్యక్షులు పిఎస్ కె చక్రవర్తి మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం పాలన విధానాలపై ఏపీ మీడియా ఫెడరేషన్ సామాజిక బాధ్యతను కలిగి ఉందని ప్రజాసమస్యలపై ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, ఫెడరేషన్ ద్వారా ప్రభుత్వానికివ తమ పూర్తి సహకారం అందిస్తామని మంత్రికి తెలిపారు. అనంతరం ఏపీ మీడియా ఫెడరేషన్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ జి తిలక్ మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం తరహాలో ఏపీ రాష్ట్రంలో సైతం ఆన్ లైన్, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందించేవిధంగా కృషి చేయాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో ఏపీ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎం లత, ట్రెజరర్ జి రాజు, భాషా విజయ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెదగదిలిలో వినాయక రాత్రోత్సవం

ఆరిలోవ, ఆగస్టు 31, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పెదగదిలి లో శనివారం యంగ్ స్టార్ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయ కచవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శని వారం పందిరి రాట పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా సెప్టెంబర్ 7వ తేదీ నుంచి వినాక ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు దువ్వు సంతోష్‌కుమార్, మహాదేవ్ రాజశేఖర్, నక్కిని శివ, గొలగాని ప్రదీప్, పొట్టి జగదీష్, రాధనిప్పాని తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలోనూ ఆగని పెన్షన్ల పంపిణీ

ఆరిలోవ, ఆగస్టు 31, ప్రభాతవార్త



ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద అందించే వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లను ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సెప్టెంబర్ 1వ తేదిన ఇవ్వవల్సి ఉండగా, ఒకటో తారీకు ఆదివారం సెలవుదినం కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే సామాజిక పెన్షన్లను సచివాలయం ఉద్యోగులచే రాష్ట్రమంతటా పంపిణీ చేశారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక 12వ వార్డులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు జోరువానలోనూ ఇంటింటికి వెళ్ళి పెన్షన్లను అందజేశారు. దీంతో పెన్షన్ అందుకున్న లబ్దిదారులు కూటమి ప్రభుత్వానికి జేజేలు కొట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, గాడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బర్మా కాందిశీకులకు గృహాలు నిర్మించి ఇవ్వాలని మంత్రి లోకేష్ వినతి

జగదాంబ, ఆగస్టు 31, ప్రభాతవార్త



విశాఖ నగరంలో బర్మా కాందిశీకులకు కేటాయించిన స్థలాలను సర్వేజరిపించి ఖాళీగా మిగిలి ఉన్న స్థలాల్లో ఇప్పటి వరకూ ప్రభుత్వ పునరావాసంలో భాగంగా గృహాలు పొందకుండా ఉన్న బర్మా కాందిశీకులకు గృహాలు నిర్మించి ఇవ్వవలని విశాఖలో పర్యటను విచ్చేసిన టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారాలోకేష్‌కుబాబును రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత, కాందిశీకుల నాయకులు ఈ.ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పంజా జంక్షన్ ఆరోగ్య కేంద్రమును సందర్శన

మధురవాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మౌలాళి పంజాజంక్షన్ బురుజుపేట సచివాలయం పరిధిలో పట్టణ ఆరోగ్య కేంద్రంను సందర్శించి అక్కడ నమోదైన డెంగ్యూ బాధితులను అనుమా 40సంవత్సరాలు కలిసి మాట్లాడి వివరములు అడిగి స్టేటులోగా ఉండని తెలుసుకుని అక్కడ హెల్త్ సెక్రటరీ ఆశా కార్యకర్త మలేరియా సానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అర్బన్ సర్వేలెన్స్ ఆఫ్ మలేరియా డెంగ్యూ అడల్ట్ బిసిజి వాక్సిన్ సెషన్ స్క్రీనింగ్ లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది అందరు ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరు వేయాలని లీవ్ రిజిస్టర్ మూమెంట్ రిజిస్టర్ మెయింటెన్ చెయ్యాలని ఆదేశించారు. తదుపరి ఎఎన్ఎంస్, ఆశాకార్యకర్తలకు వ్యాధినిరోధకాలను సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సి సెక్షన్ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని ముఖ్యంగా అడల్ట్ బిసిజి వాక్సిన్ శతశాతం సాధించాలని ప్రజలు దగ్గర అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వర్షాకాలం కాబట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని స్థానిక ప్రజలకు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈసందర్భంలో డా. బి ఉమాదేవి డిపిఎం. ఎన్‌హెచ్ఎం పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు నాగభూషనం ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విదేశీ వైద్యవిద్య అవకాశాలు

విశాఖపట్నం ఆగస్టు 31, ప్రభాతవార్త



విదేశీ వైద్య విద్య అవకాశాలపై ఐఎమ్ఎస్ డైరెక్టర్ సునీత లావణ్య ఆధ్వర్యంలో శనివారం పౌరగ్రంధాలయం లో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి.భాస్కర్‌రామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో విద్యతో పాటు విదేశాలలో వైద్య విద్యనేర్చుకోవడంతో మరింత విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో ఇంటర్న్‌షిప్ చేస్తున్న వైద్యవిద్యార్ధులు ఐఎస్ ఎమ్ ద్వారా వైద్యవిద్యలో ఉత్తీర్ణులు అయిన వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు విదేశాలలో ఐఎస్ఎమ్ ద్వారా విద్య పొందిన వారి అనుభవాలు ఈ సెమినార్ లో అందరితో పంచుకున్నారు. అనంతరం ఐఎస్ఎమ్ డైరెక్టర్ సునీత్ లావణ్యమాట్లాడుతూ విద్యార్ధులు ఎటు వంటి కన్సల్టెన్సీ ఎంచుకోవాలో వైద్య విద్యలో ప్రమాణాలు, తదితర విషయాలు తెలిపారు.

## వారం రోజుల పాటు దేశ వ్యాప్తి సమ్మె సిపిఐ

విశాఖపట్నం ఆగస్టు 31, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్రప్రభుత్వాల తీరుతో అన్ని వర్గాల ప్రజలపై ధరల భారం పెరుగుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆందోళన వ్యక్తం చేసింది. పెరుగుతున్న నిత్యావస రాల ధరలతోపాటు పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి వారం రోజుల పాటు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గదపాత్రేనిస సిపిఐ విశాఖ జిల్లా సమితి అల్లిపురం కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో సామా న్యులు బతకలేని స్థితి నెలకొన్న దని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కె.రెహ్మాన్, పి.చంద్రశేఖర్, సి.ఎస్.శ్రీతేజాల, నాయకులు జెడి నాయుడు, ఎస్ నాగభూ షణం, దేముడమ్మ,పుష్పలత, జి.కాసుల రెడ్డి,సీహెచ్ కాసుబాబు,బి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నేవీ చిల్డ్రన్ స్కూల్లో మోడల్ ఐక్యరాజ్యసమితి సదస్సు

విశాఖపట్నం ఆగస్టు 31, ప్రభాతవార్త



నేవీ చిల్డ్రన్ స్కూల్ (ఎన్‌సిఎస్) ఆధ్వర్యంలో మోడల్ ఐక్యరా జసమితి సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ప్రతినిధులను కలిసి మానవ హక్కుల సంక్షోభం మానవతా విపత్తు వంటి అంశంపై చర్చ నిర్వహించారు. ఎన్‌సిఎస్ ప్రిన్సిపాల్ డా. పరుటీకుమార్ ఘన స్వాగతంతో సదస్సు ప్రారంభించా రు. రియర్ అడ్మిరల్ ఎమ్.మురళి మోహన్ రాజు. సీఎస్ఓ, హెడ్‌క్వార్టర్స్ ఈస్టర్న్ నేవల్ కమాండ్ ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ భేయా భట్టాచార్య డెలిగేట్‌లకు అంతర్జాతీయ అంశాలు అందించడంతోపాటు వుదుర్కొనే భాగస్వామ్యం ఆలోచనలు మార్చిడని ప్రోత్సహిస్తూ కీలకోపన్యాసం చేశారు.

## వైమానిక ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ

విశాఖపట్నం ఆగస్టు 31, ప్రభాతవార్త



కొండ ప్రాంతాలలో కోటి విత్తనాలను వెదజల్లడానికి వైమానిక దళం నడుంబిగించింది. భీమునిపట్నం కొండ ప్రాంతాలలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఎవ్.జి. మిషన్ ట్రస్ట్ భీమిలి వెల్ఫేర్ ట్రస్ట్, ది నస్ అండ్ విద్యా సాగర్ స్కూల్ విద్యార్థులు భీమిలి నావెల్ సహకారంతో నిర్వహించారు.

## ఫించన్లు పంపిణీ చేస్తున్న టిడిపి పార్లమెంట్ సభ్యుడు బైరెడ్డి పోతన్నరెడ్డి

జగదాంబ, ఆగస్టు 31, ప్రభాతవార్త



జీవిఎంసి పరిధిలో గల 20వ వార్డు పరిసర ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన వేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల అభివృద్ధికొసం ఇచ్చిన పెన్షన్లు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు కిడ్నీ పేషెంట్లకు, హిజ్రాలకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు 20వ వార్డు అధ్యక్షుడు, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బైరెడ్డి పోతన్నరెడ్డి, సచివాలయం సిబ్బంది పెన్షన్లు పంపిణి చేశారు.

## గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన నిందితుల అరెస్టులు

### పత్యేక బృందాలుగా జిల్లా ఎస్పీ దీపిక

అనకాపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త




జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఎం దీపిక నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి దర్యాప్తులో ఉన్న సాధారణ తీవ్రమైన ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసలు 174సీఆర్పిసీ కేసులు గంజాయి కేసులు, మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగ్‌లో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారుల నుంచి తెలుసుకోని త్వరితగతిన దర్యాప్తు చేయుటకు పలు సూచనలు చేశారు. గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులుగా ఉన్న అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాలకు సంబందించి తప్పించుకుని తిరుగుతున్న నిందితులను అరెస్టు చేయడం జరిగింది. నిందితులను మన జిల్లా పోలీసులు అరెస్టులు చేయాలన్నారు. నేషనల్ హైవే ఇతర రోడ్డుల్లో ప్రమాదాల నివారించేందుకు నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియా వారితో మాట్లాడి అక్రమ మీడియన్ లను మూయించడం స్టాపర్ బోర్డులు బ్లింకర్స్ ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ కేసులను ఇరు పార్టీలకు కౌన్సిలింగ్ చేసి స్వచ్ఛందంగా రాజీ పడేలా చూసి తద్వారా కేసులు తగ్గించాలన్నారు. పెండింగ్ కేసులలో దర్యాప్తును పూర్తి చేసి అభియోగ పత్రాలను కోర్టులో సమర్పించి యూ ఐ కేసులను తగ్గించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ ఎం దేవ ప్రసాద్, ఎస్‌బి డీఎస్పీ బి అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె వి సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి ఆర్ ఆర్ మోహన్ దిశా డీఎస్పీ ఎం ఉపేంద్ర బాబు, ఏ ఆర్ డీఎస్పీ పి నాగేశ్వరా రవు, ఇనెస్పెక్టర్లు ఎస్ లక్ష్మణమూర్తి, కె లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, గణేష్ మన్మధరావు, సంజీవరావు ఎస్సైలు నాగ కార్తీక్ రఘువర్మ జిల్లా సీఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## వాహన ఫైనాన్సింగ్‌పై యూబీఐతో టీకేయం భాగస్వామ్యం

ఆరిలోవ, ఆగస్టు 31, ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటర్ వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం, టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యమని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సంస్థ యొక్క సేల్స్ సర్వీస్ యూజ్డ్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడు ధరపై 90% వరకు ఫైనాన్సింగ్‌ను అందిచనున్నామన్నారు. అలాగే యూనియన్ వెహికల్ స్కీమ్ కింద ఏడాదికి 8.80% నుండి ప్రారంభమయ్యే ప్రస్తుత వడ్డీ రేట్లతో 84 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ సదుపాయాలను వినియోగించుకోవచ్చు అన్నారు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60 నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తామన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా టయోటా వాహనాన్ని గ్రామీణ సెమీ అర్బన్ ప్రాంతాలలో ఎక్కువ మంది కస్టమర్‌లకు చేరువ చేయడం తమ లక్ష్యమని తెలిపారు.

## కొత్త ఫార్ములాతో 'ఫియోనా'

ఆరిలోవ, ఆగస్టు 31, ప్రభాతవార్త

బంగే ఇండియా, కొత్త ఓప్రటియో ఫార్ములతో ఫియోనాను వంటచేయడానికి ఒక అత్యుత్తమ ఎంపికగా ప్రారంభించిందని సంస్థ వైస్ ప్రెసిడెంట్ వినయ్ శ్రీవాస్తవ తెలిపారు. మార్కెట్లో అందుబాటులోఉన్న ఇతన సన్ ఫ్లవర్ ఆయిల్స్‌లో వంటచేయడం ద్వారా ఆహారంలోకి చేరుకునే విటమిన్లలో పోలిస్తే, ఫియోనా ప్రత్యేకమైన కాన్సెప్ట్ ద్వారా విటమిన్లు 50శాతం అధికారికంగా మీ ఆహారానికి చేరుతాయని తెలిపారు. ఈ ఏడాది తెలంగాణ, ఆ ంధ్రప్రదేశ్ రెండు మార్కెట్లలోపోషకమైన వంట నూనెను ప్రారంభించడంతో బ్రాండ్ తన పరిధిని మరింత విస్తరించిందన్నారు. ఫియోనా రిఫైన్డ్ అయిలను ఆ ంధ్రకు తీసుకురావడం పట్ల తన హర్షం వ్యక్తం చేశారు. ప్రఖ్యాత తెలుగు నటి లావణ్య త్రిపాఠి ఫియోనాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగస్వామైనందుకు ఆనందంగా ఉందని, వంట అనేది నా కుటుంబానికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం అందించడమన్నారు.

## రెండు నూతన చానళ్లను అందుబాటులోకి తెచ్చిన సామ్‌సంగ్ టివి ప్లస్

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త

సామ్‌సంగ్ బ్రాండ్ ఉచిత యాడ్ సపోర్టెడ్ స్ట్రీమింగ్ టీవీ సర్వీస్ అయిన సామ్‌సంగ్ టివి ప్లస్ దాని పోర్ట్‌ఫోలియోలో ఆజ్ తక్ హెచ డి ది లాలాన్‌టాప్ ఫాస్ట్ ఛానెల్ లను తీసుకువచ్చినట్లు వెల్లడించింది ఈ సందర్భంగా టీవీ ప్లస్ ప్రతినిధి కునాల్ మెహతా మాట్లాడుతూ సామ్‌సంగ్ టివిప్లస్ టివి టుడే నెట్‌వర్క మద్యభాగస్వామ్యం అత్యధిక నాణ్యత గల ప్రోగ్రామింగ్‌ను అందించడానికి ప్రపంచంలో వీక్షకుల అవసరాలను తీర్చడానికి సామ్‌సంగ్ వేటిని అందుబాటులోకి తెచ్చింది. ఈ భాగస్వామ్యం తమకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది తమా వైవిధ్యమైన ఆకర్షణీయమైన కంటెంట్‌ను అత్యంత ప్రజాధరన పొందిన వినూత్నమైన స్మార్ట్ టీవీ ప్లాట్‌ఫారమ్‌లతో అనుసంధానించబడిన విస్తృత శ్రేణి టీవీ వీక్షకులు కోసం అందించడానికి అనుమతిస్తుందని తెలిపారు.

## సెప్టెంబర్ 8వరకు అమేజాన్ ఫ్రెస్ సూపర్ వేల్యూ డేస్

విశాఖపట్నం ఆగస్టు 31, ప్రభాతవార్త

సెప్టెంబర్ పండుగ సీజన్ సందర్భంగా అమేజాన్ ఫ్రెస్ సూపర్ వేల్యూడేస్ శనివారం ప్రారంభిస్తు న్నారు. తాజాపండ్లు కూరగాయాలు స్నాక్స్ పానియాలు నిత్యావసరాలు వంటి విస్తృత శ్రేణి ఎంపిక ఉత్పత్తులలో కస్టమర్లు 45శాతం వరకు తగ్గింపును, టాటా సంపన్ దావత్ రోజానా, పార్లే ఫార్చ్యూన్ ఆయిల్ వంటి బ్రాండ్స్ ఎంచుకోవచ్చు. ఇంట ముంగిట నేరుగా ఉత్పత్తులు డెలివరీ పొందవచ్చు. గొప్ప డీల్స్ ప్రైమ్ రిపీట్ కస్టమర్ల ఫ్లాట్ రూ.300క్యాస్ బాక్‌ను పండ్లు కూరగాయలపై అదనంగా రూ50క్యాష్‌బ్యాక్‌ను విస్తృత ఉత్పత్తులపై 45శాతం వరకు తగ్గింపును ఆనందించవచ్చు. మొదటి నాలుగు ఆర్డర్స్‌పై పొందవచ్చు. అమేజాన్ ఫ్రెస్‌తో షాపింగ్ సౌకర్యం, ఆదాలను అనుభవించడానికి పరిపూర్ణమైన సమయం చేస్తుంది.

## గ్రాండ్ షాప్సి మేళా పండుగ సంబరాలు ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యంత విలువైన ప్లాట్ ఫారమ్ ఫ్లిప్‌కార్డు షాపింగ్ వాతావరణాన్ని షాప్సి మేళాగా ప్రారంభిస్తూ పండుగ సంబరాలకు సన్నద్ధమవుతోంది సెప్టెంబర్ 1నుంచి 8వరకు నడిచే ఈ అమ్మకం సంప్రదాయ భారతీయ వేడుకలు సారానిన సంగ్రహించి అసమానమైన షాపింగ్ అనుభవవాన్ని అందిస్తూ షాప్సి ప్లాట్ ఫారాన్ని శక్తివంతమైన వర్చువల్ మేళాగా మారుస్తుంది నాణ్యత వైవిధ్యాలపై దృష్టి సారించిన గ్రాండ్ షాప్సి మేళా ఈసంవత్సరంలో అతిపెద్ద షాపింగ్ వేడుకలలో ఒకటిగా అవతరిస్తుందని వినియోగదారులకు పండుగ సీజన్ కోసం అవసరమైన ప్రతీ వస్తువును సరసమైన ధరలకు అందించే వీలు కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ఈసంవత్సరం షాప్సి ఫ్యాషన్ బ్యూటీ హోమ్ మొబైల్స్ లార్డ్ ఎలక్రానిక్స్ లలో 150కేటగిరీలకుతన ఆఫర్లను విస్తరిస్తోంద ఇది గత సంవత్సరపు 69కంటే రెట్టింపు అధికం పండుగ సమయంలో కుటుంబాల విభిన్న అవసరాలను తీర్చడానికి కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఉత్తమమైన విలువ శ్రేణిని అందించడానికి షాప్సి నిబద్ధతను ఈ విస్తరణ ప్రతిభింబిస్తుంది.

## మైకేల్ జాక్సన్ పాటలకు తన గాత్రంతో ఉర్రూతలూగించిన డిటిఎస్

### ఆకట్టుకున్న డిటిఎస్ రమేష్ ప్రదర్శన

జగదాంబ, ఆగస్టు 31, ప్రభాతవార్త



అంతర్జాతీయంగా సంగీత ప్రియులను ఉర్రూతలూగించిన మైకేల్ జాక్సన్ జన్మదిన వేడుకలు సందర్భంగా కళాభారతి ఆడిటోరియంలో మిమి క్రీ కళాకారుడు రమేష్ కుమార్ (డిటిఎస్ రమేష్) తన గాత్రంతో నోటి ద్వారా మైకల్ జాక్సన్ పాటలకు సంగీతాన్ని సమకూర్చారు. మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రమేష్‌కుమార్ (డిటిఎస్ రమేష్) తన నోటితో మైకేల్ జాక్సన్ పాటలకు సంగీతం అందించి విశాఖ సంగీతప్రియలను ఆశ్చర్యానికి గురిచేసారు. విశాఖపట్నంలో ఇంగ్లీష్ వెస్ట్రన్ నైట్‌గా చూపించిన ఈ కార్యక్రమంలో రమేష్‌కుమార్ 10 పాటలకు నోటితో సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా బిల్లిజీన్,త్రిల్లర్,దే డోంట్‌కేర్, గివ్ ఇన్ టు మి, మీట్ ఇట్, దర్ట్ డయాని, డేంజిరస్,జస్ట్ నవింగ్ యు, స్మూత్‌క్రిమినల్, ఎర్త్‌సాంగ్ తదితర పాటలకు డిటిఎస్ రమేస్ తన నోటి గాత్రంతో సంగీతాన్ని అందించారు. సంగీత ప్రియులు అధిక సంఖ్యలో హాజరై డిటిఎస్ రమేష్‌ను అభినందించారు. ఈకార్యక్ర మంలో నటుడు,రంగసాయి నాటక గ్రంధాలయం వ్యవస్థాపకుడు బాదంగీరుసాయి, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియే షన్ కార్యదర్శి చెన్నాతిరుమలరావు, గాయకుడు, మాజీ ఎడిసిపి మహమ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి

### ఎపిఎస్‌సిపిసిఆర్ సభ్యుడు గొండుసీతారాం

జగదాంబ, ఆగస్టు 31, ప్రభాతవార్త




రాష్ట్రంలోని 25 జిల్లాలతోపాటు విశాఖలో అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో వద్యార్థుల భవిష్యత్‌ను చిత్రంచేసే ప్రమాదకర డ్రగ్స్‌నిర్మూలనలో భాగంగా ఆదిలోనే అవగాహనా కార్యక్రమాలు చేపట్టేందు వీలుగా జాతీయ, రాష్ట్రబాలల హక్కుల కమిషన్ల ఆదేశాలు, ఎపి ప్రభుత్వ ఉత్తర్వలనుసరించి తక్షణమే 'ప్రహరీక్ల బ్'లు ఏర్పాటుచేయాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హకుకల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండుసీతారాం పేర్కొన్నారు. శనివారం ఎపిఎస్సీపిసిఆర్, జిల్లా విద్యా శాఖలు సంయుక్తంగా బాలల హక్కుల పరిరక్షణలో అన్ని యాజమాన్యాల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యా లు, ప్రిన్సిపాళ్ళ పాత్రప ఎన్ఎడి కొత్తరోడ్డు దగ్గర్లో గల సరస్వతి విద్యా విహార్ పాఠశాల ఆవరణలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఖలీషాబేగం సమన్వయకర్తగా గోపాలపట్నం మండల విద్యాశాఖాధికారి ఎ.సోమేశ్వరరావు అధ్యక్షతవహించారు. జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన ఈ సదస్సునుద్దేశించి ఎపిఎస్సీపిసిఆర్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ ఏకైక లక్ష్యసాధనలో భాగంగా పిల్లలు శత శాతం మాదకద్రవ్యాలవైపు మరలకుండా ఉండేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.గ్రీన్‌వాలీ ఫౌండేషన్ ఛైర్మెన్ ఉమారాజ్, సైకాలజిస్ట్ మంత్రి వంశీలు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా అన్ని పాఠశాలల్లోమత్తుపదార్థాలకు దూరంగా విద్యార్థులు ఉండేవిధంగా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేయవచ్చని అన్నారు.

## సెప్టెంబర్ 27న ప్రతిభాప్రహ్లాద్‌కు 'వైశాఖి జీవన సాఫల్య పురస్కారం'

జగదాంబ, ఆగస్టు 31, ప్రభాతవార్త



అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన భరతనాట్య నాట్యనిపుణురాలు ప్రతిభా ప్రహ్లాద్ ప్రతిష్టాత్మక వైశాఖీ జీవన సాఫల్యపుం స్కారం -2024కు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ నృత్యోత్సవాల నిర్వహణలో ప్రసిద్ధిచెందిన నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి (ఎన్ఎండిఎ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27,28,29 తేదీలలో జరగనున్న 16వ అఖిలభారత శాస్త్రీయ నృత్యోత్సవం 'వైశాఖీ నృత్యోత్సవ సన్నాహాలు ప్రారంభమయ్యాయి.దేశ విదేశాలకు చెందిన మెరికల్లాంటి శాస్త్రీయ నృత్య కళాకారులతో మూడు రోజులపాటు సెప్టెంబర్ 27వ తేదీ నుంచి ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు కోలాహలంగా నిర్వహించే ఈ ఉత్సవాల సందర్భంగా శిఖరాయమానమైన నాట్య నిపుణులకిచ్చే గౌరవం 'వైశాఖి జీవన సాపల్య పురస్కారం'. ఉత్సవాల తొలిరోజు సుప్రసిద్ధ భరతనాట్య, కూచిపూడి నాట్యకారిణి రచయిత్రి, బహుముఖ ప్రతిభాశాలి పద్మశ్రీ అవార్డుగ్రహీత 'ప్రతిభా ప్రహ్లాద్'ను జీవన సాఫల్య పురస్కారానికి తమ నిపుణుల కమిటిఎంపిక చేసినట్టు ఎన్ఎండిఎ వ్యవస్థాపకుడు,వైశాఖి నృత్యోత్సవాల సంచాలకులు బత్తిన విక్రమ్‌గౌడ్ తెలిపారు.

## ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ఆగస్ట 31న పెన్షన్లు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఈ సం దర్భంగా ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ భారీ వర్షంలోనూ పాల్గొన్నారు. కొనసాగుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ అవ్వా తాతలు ఒంటరి మహిళలు దివ్యాంగులు ఇబ్బంది పడకుండా చంద్రబాబు ఆదేశాలతో నేరుగా లబ్దిదారుల ఇంటి వద్దే ఇంటి వద్దే జరగుతున్న పెన్షన్ల పంపిణీ రేపు సెలవు కావడంతో లబ్దిదారులు ఇబ్బంది పడకుండా ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీకి ఆదేశాలు ఇచ్చిన చంరదబాబు ఈకార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షు డు పెంటకోట విజయ్ మునగపాక గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటకోట శ్రీరామ్ మూర్తి ఆడారి పృథ్వీ రంగాల అనిల్, బీల్ లక్ష్మణరావు రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పం పిణీ కార్యక్రమం ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునుగపాక పేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రా కార్యనిర్వాహక కార్యదర్శి సాయి కృష్ణ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎక్స్ గౌరవ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరిశెట్టి శ్రీనివాస్ మునగపాకపేట మాజీ సర్పంచ్ సూరి శెట్టి రాము మునగపాక పేట గ్రామ పార్టీ అధ్యక్షులు బివి నాయుడు ఈ పెన్షన్లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎసెన్సీయా ప్రమాదంలో - మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త

ఇటీవల అచ్చుతాపురం మండలం ఏపీసెజ్ నందు గల ఎసెన్సియా కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఏపీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 5లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం శనివారం ఎమ్మెల్సీ బొత్స సత్యనా రాయణ మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్ ఎలమంచిలి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు యు వి రమ ణమూర్తి రాజు చోడవరం మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసా ద్ చేతులమీదుగా చనిపోయిన అచ్చుతాపురం మండలం మోటూరుపాలెం గ్రామస్థుడు పూడి మోహన్ వసెట్టి పాలెం గ్రామస్థుడు చిన్నారావ్ రాంబిల్లి మండలం మూలజంప గ్రామస్తుడు సన్యాసినాయుడు కుటుంబ సభ్యుల కు ఐదు లక్షల రూపాయల చెక్కులను అందజేసి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటామని వారికి భరోసా ఇవ్వడం అయినది అచ్చుతాపురం రాంబిల్లి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్ పెంపుతో పాటు ఒకటవ తేదీనే పంపిణీ

గొలుగొండ, ఆగస్టు 31, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పింఛను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గొలుగొండ మండలం చీడిగుమ్మల పంచాయితీలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల వేల ఇచ్చిన హామీ ప్రకారం ఒకటవ తారీఖునే పింఛన్‌ను లబ్ధిదారులకు అందిస్తున్నారని అన్నారు అలాగే అన్ని కార్యక్రమాలు కూడా అమలు జరుగుతాయని ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని తూ.చా తప్పకుండా పాటిస్తామని స్పీకర్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి ప్రారంభవుతాయని తెలిపారు. సెప్టెంబర్ 2వ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అన్ని గ్రామ పంచాయి తీల్లో పూర్తిస్థాయి పారిశుద్ధ్యం నిర్వహించాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారన్నారు. అధికారులు అందుకు అనుకూ లంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈసందర్భంగా స్పీకర్ అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు చీడి గుమ్మల గ్రామ పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి గోవిందా, మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి సత్యనారాయణ, కొత్త యల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు గ్రామ పార్టీ నాయకులు అధికారులు, సచివాలయం సిబ్బంది పింఛను దారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం పరిధిలోగల 29వవార్డు లో ఆమెరికన్ హాస్పిటల్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఒకరోజు ముందే కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమం తోపాటు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం కి డిప్యూటీ సీఎం ప్రజలుహృదయాలలో నిలిపోయారని అన్నారు. అనంతరం 29వ వార్డు టీడీపీ అధ్యక్షులు గణేష్ జన్మదినం సందర్భంగా శాలువా వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ ప్రభుత్వ సిబ్బంది కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత మ్మకంగాఅము చేస్తోన్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ భాగస్వామ్యమయ్యారు. ఒక్కరోజు ముందుగానే చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం తాడిచెట్లపాలెం వద్ద పలువురు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పింఛన్లు మొత్తాన్ని అందజేశారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో మొదలైన పింఛన్ల పంపిణీ క్రతువు గురించి అడిగి తెలుసుకున్న ఆయన ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఈసందర్భండా డీఆర్డిఏ, యూసీడీ పీడీలను ఆదేశించారు. తాడిచెట్లపాలెం వద్ద జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు డీఆర్డిఏ పీడీ శోభారాణి యూసీడీ పీడీ ఫణిరాం సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీమహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో సతీసమేతంగా మాజీ మంత్రి

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త

శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో దర్శనానికి మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు దంపతులకు ఆలయ అధికారులు ఘణమైన స్వాగతం పలికారు. మహారాష్ట్ర కోలాపూర్‌లో అత్యంత దైవక్షేత్రం అయిన శ్రీ మహాలక్ష్మీ దేవి ఆలయంలో సతీసమేతంగా మహాలక్ష్మీ అమ్మవారిఇ దర్శించుకుని అనంతరం వేద పండితులు మంత్రో చ్చారణ మధ్యలో భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని తల్లి మెండైన ఆశీర్వాదాలు తీసుకున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అనంతరం ఆలయ అధికారులు ఆయనకు అమ్మవారి ప్రసాదం అందజేశారు.

## ఆర్థిక క్రమశిక్షణ దిశగా రాష్ట్రం

భీమిలి, ఆగస్టు 31, ప్రభాతవార్త

ఎన్నికల హామీలను నూరు శాతం అమలు చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. ఎండాడలో శనివారం పెన్షన్ల పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1వ తేదీ సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు ఇచ్చే సత్సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. గడిచిన రెండున్నర నెలల్లో ఆర్థిక క్రమశిక్షణ దిశగా పయనిస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాలను సమయానికి అందజేయం సహా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని వివరించారు. వైసీపీ ప్రభుత్వం హాయంలో వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతోపాటు రూ.13లక్షలు కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పై మండిపడ్డారు.

**విద్యా కమిటీ లకోఆర్డినేషన్ గ్రూపునకు లోకేష్ అభినందన :**

విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా మంత్రి నారా లోకేష్ సుదీర్ఘ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని గంటా చెప్పారు.భీమిలిలోని చంద్రపాలెం కస్తూరిభా స్కూళ్ల అభివృద్ధికి ఆదేశించారు. వాట్సాప్ కోఆర్డినేషన్ గ్రూపు ఆలోచనను లోకేష్ ప్రత్యేకగా అభినందించారని పేర్కొన్నారు. స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎండాడలో రైతు బజార్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వం స్థలాలను గంటా పరిశీలించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పెంచకర్ల సందీప్ చిక్కాల విజయ్ బాబు, శాఖారి శ్రీనివాస్, గోపీ,కార్పరేటర్ లోడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**

గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020. ఆంధ్రప్రదేశ్

**ఓ.ఎ.నెం.1128/2023**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME, విశాఖపట్నం

మరియు

మెస్సర్స్ కల్పతరు అసోసియేట్స్ & వేరొకరు

టు,

**1.** మెస్సర్స్ కల్పతరు అసోసియేట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు : కుమారి నేహా సేథియా, డి.నెం.28-11-37, షాప్ నెం.1 & 2, గ్రౌండ్ ఫ్లోర్, సూర్యాబాగ్, విశాఖపట్నం - 530020. వేరొక చిరునామా: మెస్సర్స్ కల్పతరు అసోసియేట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు : కుమారి నేహా సేథియా, ఫ్లాట్ నెం.101, మొదటి ఫ్లోర్, పార్మర్ ఎన్‌క్లేవ్ బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం - 530003.

**2.** కుమారి నేహా సేథియా, భర్త : సందీప్ కుమార్ సేథియా, మెస్సర్స్ కల్పతరు అసోసియేట్స్ యొక్క యజమానురాలు, ఫ్లాట్ నెం.302, 4వ అంతస్తు, సీవే హోమ్స్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం. వేరొక చిరునామా: కుమారి నేహా సేథియా, భర్త : సందీప్ కుమార్ సేథియా, మెస్సర్స్ కల్పతరు అసోసియేట్స్ యొక్క యజమానురాలు, డి.నెం.7-24-10, ఫ్లాట్ నెం.29, మయూరి బీచ్ అపార్ట్‌మెంట్, కిర్లంపూడి లే అవుట్, విశాఖపట్నం - 530017.

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకి సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున **ఓ.ఎ.నెం.1128/2023, తేది.05.09.2024న** జాబితా (లిస్టెడ్) చేయటమైనది.

రుణం **రూ.21,44,720.00/-** వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు దాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయటమైనది. చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.

2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.

ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.


3) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయు వీలులేదు.

4) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ **తేది.05.09.2024న ఉదయం 10.30 గంటలకు** ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

**(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 02 జూలై, 2024న ఇవ్వడమైనది)**

సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు





సూపరింటెండెంటింగ్ ఆఫ్‌పోలీస్ (ఎన్‌సి)గా పదోన్నతి పొందిన కింజరాపు వెంకటరామకృష్ణ ప్రసాద్ శనివారం ఉదయం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం విశాఖపట్నంలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

# అంగరంగ వైభవంగా స్వామి వారి నిత్య కళ్యాణం

సింహాచలం, ఆగస్టు 31, ప్రభాతవార్త

దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహా లక్ష్మీనరసింహస్వామి వారి నిత్యం కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అర్జీత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందురాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అదిష్టింప చేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తులు గోత్రనామాలతో సం కల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వేక్షేనారాధన పుణ్యా హావచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ నూతన యజ్ఞోపవీత సమర్పణ జీలకర్ర బెల్లం మాంగళ్యధారణ తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదశీర్వచనాలు శేషవస్త్రాలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



# పింఛన్ పెంపుతోపాటు ఒకటవ తేదీనే పంపిణీ

## చీడిగుమ్మల్లో పింఛన్ పంపిణీలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న





6లో

## అనారోగ్యానికి గురైన వారికి

# మెరుగైన చికిత్సకు తరలించిన శ్రావణ్ షిప్పింగ్

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త

శ్రావణ్ షిప్పింగ్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కంపెనీ యాజమాన్యం చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం సాయంత్రం పనులు నిర్వహిస్తున్న జగదీష్ అనే కాంట్రాక్టర్ ద్వారా 5గురు కార్మికులతో కూడిన హమాలి గ్యాంగ్ కంటైనర్ నుండి ట్రక్కులో లోడ్ చేస్తున్నప్పుడు ముగ్గురు పురుషులు, 2మహిళలు, వర్షం కారణంగా అక్కడ ఉన్నటువంటి రసాయనాల వాసనకు అనారోగ్యానికి గురికావడంతో జగదీష్ కాంట్రాక్టర్ వారిని గాజువాక సింహగిరి ఆసుపత్రికి చికిత్స కోసం పంపారు. అనంతరం విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మెరుగైన చికిత్సకోసం శ్రావణ్ షిప్పింగ్ యాజమాన్యం వారు కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళి వారి వైద్యసేవలు చూసుకున్నారు. ఈ రసాయనం పేరు అసిటానిలైడ్ అనేది అధికారికంగా జ్వరాన్ని తగ్గించదానికి అనాల్జెసిక్, అన్లిప్యాటిక్గా తయారుచేయడానికి ఉపయోగించే రసాయనం అని, అసిటానిలైడ్ షాంఘై చైనా నుండి విర్‌కవ్ లేబొరేటరీస్ లిమిటెడ్ ఇండియా ద్వారా కంటైనర్ పరిమాణంలో 520 సంచుల కంటైనర్లో దిగుమతి చేయనున్నారు, ఎసిటానిలైడ్ ప్రమాదకర రసాయనం కాదు. ఇది కెలైన్ ఔషధాల తయారీలో ఉపయోగిం చబడుతుంది, వర్షపు నీరు మొదలైన వాటితో చర్య తీసుకోదని తెలిపారు. దీనిలో భాగంగా అనారోగ్యానికి గురైన వారిలో పోతల కుమారి 41 వయస్సు, వారిలో గోతిరెడ్డి దేముడునాయుడు వయసు (55), గుణుపూరు రాము వయసు 48, బొబ్బిలి లక్ష్మి వయసు 43, గంగిరెడ్డి లత వయసు 37గా తెలిపారు.







## పింఛన్ల పంపిణీలో

# భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్



6లో

# ఆర్థిక క్రమశిక్షణ దిశగా రాష్ట్రం

## 1వ తేదీనే పెన్షన్లు, ఉద్యోగులకు జీతాలు : భీమిలి ఎమ్మెల్యే గంటా



6లో

# జిల్లాలో తుఫాన్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



8లో

# ఇండియన్ బ్యాంక్ సర్ఫాసీ అసెట్స్ ఫెయిర్







విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త

ఇండియన్ బ్యాంక్ జోనల్ కార్యాలయం సర్ఫాసీ చట్టం పరిదిలో అసెట్స్ ఫెయిర్ 2024ను స్థానిక ద్వారకానగర్ పౌరగ్రంధాలయం నందు శనివారం నుంచి రెండు రోజులు పాటు నిర్వహింస్తున్నారు. ఈ ఆస్తులు ప్రదర్శన కార్యక్రమాన్ని ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ అవధేష్ కుమార్ పుర్బే ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెట్స్ ఫెయిర్ నందు విశాఖపట్నం రాజమండ్రి రెండు జోనులకు సంబందించిన ఎన్‌పిఏ పరిధిలోని ఆస్తులుకు సంబంధించినవి ఫెయిర్‌లో ఉంచినట్లు చెప్పారు. ఆస్తులలో నివేశన ప్లాట్‌స స్థలాలు గృహాలు పారిశ్రామిక, వాణిజ్య ఆస్తులు సుమారు 100పైగా ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి వున్నవారు వీటి వివరాల కోసం సమీపంలోని ఇండియన్ బ్యాంక్‌ను సంప్రదించవలసిదిగా కోరారు. పైన చెప్పిన ఆస్తులు అన్ని కూడా ఆక్టోబర్‌లో విక్రయించుటకు సిద్ధంగా ఉన్నట్లు రికవరీ చాఫ్ మేనేజర్ అజీమద్దీన్ అమ్మద్ ఇర్ఫాన్ తెలిపారు. అసెట్స్ ఫెయిర్ నందు ఇండియన్ బ్యాంక్ అన్ని శాఖల సిబ్బంది వివిద వర్గాలకు చెందిన ప్రజలు ఖాతాదారులు పాల్గొనడం జరిగింది. ఈ ఫెయిర్ సెప్టెంబర్ 1వ తేదీన కూడా కొనసాగుతుంది అన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్-కూటమి అభ్యర్థులతోపాటు టీడీపీ ఇన్చార్జి సుధాకర్



6లో

## ఎసెన్సియా ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు


# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సహాయం



6లో

# ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ

## పాల్గొన్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయికృష్ణ



6లో

## శ్రీమహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో

# సతీసమేతంగా మాజీ మంత్రి



6లో

## సత్య కళాశాల ఎన్‌సిసి కే డేట్స్ ఆర్మీ అటాచ్మెంట్ క్యాంప్



మాధవధార, ఆగస్టు, 31, ప్రభాతవార్త

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న ముగ్గురు ఎన్ సి సి కేడేట్స్ తేది 19 నుంచి 28 వ తేదీ ఆగస్టు 2024 వరకు జరిగిన ఆర్మీ అటాచ్మెంట్ క్యాంప్ లో పాల్గొన్నారు. ఈ క్యాంప్ 61 ఆట్లరీ రెజిమెంట్, భువనపల్లి, సికింద్రబాద్ లో ఎన్ సి సి డైరెక్టరేట్ ఆంధ్ర మరియు తెలంగాణ ఆధ్వర్యం లో జరిగింది. పాల్గొన్న విద్యార్థుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. 1.మిస్టర్. ఈ. భాస్కర్ , జే యు ఓ ర్యాంక్, 2.మిస్టర్. ఆర్. చరణ్ తేజ, సి పి ఎల్ ర్యాంక్, 3.మిస్టర్. జి. కార్తీక్, సి పి ఎల్ ర్యాంక్ ఈ క్యాంప్ లో విద్యార్థులకు ఆర్మీ ఆయుధాలను, ట్యాంకర్లు మొదలయిన వాటిని చూపించి వాటి ఉపయోగాలను తెలియజేసారు. వి కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి మరియు ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీ బి సూరపు నాయుడు విద్యార్థులను అభినందించారు.

## ఒక్కరోజు ముందుగా పెన్షన్ల పంపిణీ



మాధవధార, ఆగస్టు, 31, ప్రభాతవార్త

ఒక్కరోజు ముందుగానే సామాజిక పంపిణీ చేయడం ద్వారా ఇవాళ పండుగ వాతావరణం నెలకొందని 51వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల కీర్తి అన్నారు.ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు ఆదేశాలు మేరకు 51వ వార్డులో లబ్ధిదారులు ఇంటింటికీ కూటమి నేతలతో కలిసి సనపల కీర్తి జోరు వానను సైతం లెక్కచేయకుండా పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తమ్మినేని లోహితా రావు,గుడివాడ అప్పారావు,తమ్మినేని దిలీప్,దవల కుమారి,పేడాడ లలిత కుమారి,బొడ్డేపల్లి లలిత,తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారుజామున పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



అనకాపల్లి, ఆగస్టు, 31, ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద జిల్లాలో అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, బాటజంగాల పాలెం సచివాలయ పరిధిలోగల కందూరి దేవుడమ్మ కి వితంతు పెన్షన్ రూ.4,000/- ను, పొన్న గంగరాజి కు వితంతు పెన్షన్ రూ.4,000/ శనివారం ఉదయం 6-00 గంటలకే జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ స్వయంగా పంపిణీ చేశారు. అదేవిధంగా నకిరిబోయిన హేమంత్ కుమార్ నకు వికలాంగుల పెన్షన్ కింద రూ.6,000/-లను, పొన్నా సత్యనారాయణకు వికలాంగుల పెన్షన్ కింద రూ.6,000/-లను, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచిదేవి, ఎంపీడీవో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో తుఫాన్ కమాండ్ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, ఆగస్టు, 31, ప్రభాతవార్త

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల దృశ్య జిల్లాలో కమెండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రెవిన్యూ డివిజనల్ అధికారి, అనకాపల్లి, నర్సీపట్నం కార్యాలయాలలో కూడా కమెండ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ కార్యాలయం కమెండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08924-226599 , 08924-222888. రెవెన్యూ డివిజనల్ అధికారి, అనకాపల్లి కార్యాలయం కమెండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9491998293. రెవెన్యూ డివిజనల్ అధికారి, నర్సీపట్నం కార్యాలయం కమెండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7075356563. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చరల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి సన్నిధిలో సతీసమేతంగా మాజీ మంత్రి



భీమునిపట్నం ఆగస్టు, 31, ప్రభాతవార్త

మహారాష్ట్ర కోలాపూర్ లో అత్యంత దైవక్షేత్రం అయిన శ్రీ మహాలక్ష్మీ దేవి అమ్మవారిని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఘనమైన స్వాగతం పలికారు అధికారులు మంత్రికి అమ్మవారి ప్రసాదం అందజేసారు

## ధైర్యంగా ఉండండి.. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 31, ప్రభాతవార్త

దుంబ్రిగుడ మండలం జామిగూడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అశ్వస్థతకు గురై అరకు వేలి ఏరియా ఆసుపత్రి చికిత్స పొందుతున్న విద్యార్థులను మాజీ మంత్రి,టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఒక్కొక్కరి దగ్గరికి వెళ్ళి పరామర్శించారు.ఆయన వెంటఅరకు అసంబ్లీ ఇంచార్జి సివేరి దొన్ను దొర, మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు, శెట్టి బాబు రావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, అరకు వేలి సర్పంచ్ పేటెలి దాసుబాబు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు మాజీ జడ్పీటీసీ సుబ్బారావు, ఎంపీటీసీ సాయిరాం మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, టీడీపీ నాయకులు తేడాబారికి ఆనంద్, స్వామి, గెన్ను,చందు,రమేష్, సునీల్, సింహద్రి,మహిళా నాయకులు సూర్యకాంతం, సత్యవతి, కళావతి, ద్రౌపతి తదితరులు కూటమి నాయకులు ఉన్నారు.

## అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన కోరాడ నీలిమ



భీమునిపట్నం ఆగస్టు, 31, ప్రభాతవార్త

అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు సెలెక్ట్ అయి నేపాల్ దేశానికి వెళ్తున్న భీమునిపట్నం నియోజకవర్గం టి.నగరపాలెం పంచాయతీ గొల్లలపాలెము గ్రామం కోరాడ నీలిమ S/O నాగరాజు కు శనివారం తక్షణ సాయం కింద రూ.5 వేలు అందజేశారు. ప్రభుత్వం తరపున తోడ్పాటు అందిస్తామని మంత్రి నారా లోకేష్, విశాఖపట్నం ఎంపీ భరత్‌నీ, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు హామీ ఇచ్చారు.

## విద్యార్థులందరూ కోలుకుంటున్నారు.. : జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్





అరకులోయ, దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 31, ప్రభాతవార్త

కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులు అందరూ కోలుకున్నారని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ .దినేష్ కుమార్ స్పష్టం చేశారు. దుంబ్రిగూడ మండలం జామి గూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం రాత్రి గుడ్డు కూరతో ఆహారం తిన్న 61 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను శనివారం ఉదయం పరామర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యమందిస్తున్నామని, ఒక విద్యార్థి మలేరియాతో బాధపడుతున్నట్టు గుర్తించి ప్రత్యేకంగా వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలలో పారిశుధ్యం మెరుగుపడాల్సిన అవసరముందన్నారు. రెండు మూడు గంటలు అబ్జర్వేషన్ లో ఉంచి విద్యార్థులను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తామని చెప్పారు. గుడ్లు ఎక్కడెక్కడ సరఫరా చేశారో గుర్తించి వాటి స్థానంలో నాణ్యమైన గుడ్లు సరఫరా చేయడానికి చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. పాఠశాల సిబ్బందిని మారుస్తామని పేర్కొన్నారు. ప్రతిరోజు ఆశ్రమం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మెనూను ఫోటో తీసి ఐ టి డి ఏ పివొలకు పంపించాలని ఆదేశించామని అన్నారు. జిల్లాలోని మూడు ఐటీడీఏ లలో ఐ టి డి ఏ పి ఓ లు ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలిస్తారని చెప్పారు. విద్యార్థులకు అందించిన ఆహార పదార్థాలను పరీక్షలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా , ఆసుపత్రి వైద్యాధికారులు సూపరెంటెంట్ డాక్టర్ రాము, డాక్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.

## నీటి ముంపునకు గురైన ఉద్యాన పంట రైతులకు సూచనలు



ఆనందపురం, ఆగస్టు, 31, ప్రభాతవార్త

వర్షాలు విరివిగా కురుస్తుండడంతో నీటి ముంపు నుంచి ఉద్యాన పంటలను రక్షించు కోవడానికి రైతులకు అధికారులు పలు సూచనలు చేశారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె.సత్యనారాయణ రెడ్డి అతని సిబ్బంది శనివారం ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వేములవలస రైతు సేవా కేంద్రం వ్యవసాయాధికారి గౌస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో రోగికి పింఛన్లు అందజేత



ఆనందపురం, ఆగస్టు, 31, ప్రభాతవార్త

ఆనందపురం మండలం కుసులవాడ పంచాయితికి చెందిన పింఛను దారుడు ఆస్పత్రిలో ఉండగా అధికారులు అక్కడకు వెళ్లి ఫించన్ అందజేశారు. చిన్నయ్య పాలెం గ్రామానికి చెందిన మారిక ప్రహ్లాదరావు అనే వృద్ధుడు అనారోగ్యానికి గురై తగరపువలస ఎన్ ఆర్ ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు కార్యదర్శి జీవనలత ఆస్పత్రికి వెళ్లి ఫించన్ మొత్తాన్ని అందజేశారు.

## పింఛన్లను పంపిణీ చేసిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, ఆగస్టు, 31, ప్రభాతవార్త

జివిఎంసి 4వ జోన్ 28వ వార్డు పరిధిలోని పితాని దెబ్బ, బంగారమ్మ దేవాలయం సమీపంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కిడ్నీ వ్యాధి గ్రస్తులకు తదితర అర్హులైన వారికి జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఎన్.టి.ఆర్ భరోసా సామాజిక పింఛన్లను శనివారం స్వయంగా పంపిణీ చేసారు. పితాని దిబ్బ ప్రాంతంలోని వితంతువులైన షేక్ మదీనా బీబీ, షేక్ రుకియా, సిహెచ్ ఉమాదేవి లకు, మానసిక వికలాంగురాలైన కె.శ్రావణి కుమారి కి కమిషనర్ స్వయంగా పింఛలను పంపిణీ చేశారు.ఈ పింఛను పంపిణీ కార్యక్రమంలో 4వ జోనల్ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, ఏపీడి పుణ్యవతి, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ప్రసాద్, టిపిఓ వినియప్రసాద్, పలువురు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ఒక రోజు ముందే పింఛన్లు.. మహోత్తర కార్యక్రమం : ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



రాజవొమ్మంగి ఆగస్టు, 31, ప్రభాతవార్త

పింఛను లబ్ధిదారులకు ఒకరోజు ముందే సొమ్ములను అందించడం మహోత్తర కార్యక్రమమని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండలం కింద్ర పంచాయితీ అనంతగిరి గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు యం. విజయ్ భాస్కర్, పంచాయతీ సెక్రటరీ , సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏకలవ్య, గురుకుల పాఠశాలలో మేజిస్ట్రేట్ తనిఖీలు



రాజవొమ్మంగి ఆగస్టు, 31, ప్రభాతవార్త

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో రాజమండ్రి 6 వ మేజిస్ట్రేట్ %E% రెడ్డి ప్రసన్న శనివారం రాజవొమ్మంగిలో ఏకలవ్య మోడల్ స్కూల్, గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలను తనిఖీలను నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ వెంకయ్య, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ల పండుగలో పాల్గొన్న నాగ జగదీష్



అనకాపల్లి, ఆగస్టు, 31, ప్రభాతవార్త

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జోరుగా పెన్షన్ల పంపిణీ చేశారని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' ఒక రోజు ముందుగానే అంటే ఈ నెల 31నే కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తోందని, వేకువజాము నుంచే జిల్లావ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ ప్రారంభమైందని మొత్తం 64,61,485 పెన్షన్ లబ్దిదారులకు రూ. 2729.86 కోట్లను కూటమి సర్కార్ పంపిణీ చేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సత్యనారాయణ, బొడ్డేడ మురళి, రేబాక ఈశ్వర అప్పారావు, శ్రీకాకుళం గణపతి, రేబాక లోవరాజు, చింతపల్లి కృష్ణ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంఘటనపై విచారణ కమిటీ నియామకం

### విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం - ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్

అరకులోయ, ఆగస్టు, 31, ప్రభాతవార్త





అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ పేర్కొన్నారు. అవసరమైతే విశాఖపట్నం తరలించి మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శనివారం ఉదయం దుంబ్రిగూడ మండలం జాము గుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను, అరకులోయ ఏరియా ఆసుపత్రిని శనివారం సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు వెంటనే స్పందించి నాణ్యమైన వైద్యాన్ని అందించారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్ ను మరమ్మత్తులు చేయాలని ఉపసంచాలకులను ఆదేశించారు.

**విచారణ కమిటీ ఏర్పాటు :** జాముగూడ ఆశ్రమం పాఠశాలలో జరిగిన సంఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఐ కొండలరావు నేతృత్వంలో, ఎంపీడీవో, తహసిల్దార్, సహాయ గిరిజన సంక్షేమ అధికారితో కమిటీని నియమించామని కమిటీ నివేదిక ఆధారంగా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతవారం జాముగుడ హెచ్ఎం కు షోకాజ్ నోటీస్ జారీ చేశామని చెప్పారు. పాఠశాలలో పారిశుధ్యం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా, అరకు ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాము , దుంబ్రిగూడ ఎంపీడీవో ఉషారాణి, దుంబ్రిగూడ వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, కిలో గుడ వైద్యాధికారి డాక్టర్ నజీబుల్లా, ఏ టి డబ్ల్యూ ఓ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లితండ్రుల ఆందోళన

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 31, ప్రభాతవార్త

జాంగుడ విద్యార్థులకు నాసిరకమైన భోజనాన్ని పెట్టి ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థుల అస్వస్థతకు గురవ్వడానికి కారణమైన కారణమైన బాధ్యత ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని శనివారం ఆ పాఠశాల వద్ద గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లితండ్రులు బైఠాయించి ధర్నా చేసి ఆందోళన చేపట్టారు. బాధిత ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకొని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతూ, సురక్షితమైన తాగునీటి సౌకర్యం కల్పించి, సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి బాలదేవ్ మాట్లాడుతూ పాఠశాలలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఏర్పడుతున్నాయి అన్నారు. తక్షణమే పాఠశాలలో మరమ్మతు గురైన ఆర్వో ప్లాంట్ కు మరమ్మత్తు చేసి సురక్షితమైన తాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించి, విద్యార్థులకు సరిపడే విధంగా వర్కర్లను కూడా నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిడి కొండలరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు,గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి సూర్యనారాయణ, పి సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు పి సురేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

### ఆందోళనతో పాఠశాలకు తరలివచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు

జాంగుడ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన సంఘటనను తెలుసుకొన్న ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలకు ఏమైందోనని హుటాహుటిన శనివారం ఉదయం నుంచి పరుగులు పెడుతూ ఆ పాఠశాలకు తరలి రావడంతో ఆ పాఠశాల అంతా విద్యార్థుల తల్లిదండ్రులతో మారుమోగిపోయింది. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాల నుంచి వారి స్వగ్రామలకు తీసుకుపోతుంటే అధికారులు వారికి భరోసానిస్తూ ఉంచడానికి ప్రయత్నించారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, ఆగస్టు, 31, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని పలు గ్రామాలకు అదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జోన్ -3 ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు చెప్పారు. 33/11 కేవీ పరదేశీపాలెం సబ్ స్టేషన్, 11 కేవీ బోయపాలెం ఇండస్ట్రియల్, 11 కేవి కే.కే.పాలెం, 11 కేవి పరదేశిపాలెం సబ్ స్టేషన్ లో లైన్లలో మరమ్మతు పనులు చేయు నిమిత్తం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని చెప్పారు. ఆ కారణంగా బోయపాలెం,గంబీరం, కొత్త కల్లివానిపాలెం, తదితర ప్రాంతాలకు గృహ, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ అంతరాయము కలుగుతుందని పోలాకి శ్రీనివాసరావు చెప్పారు.

## పింఛన్లు పంపిణీ



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 31, ప్రభాతవార్త

మండలంలోని 16 గ్రామ సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1న పంచవలసిన పింఛన్లు ఆదివారం కావడంతో పింఛన్లను గ్రామ సచివాల ఉద్యోగుల ద్వారా శనివారం ఆయా గ్రామాల్లో పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. మండల వ్యాప్తంగా సుమారు 90% అవ్వ తాతలకు పింఛన్లను గ్రామ సచివాల ఉద్యోగులు అందజేశారు. ఈ సందర్భంగా సోవ్వా పంచాయతీ కమల బంధ, సాగిరివలస గ్రామాల్లో గ్రామ వార్డు నెంబర్ మత్తు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ బలరాం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గోపాలకృష్ణ, సిబ్బంది సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాట మీద నిలబడే సీఎం మన చంద్రబాబు: కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, ఆగస్టు, 31, ప్రభాతవార్త

ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి,అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి పింఛన్ పంపిణీ చేసి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. గాట ఇచ్చాడంటే మాట నిలబడే ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,సంతరి సర్పంచ్ పాడి అప్పలనాయుడు,మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం,దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ,పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి గ్రామసభలు : పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్




దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 31, ప్రభాతవార్త

సమస్యలు పరిష్కారానికి గ్రామ సభలు ఎంతో ఉపయోగపడుతుందని పాడేరు ఐటిడిపిఓ అభిషేక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలు సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామసభ తీర్మానం పరిశీలించారు. పోతంగి పంచాయితీ అమలాగూడ గ్రామానికి బ్రిడ్జి నిర్మాణానికి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషారాణి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు,అధికారులు, పాల్గొన్నారు

## పింఛన్లు తొలగింపుపై ఎంపీడీవోకు ఫిర్యాదు

### పాకలపాడు లో 22 వికలాంగు ఫంక్షన్లను తొలగింపు



గొలుగొండ ఆగస్టు, 31, ప్రభాతవార్త

మండలంలో పాటలు పంచాయతీలో 22 వికలాంగు పింఛన్లు తొలగించడం పై ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు వైసీపీ నాయకులు చేశారు. గ్రామంలో 22 మంది అనర్హతగా పింఛన్లు పొందుతున్నారు అంటూ అందిన ఫిర్యాదు పై సెప్టెంబర్ నెల అందించే పింఛన్ ను నిలిపివేశారని మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు లెక్కలు సత్యనారాయణ అన్నారు. పింఛన్లను తక్షణం పునరుద్ధరించి పెంచిన దారులకు అందించాలని డిమాండ్ చేశారు. అయితే జిల్లా కలెక్టర్ ఈ పింఛన్లపై విచారణ వేయించి, జిల్లా ఆస్పత్రిలో పొందిన వికలాంగురు పత్రాలు పరిశీలన చేయించారని లబ్ధిదారులు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జులై 1న పెంచిన 7000 పింఛన్, ఆగస్టు 1న 4000 పింఛన్ అందించారని సెప్టెంబర్ నెల పింఛన్లు తొలగించారని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడు, బాబులు పింఛన్ గార్లు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు.. గంభూషియ చాప పిల్లలు విడుదల




గొలుగొండ ఆగస్టు, 31, ప్రభాతవార్త

నీటి నిల్వలు ఉండే ప్రదేశాల్లో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు లార్వాను నివారించేందుకు గంభూషియా చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ చేప పిల్లలను నీటి నిల్వలు ఉండే ప్రదేశాల్లో విడుదల చేసేలా మలేరియా శాఖ ద్వారా పంపిణీ జరిగిందని అన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘురాం, హెల్త్ సూపర్వైజర్లు, ఎం. ఎల్ హెచ్, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థినుల ఆరోగ్యంపై ఎమ్మెల్యే మత్స్యలింగం ఆరా

### విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందివ్వాలని ఉన్నత అధికారుకు అదేశం



అరకులోయ, ఆగస్టు, 31, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగూడ మండలం కొర్రాయి పంచాయితీ జామిగుడ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు శుక్రవారం రాత్రి ఫుడ్ పోయిజన్ అయ్యిందన్న విషయం తెలుసుకున్న అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం తక్షణమే స్పందించి విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీశారు. తిరుపతి పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, శనివారం నియోజకవర్గంలో అందుబాటులో లేకపోవటంతో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ వైద్య శాఖ అధికారుల తో ఫోన్ లో మాట్లాడి జరిగిన ఘటనపై ఆరాతీశారు. విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

## నేడు ఫ్రెండ్స్ కామెడీక్లబ్

## 'వినోదాల విందు-కామెడీ షో'

జగదాంబ, ఆగస్టు 31, ప్రభాతవార్త

ఫ్రెండ్స్ కామెడీక్లబ్ ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సాయంత్రం 6.30 నుండి 9 గంటల వరకు స్థానిక పౌరగ్రంధాలయం హాల్‌లో నిర్వహించనున్నట్టు ఫ్రెండ్స్ కామెడీక్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు యం.వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## పోషకాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించండి : సిడిపిఓ దేవ మణి



రాజవొమ్మంగి ఆగస్టు, 31, ప్రభాతవార్త

ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకూ గ్రామాల్లో పోషకాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాజవొమ్మంగి ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ ఎల్ దేవ మణి వర్కర్లకు సూచించారు. శనివారం కార్యాలయంలో వర్కర్స్ తో సమావేశాన్ని నిర్వహించారు. అంగన్వాడీ సేవలు, పోషకాహార ప్రాముఖ్యత పై తల్లులు, బాలింతలు, చిన్నారులకు వివరించాలని తెలిపారు. వన మహోత్సవం లో భాగంగా సూపర్ వైజర్లు, వర్కర్స్ తో కలిసి సి.డి.పి.ఓ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.ఈకార్యక్రమంలో సీడిపిఓ ఎల్ దేవమణి, సూపర్ వైజర్స్ అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అమ్మాజీ, యూ డి.సి సత్యకుమారి, చక్రవేణి, వర్కర్స్ పాల్గొన్నారు.

## 40 ఏళ్లు ఆశ్రమ పాఠశాలల్లో శర్మ సేవలు ప్రశంసనీయం : సుబ్రమణ్యేశ్వరి



రాజవొమ్మంగి ఆగస్టు, 31, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో రాత్రి వేళల్లో గుర్కాగా విధుల్లోకి చేరి రికార్డు అసిస్టెంట్‌గా పదోన్నతిపై పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న ధనరాజ్‌శర్మ సేవలు ప్రశంసనీయమని సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల హెచ్. ఎం సుబ్రమణ్యేశ్వరి అన్నారు. శనివారం ఆశ్రమోన్నత పాఠశాలలో శర్మ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది . సన్మాన గ్రహీత శర్మ, వసుంధర శర్మ దంపతులను ఉపాధ్యాయులు శాలువాలను కప్పి పూలమాలలను వేసి సత్కరించారు. ఇదే ఆశ్రమ పాఠశాలలో కమిటీ గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన కోసు సోమాలమ్మను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం సుబ్రమణ్యేశ్వరి, శాంతిపాప, లక్ష్మీ బాయి, స్రవంతి, సత్యవతి, గౌతమీ దేవి, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, ఫ్లారెన్స్ మణి, రాణి విక్టోరియా, భవాని, కె.వరలక్ష్మి, యం. సూర్య భాస్కర్ రావు, నూకరాజు, పి.కుమారి, కె.లక్ష్మి, ఏ. లక్ష్మీ, ఏ. లోవరాజు , విద్యార్థినులు పాల్గొన్నారు..

## ఆశ్రమ వసతి గృహాలలో అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఫుడ్ పాయిజన్ ఘటన

### గిరిజన నాయకులు ప్రభు



పాడేరు, ఆగస్టు, 31, ప్రభాతవార్త

అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన అని గిరిజన నాయకులు ప్రభు ఆవేదన వ్యక్తం చేశారు.. అనకాపల్లి జిల్లా,కైలాసపట్నంలో జరిగిన ఘటన కనీసం నెల రోజులు కూడ తిరగకుండానే మళ్లీ ఈ ఘటన అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. 2,500 మెస్ చార్జీలు పెంచితే తప్ప విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించలేమని ప్రభు చెప్పారు. అధికారులు వసతి గృహాలలో కనీస పర్యవేక్షణ లేకపోవడం వలన ఈ లోపాలు తలెత్తుతున్నాయన్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైదమందించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో పాపారావు,రాజ్ కుమార్ ,మహేష్ పాల్గొన్నారు..

## ప్రత్యేక అధికారుల నియామకం హర్షదాయకం

### ఏపీ కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్ మెంట్ చైర్మన్ మూల వెంకటరావు.



మాధవధార, ఆగస్టు, 31, ప్రభాతవార్త

ఏపీలో ఎన్డీఏ సర్కార్ ప్రభుత్వ కార్యక్రమాలను జనంలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించడం హర్షదాయకమని రాష్ట్ర ఓబిసి డిపార్ట్ మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారులకు అదనపు భాద్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన ఓప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రానికి సీఈఓగా పనిచేస్తానంటూ అనేక సందర్భాల్లో ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇపుడు నిజమైన సీఈఓగా ఆలోచించారని స్పష్టం చేసారు. కాగా ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్న సీనియర్ అధికారులు రాష్ట్రాభివృద్ధి, సామాజిక సమతుల్యత, ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకొని ఆయా శాఖల మంత్రులకు సలహాలివ్వాలని మూల వెంకటరావు విజ్ఞప్తి చేసారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అంటే ఇలా ఉంటుంది



వి.ఆర్.పురం, ఆగస్టు, 31, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన అంటే ఇలా ఉంటుందని, వి.ఆర్.పురం జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టటాన్ని జడ్.పి.టి.సి రంగారెడ్డి పై విధంగా స్పందించారు. టిడిపి నేతలు పించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, జోరు వానలోనె లబ్ధిదారులకు నగదు అందించారు. ముందుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల చిత్ర పటాలకు నేతలు, లబ్ధిదారులు పాలాభిషేకాలు నిర్వహించారు. సందర్భంగా జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని రంగారెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి వద్దాణపు భాగ్యలక్ష్మి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, బొర్రా నరేష్, ముత్యాల రమేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మాజీ జడ్.పి.టి.సి, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, బీరకా సూర్యప్రకాష్ రావు తదితర నాయకులు, కార్యాకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో సుధీర్ఘ సర్వీసు చేయడం గొప్ప విషయం

### విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చి





విశాఖ క్రైమ్, ఆగస్టు, 31, ప్రభాతవార్త

కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తునందుకే పోలీసులకు మంచి పేరు వస్తుందని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చి అన్నారు. నగర పోలీసు శాఖలో విధులు నిర్వహించి ,ఉద్యోగ విరమణ పొందిన ఎనిమిది మంది అధికారులు , సిబ్బందిని శనివారం నగర పోలీసు సమావేశమందిరంలో సత్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో 40 ఏళ్ళకు పైగా సుధీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఎనిమిది మందికీ శుభాకాంక్షలు తెలుపుతూ ,వారి కుటుంబ సభ్యులు , పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు. పదవీ విరమణ పొందిన వారిలో కే. ప్రభాకర్, ఎడిసిపి (ఎస్.బి), పి. నూకన్న,ఆఫీస్ సూపరెండెంట్-5410(డిపో), డి.వి అప్పారావు, ఎస్సై -2452, బి. అప్పా రావు, ఏఎస్సై -332, బి.వి సత్యనారాయణ, హెచ్సి -2205, కే.అశోక్ కుమార్, ఏఆర్ హెచ్సి -545, ఎం.వి.ఎస్.ఎన్ రాజు,ఏఆర్ హెచ్సి -2490, టి. బాబు రావు, ఏఆర్ హెచ్సి -2414 లు ఉన్నారు..

## మోతుగూడెంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి !!

### - పర్మినెంట్ లైన్ మెన్ లను ఏర్పాటు చేయాలి!!



మోతూగూడెం, ఆగస్టు, 31, ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్రం గా వున్నప్పుడు (ఎన్ పిడిసి యల్) ఆధ్వర్యంలో పోల్లూరు సబ్ స్టేషన్లోనే ఒక పర్మినెంట్ లైన్ మేన్ (పోస్టు) ని ఏర్పాటు చేసి అతని తో పాటు ఒక హెల్పర్ సహాయంతో ఎలాంటి సాంకేతిక సమస్యలనైన పరిష్కరిస్తు వినియోగదారులకు విద్యుత్ సరపరా అందిస్తు అందుబాటులో ఉండెవారు.దాంతొ విద్యుత్ సరపరా అంతరాలలో త్వరితగతిన సమస్య పరిష్కారం అయ్యేలా పని చేసేవారు. రాష్ట్ర విభజన అనంతరం (ఈపిడిసియల్) కంట్రోల్లోకి ఇక్కడ వినియోగదారులు సేవలు అందుబాటులోకి రావటంతో వారి కొసం (జె యల్ యం) లను ఏర్పాటు చేసినా! వారి అవసరాలు మోతుగూడెం లొ వున్నా వినియోదారుల కంటే చింతూరు సబ్ స్టెషన్ లో వచ్చే అవసరాలకే ఎక్కవ గా వినియోగించుకొటం దాంతో ఇక్కడ తలెత్తుతున్న సాంకేతిక సమస్యల్లో అందుబాటులొ అత్యవసర సమయంలో లైన్మేన్లు లేక పొవటం వినియోగదారులకు విద్యుత్ సరపరా లొ గంటల తరబడి నిరిక్షించే జాప్యంతో అసంతృప్తి చెందటం జరుగుతుంది.ఈ సమస్యను పరిష్కరించే దశలో ఇరువురు శాశ్వత లైన్ మెన్లను ఏర్పాటు చేయటమే కాకుండా భవిష్యత్తు తరాల అవసరాలకు 33/11 కేవి సబ్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయలని గ్రామస్తులు వార్డు సభ్యులు కొరుతున్నారు. ప్రజప్రతినిదులు తేదేపా పార్టి యం.పిటిసి వేగి.నాగేశ్వరరావు మాట్లాడుతు సమస్యను రంపచోడవరం ఎంఎల్ మిరియాల.శిరాషదేవి దృష్టికి తీసుకెళతానన్నారు.మోతుగూడెం లొ సబ్ స్టెషన్ ఏర్పాటు చేయుట వలన సుకుమామిడి గోందిగూడెం తూలుగొండ గొడ్లగూడెం లక్కవరం గూడురు కొత్తపల్లి దేవరపల్లి తదితర గిరిజన గ్రామలకు విద్యా వైద్యా అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఎంతో ఉపయోగకరంగా నిరంతరం విద్యుత్ సరపరా అందేలా ఉంటుందన్నారు. నాణ్యమైన కరెంట్ గ్రామస్తులకు అందేలా చర్యలు చేపడతామన్నారు.

## చెండా ఏలియాకు జాతీయ స్థాయి విలియం కేరి రత్న సేవా అవార్డు ఎంపిక: ఏలియాకు ఘన సత్కారం



పాడేరు, ఆగస్టు, 31, ప్రభాతవార్త

1980 నుంచి ప్రజా ఉద్యమాలు చేస్తున్న ఓపిజిఆర్, దండకారణ్య విమోచన సమితి వ్యవస్థాపకుడు , విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు చెండా ఏలియాను చేయూత స్వచ్ఛంద సంస్థ గుర్తించి ఆ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి విలియం కేరి జాతీయ రత్న సేవా అవార్డు ఎంపిక చేసింది .ఇందులో భాగంగా శనివారం హుకుంపేట మండలం కేంద్రంలో ఆయన నివాసంలో విలియం కేరి జాతీయ రత్న సేవా అవార్డు గ్రహితకు అభినందన సభ ఏర్పాటు చేశారు . చేయుత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ చిన్నారావు విలియం కేరి పేరుతో జాతీయ రత్న సేవా అవార్డుతో పాటు కిరీటం ,మెడల్, మెమోటో, అందజేశారు. అల్లూరి జిల్లాలో ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో వివిధ ప్రజాసంఘాల ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన చెండా ఏలియాకు చేయూత సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ గుర్తించి జాతీయస్థాయి విలియం కేరి రత్న సేవా అవార్డు ఎంపిక చేసినందుకు డిఎల్ఓ రాష్ట్ర అధ్యక్షులు పి.రంజిత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి డి ఎల్ ఓ రాష్ట అధ్యక్షులు పి.రంజిత్ కుమార్, నాయకులు జాను, హెచ్ఎం లంబన్న, సుమన్,శ్రీ రామమూర్తి, డా.వై ఎస్.చిన్నారావు,సుప్రీం కోర్టు న్యాయవాది కె.అరుణ్ కుమార్, శ్రీనివాస్, దానియేలు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ అనుమతులు తప్పని సరి : అరకు సిఐ హిమగిరి



అరకులోయ, ఆగస్టు, 31, ప్రభాతవార్త

ఆరకులోయ, అనంతగిరి, దుంబ్రిగుడ మండలాల్లో వినాయక చవితి పండగ లో విగ్రహాల ఏర్పాట్లకు పోలీస్ అనుమతులు తప్పని సరిగా పొందాలని అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి తెలిపారు. శనివారం విలేకరులతో అయన మాట్లాడుతూ ఉత్సవాల నిర్వాహకులు, అధికారులు , ప్రజలతో కలిసి ఆనందంగా జరుపుకోవాలన్నారు. సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అనుమతులు పొందాలని, అధికార వెబ్ సైట్ అనుమతి పొందిన తర్వాతే విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గణేష్ మండపం వద్ద కొత్త వస్తువులు గాని, బ్యాగులు గాని, బ్రీఫ్ కేసులు గాని ,బొమ్మలు తదితర అనుమానస్పద వస్తువులు ఉన్నచో అట్టి వాటిలో ప్రేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉందని, అందువలన మండప నిర్వాహకులు ప్రతిరోజు మండపంలో సోదా చేసి వాటిని పరిశీలించి ఏదైనా అవసరమున్నచో వెంటనే సంబంధిత పోలీసు వారికి తెలియపరచాలని చెప్పారు. మండపం దగ్గరలో ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా మండప నిర్వహకులు జాగ్రత్తలు తీసుకొవలన్నారు. నిబంధనలకు అనుగుణంగా లౌడ్ స్పీకర్లను కచ్చితంగా రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు వినియోగించరాదని సి ఐ తెలిపారు.

## పించన్లు పంపిణీ : బొర్రా. నాగరాజు



పాడేరు, ఆగస్టు, 31, ప్రభాతవార్త

అనంతగిరి మండలం కొత్తూరు గ్రామ పంచాయితీలో కొత్తూరు లో పించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రా టీడీపీ కార్యదర్శి.రాష్ట్రా పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయారాణి,అరకు పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి అల్లాంగి సుబ్బలక్ష్మి, కొత్తూరు గ్రామ పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ గాలి నరసింహమూర్తి గ్రామ మహిళా పోలీసు పీ.లావణ్య, కొత్యాల ముత్యాలు ,సిరగం ఈశ్వర్ రావు ,పల్లి గంగమ్మ సిరగాం సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు

## జివిఎంసిలో ప్రతిరోజు ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరణ

– జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్



(విశాఖపట్నం – ప్రభాత వార్త):
జివిఎంసి నందు ఇకపై నిత్యం ప్రజా సమస్యలను స్వీకరించేందుకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల హెల్ప్ డెస్క్ ను ఆధునీకరించి జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ విశాఖ నగర ప్రజలకు కల్పించు మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమ పథకాలు లో కలుగు ఇబ్బందులు/అంతరాయాల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జివిఎంసి నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్ – పీజీఆర్ఎస్) హెల్ప్ డెస్క్ నందు విశాఖ నగర ప్రజలు ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు వ్రాత పూర్వకముగా అర్జీలు/ఫిర్యాదులు/సలహాలు నమోదు చేసుకొని, తదుపరి జివిఎంసి సమావేశ మందిరంలో అందుబాటులో ఉన్న జివిఎంసి ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుచున్నదన్నారు. జివిఎంసికి అధిక సంఖ్యలో ప్రజా సమస్యలపై అర్జీలు/ఫిర్యాదులు వస్తున్నందున ప్రజల సమస్యలను నిత్యం పరిష్కరించుటకు గానూ జీవీఎంసీ హెల్ప్ డెస్క్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నందు 5 కౌంటర్లను నూతనంగా ఏర్పాటు చేయడమైనదన్నారు. అన్ని పని దినాలలో కూడా (ప్రభుత్వ సెలవులలో కాకుండా) ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు ప్రజల నుండి అర్జీలు/ ఫిర్యాదులు/సలహాలు వ్రాత పూర్వకముగా ఇకపై ఈ కౌంటర్ల నందు స్వీకరించబడతాయన్నారు.

## ఘనంగా పందిరి రాట



(నక్కపల్లి ,ప్రభాతవార్త) :
మండలంలోని ఉపమాక మెరక వీధి రామాలయం వద్ద ఈనెల 7వ తేదీన వినాయక చవితి సందర్భంగా శనివారం పందిరిలాట కార్యక్రమం ఘనంగా జరిపారు. మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు ,బుజ్జి ,ప్రగడ వీరబాబు ,నూకతాత, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఇకు సన్మానం



రాజవొమ్మంగి, ఆగస్టు 31, ప్రభాతవార్త:
రాజవొమ్మంగి 11 కె.వి.సబ్ స్టేషన్ ఏ. ఇ గా పనిచేస్తూ శనివారం ఉద్యోగ విరమణ చేసిన పెయ్యల చిన్నబాబును రాజవొమ్మంగి కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంపచోడవరం ఇ. ఇ. యూసఫ్, డిప్యూటీ డి.ఇ దివాకరరావు, సబ్ ఇంజనీర్స్, సిబ్బంది సన్మానించారు. ఈసందర్భంగా యం. డి.యూసఫ్ మాట్లాడుతూ 32 సం. పాటు చిన్నబాబు విద్యుత్ సేవలను అందించారని అన్నారు. సన్మాన గ్రహీత చిన్నబాబు మాట్లాడుతూ తాను కోరుకొండ, సీతానగరం, పి.గన్నవరం, బొమ్మూరులో పనిచేయడం జరిగిందని అన్నారు రాజవొమ్మంగిలో 11 నెలలు పని చేశానన్నారు. యూసఫ్, దివాకరరావు, రాజవొమ్మంగి సబ్ ఇంజనీర్ సురేష్ కుమార్, అడ్డతీగల సబ్ ఇంజనీర్ అబ్బాయిదొర, కిరణ్ కుమార్, వీరబాబు, రమేష్, విశ్వనాద్ రెడ్డి, అప్పలనాయుడు, రాజేశ్వరరావు, సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఆదర్శప్రాయుడు ఎంఈఓ చిట్టిబాబు

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ



కసింకోట, ఆగస్టు 31, ప్రభాతవార్త:
ప్రతి ఒక్క ఉద్యోగికి ఆదర్శప్రాయుడు కసింకోట ఎంఈఓ 1 కొట్నాల చిట్టిబాబు అని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కొనియాడారు. ఎంఈఓ చిట్టిబాబు పదవీ విరమణ సందర్భంగా శనివారం కసింకోటలో స్టేట్ బ్యాంకు మేడపైగల ఫంక్షన్ హాల్ లో కసింకోట మండల ఉపాధ్యాయ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ అభినందన సభలో ఎమ్మెల్సీ రఘువర్మ ఏపీటీఎఫ్ పూర్వపు కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత గా, ఆదర్శప్రాయంగా తన విధులు నిర్వహించారని అన్నారు. ఎంఈఓ చిట్టిబాబు ఎక్కడ పనిచేసిన అందరిలో మంచి పేరు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా చెప్పారు అనంతరం ఉపాధ్యాయ సంఘం నేతలు, ఎమ్మెల్సీ రఘువర్మ ఎంఈఓ చిట్టిబాబు దంపతులకు గజమాలవేసి సాలువ కప్పి జ్ఞాపక అందజేసి ఘనంగా సత్కరించారు. కసింకోట ఎంఈఓ 2 కేఎస్ న్ మూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జేఏసీ సభ్యులు నే మాల రమణ, కే సూర్యనారాయణ, రమేష్ రావు, పల్ల బాబ్జి, డీఎస్ మల్లేశ్వరరావు, శివప్రసాద్, కాయల శ్రీను, స్వర్ణకుమారి, ఆచంట రవి, పిఎం అప్పారావు, ఏ ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా గోడపత్రిక ఆవిష్కరణ



అరకులోయ, ఆగష్టు 31, ప్రభాత వార్త :
అరకులోయ ఆర్ ఐ టి ఐ లో ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా కు సంబందించిన గోడ పత్రికను శనివారం అరకు సి ఐ ఎల్ హిమగిరి ఆవిష్కరించారు. ఈ నెల 3 న అరకు ఆర్ ఐ టి ఐ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఏ పి ఎస్ ఎస్ డి సి ) జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీ డా ప్ సంయుక్త ఆధ్వర్యం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గోడ పత్రిక ను సి ఐ ఆవిష్కరించి మాట్లాడారు. జాబ్ మేళా ను అర్హులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సి ఐ హిమగిరి కోరారు. కాగా ఐటిఐ కళాశాల లో ఈ నెల 3 న ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 5. కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జి. ప్రశాంత్ కుమార్,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి ప్రశాంత్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. జాబ్ మేళా లో "అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్,ముతూట్ ఫైనాన్స్, మోడరన్ వీర్ సెక్యూరిటి సర్వీసెస్, మదర్ అండ్ ఫాదర్ మరియు ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటాయని, జిల్లాలోని 18 ఏళ్ళు నుండి 30 ఏళ్ళు మధ్య గల ఇంటర్మీడియట్, డిప్లొమా , డిగ్రీ , బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు జాబ్మేళాలో పాల్గొనేందుకు అర్హులని, ఇంటర్వ్యూకు వచ్చేవారు పాన్ కార్డు,ఆధార్కార్డు తీసుకురావాలని చెప్పారు.

## విద్యుత్ మీటర్స్ రీడర్ల సమస్యలు పరిష్కరించాలి



గాజువాక,ఆగష్టు31,ప్రభాతవార్త :
విద్యుత్ మీటర్స్ రీడర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం గాజువాక సబ్డివిజన్ విద్యుత్ అధికారి ఎ డి ఇ మీనాక్షేశ్వరరావు కు గాజువాక జోన్ విద్యుత్ మీటర్స్ రీడర్ల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మీటర్స్ రీడర్ల ప్రతినిధులు మాట్లాడుతూ మీటర్ రీడర్స్ కు ఎస్కో ఎకౌంటు కల్పించాలని రెండు మార్లు కాంట్రాక్టర్లకి ఏపీ ఇ పి డి సి ఎల్ ఎండి ఆదేశాలు జారీ చేసిన సంబంధిత కాంట్రాక్టర్స్ అమలు చేయకపోగా అడిగిన వారిపై దురుసుగా మాట్లాడుతున్నారని,మీదిక్కున్నవారితో చెప్పుకొండని బదులుఇస్తున్నారని వాపోయారు. మీటర్ రీడర్లు అందరికీ ఇ ఎస్ ఐ, పి ఎఫ్ అమలు చేయడంలేదని,9ప్లస్2 పనిదినాలు కూడా పెంచడం లేదని దీనివలన రీడర్ళ్కు అన్యాయం జరుగుతుందని, అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. తక్షణమే మీటర్ రీడర్స్ కు త్వరగా అస్కా అకౌంట్ కల్పించాలని,కాంట్రాక్టర్ ద్వారా సిమ్ములు,రీఛార్జ్ లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేనియెడల నిరసనగా 2024 సెప్టెంబర్ నెల బిల్లింగ్ కు సంబంధించి విద్యుత్ మీటర్ల రీడింగ్ తీయ్యకుండా ఆఫ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియజేసారు. తాము విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి వ్యతిరేకంగా కాకుండా కేవలం కాంట్రాక్టర్ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం చేయాలని అనుకుంటున్నామని, విద్యుత్అధికారులు సహకరించి,మద్దతుతెలపాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో గుప్తా, ఖాన్ ,ప్రభాకర్,పరీద్, తదితరులు ఉన్నారు.

## ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందించాలి

– విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త):
పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందించాలని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం పోలీస్ అధికారులతో నెలవారీ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ విభాగాల పనితీరును ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయిని నియంత్రించాలన్నారు.

## పుడ్ పాయిజన్కు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ డిమాండ్

పాడేరు,ఆగస్ట్31,ప్రభాతవార్త:
డుంబ్రిగుడ మండలం జామిగూడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అవస్థతకు గురై అరకు ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు ఏబీవీపీ నాయకులు ఆసుపత్రికి వెళ్లి పరమర్శించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ మాట్లాడుతూ ఈ ఘటనకు సంబందించి సమగ్ర విచారణ జరిపి కారకులైన వారిని చర్యలు తీసుకోవాలని, అలాగే చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఎటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపటలని, ప్రతి ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు అయ్యేలా అధికారులు చూడాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పాటిబోయి సూర్యారావు, స్టూడెంట్ ఫర్ డెవాలప్మెంట్ కన్వీనర్ వానభంగి చిన్నబ్బాయి, ఏబీవీపీ నాయకులు బిడియ సంజయ్ కుమార్,తరాడ ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

## విజయవాడలో పురంధేశ్వరితో కేఎన్ఆర్ భేటీ



గాజువాక,ఆగష్టు 31,ప్రభాతవార్త:
గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు విజయవాడ బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రాజమహేంద్రవరం ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరితో శనివారం భేటీ అయ్యారు. గాజువాక సమస్యలను ఆమె దృష్టికి తీసుకొని వెళ్లినట్లు కేఎన్ఆర్ తెలిపారు. ఎన్నికల్లో నిజాయితీగా కష్టపడి పని చేసిన నాయకులను గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరామని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పురంధేశ్వరి టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనుతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. సెప్టెంబరు రెండవ తేదీ సాయంత్రం నుండి మొదలయ్యే బిజెపి సభ్యత్వ నమోదు ప్రతి పోలింగ్ బూత్ లో రెండు వందలకు పైగా చేయాలని మేడమ్ పురంధేశ్వరి సూచించారని అన్నారు. కేఎన్ఆర్ తో పాటు చినగంట్యాడ మండల ఉపాధ్యక్షులు బొత్స.దిలీప్,ప్రధాన కార్యదర్శి రాజశేఖ వున్నారు.

## విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

(నక్కపల్లి,ప్రభాతవార్త):
గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రత్యేక ఉపాధ్యాయు రాలు షేక్ యాస్మిన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నక్కపల్లి ఆసుపత్రి నుంచి డాక్టర్ పావని పాఠశాలకు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థికి కళ్ళజోడు అందజేస్తామని ఆమె తెలిపారు. పాఠశాలలో సాధారణ విద్యార్థులు అందరికీ కూడా డాక్టర్ కే. పావని కంటి పరీక్షలు చేసి వారిలో కంటి చూపు తక్కువగా ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తామని ఆమె తెలిపారు.

## క్రమశిక్షణ గురించి అవగాహన కలిగించాలి



గాజువాక,ఆగష్టు 31,ప్రభాతవార్త:
విద్యార్థుల్లో జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంచడంతో పాటు క్రమశిక్షణను, దేశం గురించిన అవగాహనను పెంచాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం జరిగిన ఎకడమిక్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ విద్యార్థుల జీవన నైపుణ్యాలను పెంచడంపై అధ్యాపకులు దృష్టి పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆచార్య డి. లలిత భాస్కరి మాట్లాడుతూ మహిళలకు క్రమశిక్షణ, నైపుణ్యాలు పుట్టుకతోనే ఉంటాయని ప్రతి అధ్యాపకురాలు విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఆచార్య నానాజీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను నిరోధించడంపై ప్రతి కళాశాలలో ప్రత్యేక కమిటీ ఉండాలన్నారు. హెచ్.పి. సి.ఎల్. మేనేజర్ భారతి, విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఆచార్య ఆర్.సుందర రామం, సెయింట్ జోసెఫ్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ, సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా,సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి ప్రసంగించారు. సెయింట్ ఆన్స్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా వచ్చిన సందర్భంగా ఈ ఎకడమిక్ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశంలో అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల ఎకడమిక్ అడ్మినిస్ట్రేటర్ జయశ్రీ స్వాగతం పలుకగా , రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి వందన సమర్పణ చేశారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పెంపు

శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, ఆగస్టు 31:ప్రభాతవార్త:
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే పెన్షన్లను పెంపు జరిగిందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గని పెన్షన్ లబ్దిదారులకు స్వయంగా పింఛన్ సొమ్మును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల పెంపు అమలవుతుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, పింఛన్ల పంపిణీ కొనసాగుతుందన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పంపిణీ చేశామన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. జెడ్పీటీసీ సుకల రమణమ్మ, ఎంపిడిఓ ఎన్.జయమాధవి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అనుక్షణం సమీక్షిస్తున్న హెూంశాఖ మంత్రి



(నక్కపల్లి , ఆగస్టు 31, ప్రభాతవార్త )
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తుఫాను పరిస్థితులపై ఎప్పటికప్పుడు అటు అధికార యంత్రాంగాన్ని ఇటు ప్రతి ఒక్కరిని అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నామని రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనితమ్మ చెప్పారు శనివారం ఉదయం ఒకటో తేదీ కంటే ఒక్కరోజు ముందుగా 31వ తేదీ నాడే పింఛన్లు పంపిణీ చేపట్టి నట్లు రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత పంపిణీ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ముందుగా పాయకరావుపేటలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణ దుర్గాలమ్మ చెట్టు వద్ద దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. స్థానిక పండరీపురం వీధి, బృందావనం ప్రాంతాలలో లబ్ధిదారుల ఇండ్ల వద్దకు స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో రాష్ట్ర హెూం శాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం లబ్ధిదారులకు పింఛన్లను అందజేయడం జరుగుతుందన్నారు.

## రాష్ట్రంలో ఒక రోజు ముందే పెన్షన్ పండుగ

–రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక,ఆగష్టు 31,ప్రభాతవార్త:
రాష్ట్రమంతా ఒకరోజు ముందే పెన్షన్ పండగ వాతావరణం నెలకొందని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం జీవీఎంసీ 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి, కణితి చెట్టి బలిజ గ్రామంలో పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధి గా రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం పల్లా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు ఒక్క రోజులోనే పెన్షన్ పంపిణీ చేయాలని, ఒకటో తారీకు ఆదివారం కావడంతో 31వ తారీకున పంపిణీ చేయాలని,గత ప్రభుత్వంలా కాకుండా అధికారంలోకి రాగానే వెయ్యి రూపాయలు పెంచారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని,దశలువారీగా అన్నిహామీలు నెరవేర్చుతామన్నారు. వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్,వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, జనసేన అధ్యక్షులు సిరసపల్లి కనకరాజు,వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా నాయకులు కళ్ళేపల్లి శ్రీనివాస్ వర్మ, జాన్ రమేష్, ఇందిరా ప్రియదర్శిని,సూరిబాబు,కళ్యాణ్ చక్రవర్తి, కర్రి కృష్ణ, బొండా మహేష్, బొండా అప్పలనాయుడు, గెద్దాడ రాంబాబు,పోతల కృష్ణ,గెద్దాడ అప్పారావు,గురవయ్య సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు, మహిళలు,కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి సురక్షిత తాగునీటి టాప్ కనెక్షన్

–మీడియా సమావేశంలో జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్



(విశాఖపట్నం – ప్రభాత వార్త):
విశాఖ నగరాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంతో పాటుగా ప్రజల సంరక్షణే ధ్యేయంగా కృషి చేస్తున్నట్టు జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ అన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో ఆయన మీడియాతో మాట్లాడారు వందరోజుల ప్రణాళికలలో భాగంగా నగరంలో 128 కిలోమీటర్ల మేజర్ డ్రైన్స్ లో 2,798 కిలోమీటర్ల మీడియమ్, మైనర్ డ్రైన్లలో పూడికలను తొలగించి కాలువలను పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు . జివిఎంసికి చెందిన నీటి పంపు హౌస్ ల వద్ద ప్రత్యేకించి ఏర్పాటుచేసిన ల్యాబ్ లలో నీటి శుద్ధి తరువాత ఆఖరి వరకు రోజుకు 2500 నీటి నాణ్యత తనిఖీలు జరుపుతున్నారని తెలిపారు.. ప్రతి ఇంటికి టాప్ కనెక్షన్ విషయమై ఇంటింటిని సర్వే చేసి 22 వేల ఇళ్లను గుర్తించామన్నారు.. వాటికి కావలసిన మౌలిక సదుపాయాలు అమృత్,ఇతర పథకాలలో కల్పించడం జరుగుతుందన్నారు.. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల వృద్ధిని అరికట్టుటకు నగరంలో తాగునీటికి పనికిరాని 64 వాటర్ బాడీస్ ను గుర్తించి డ్రోన్ల సహాయంతో ఎంఎల్ ఆయిల్ను స్ప్రే చేయడం జరుగుతుందని తెలిపారు.

## లోకేష్ను కలిసిన మండల టిడిపి యువ నాయకులు, సర్పంచులు



ముంచంగిపుట్టు, ఆగస్ట్31,ప్రభాతవార్త:
ముంచంగిపుట్టు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, తెలుగుదేశం పార్టీ సర్పంచులు వనభసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, కిలగాడ సర్పంచ్ కె. శివశంకర్ యూనిట్ ఇన్చార్జులు మజ్జి చిన్ని బాబు, బి రామారావులు శుక్రవారం ఉమ్మడి ఉత్తరాంధ్ర విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్టు విలేకరులకు తెలిపారు. అదేవిధంగా ముంచంగిపుట్టు మండల సమస్యలు, జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించి స్పెషల్ డీఎస్సీ ద్వారా గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులతోనే డీఎస్సీ పోస్టులను భర్తీ చేయాలని కోరడం జరిగిందన్నారు. మండలంలో 23 పంచాయితీ పరిధిలో 41 పాఠశాలలకు స్కూల్ బిల్డింగులు లేని కారణంగా వాటికి పూర్తిస్థాయి నిధులు మంజూరు చేసి నూతన భవనాలు నిర్మించాలని , మండలంలో శిథిలావస్థలో ఉన్న కొన్ని పాఠశాలలకు నిధులు మంజూరు చేసి మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం ద్వారా తెలియజేశామని అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని వారు శనివారం స్థానిక విలేకరులకు తెలియజేశారు.

## అమ్మ పేరుతో ఒక చెట్టు.. భవిష్యత్తుకు మెట్టు..!

ఐసిడిఎస్ కార్యాలయం, అంగన్వాడి కేంద్రాల్లో మొక్కలు నాటిన సిడిపిఓ, కార్యకర్తలు

కొయ్యూరు,ఆగస్టు31, ప్రభాతవార్త
ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా అమ్మ పేరుతో నాటిన ఒక చెట్టు, భవిష్యత్తుకు పచ్చని మెట్టు అవుతుందని సిడిపిఓ విజయ కుమారి అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలోనూ, అలాగే ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల దగ్గర 'అమ్మ పేరు మీద ఒక చెట్టు,మన రేపటి కోసం' కార్యక్రమంలో భాగంగా మొక్కలు సిడిపిఓ విజయకుమారి, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు లు సునీత, బాలమణి కొండమ్మ, మహాలక్ష్మి పలువురు అంగన్వాడి కార్య కర్తలు ,గర్భవతులు , బాలింతలు పాల్గొన్నారు.

## జామిగుడ ఘటన బాధాకరం : ఎంపి

అరకులోయ ఆగస్టు 31, ప్రభాత వార్త :
అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం జాముగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల వసతి గృహంలో చోటు చేసుకున్న సంఘటన బాధాకరమని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనుజరాణి అన్నారు. జాముగుడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలు ఫుడ్ పాయిజన్ కు గురైన విషయం తెలుసుకున్న ఎంపీ తనూజరాణి శనివారం అరకు మాజీ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ తో కలిసి అరకులోయ చేరుకుని అక్కడ చికిత్స పొందుతున్న విద్యార్థినీలను పరామర్శించారు. అలాగే ఫుడ్ పాయిజన్ కు గల కారణాలపై ఆరా తీశారు . ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జాముగుడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఇటువంటి ఘటన చోటు చేసుకోవడం బాధాకరమన అన్నారు.

## నగర పంచాయితీలో సమిష్టి కృషితో అభివృద్ధి



- ఎమ్మెల్యే లోకం మాధవి

నెల్లిమర్ల, ఆగస్టు 31 ప్రభాతవార్త :

నెల్లిమర్ల నగర పంచాయితీలో సమిష్టి కృషితోనే అభివృద్ధిని సాధించాలని ఎంఎల్ఎ లోకం నాగమాధవి అన్నారు. స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో శనివారం జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి ఆమె ముఖ్య అతిదిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి వార్డు నుంచి సమస్యలను ఆయా వార్డుల కౌన్సిలర్ల సలహాలు, సూచనలతో ఇంజినీరింగ్ అధికారులు తెలుసుకుని నివేదికలు తయారు చేయాలని అన్నారు. ప్రాధాన్యతా పరంగా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉందని అన్నారు. తాగునీరు, పారిశుద్య వ్యవస్థ, వీధి లైట్ల వ్యవస్థను మెరుగుపరచాల్సి ఉందని అన్నారు.నెల్లిమర్లలో నూతనంగా నిర్మిస్తున్న అన్నక్యాంటీన్‌ను ముందుగా అనుకున్న విధంగా కాకుండా అక్టోబర్ 2వ తేదీన ప్రారంభోత్సవం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. వీఎంఆర్డీఏ నిధుల నుంచి సిసి రోడ్లకు, డ్రైన్‌ల నిర్మాణానికి నిధులు తెస్తానని ఆమె ఈ సమావేశంలో తెలిపారు. సత్య థియేటర్‌లో అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలపై ప్రభుత్వానికి నివేదించి అవసరమైనచర్యలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో 4వ వార్డులో రక్షిత మంచినీటి పథకం పనులకు 85 వేలు, జరజాపుపేట రక్షిత మంచినీటి పథకం ట్యాంకు మెట్ల మరమ్మతు పనులకు 2.43 లక్షల రూపాయిలు, నగరపంచాయితీలో ప్రధాన డ్రైన్‌లోని పూడిక తీత పనులకు 4.05 లక్షల రూపాయిలు, వీధి లైట్ల స్పేర్ పార్ట్‌ల కొనుగోలుకు 3.23 లక్షలు రూపాయిలు, అన్న కాంటీన్ భవన నిర్మానానికి 8.80లక్షల రూపాయిలు మంజూరుచేస్తూ సమావేశం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, కౌన్సిలర్లు,ఇన్‌చార్జ్ కమీషనర్ టివిఎస్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద అభాగ్యులు ఆకలి తీర్చడమే సర్కార్ ధ్యేయం



గరివిడి, ఆగస్టు 31 ప్రభాతవార్త :

నిరుపేద అభాగ్యులు ఆకలి తీర్చడమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామమల్లిక్ నాయుడు అన్నారు. సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు ఒకరోజు ముందుగా పంపిణీ చేసి అవ్వాతాతలకు అసౌ కర్యం కలగకుండా చంద్రబాబునాయుడు చూశా రన్నారు. పింఛన్ లబ్దిదారులకు ఆలస్యం జరగకుండా అధికారులను అప్రమత్తం చేశారని కిమిడి పేర్కొన్నారు. శనివారం రామ్ మల్లిక్ నాయుడు మండలంలోని అర్తమూరు, దేవాడ, దుమ్మెద గ్రామాల్లో ఎన్టీఆర్ సామాజిక పింఛను కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. అవ్వాతాతలతో మాట్లాడి వారిలో కొత్త ఉత్సాహం నింపారు. వితంతువులు, ఇతర పింఛన్‌ఆరులతో ఆప్యాయంగా పలకరించి వారిలో ఆనందాన్ని నింపారు. ఒకరోజు ముందుగా పింఛన్లు పంపిణీపై పింఛన్ లబ్దిదారుల్లో ఆనందం తొంగించూసింది. పింఛను పంపిణీలో కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టీడీపీ అధ్యక్షుడు సారిపాక సురేష్, టీడీపీ నాయకులు యజ్జీపురపు సత్యం, మహంతి రమణమూర్తి, ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్ధేశిత సమయానికి పెన్షన్లు పూర్తి చేయాలి : కలెక్టర్



చీపురుపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :

ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధికారులకు సూచించారు. చీపురుపల్లి పట్టణం కస్పావీధిలో శనివారం ఉదయం నుంచి జరుగుతనన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆకస్మికంగా పరిశీలించారు. పట్టణంలో గల కస్పావీధిలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న విధానాన్ని చీపురుపల్లి ఎంపిడివో కె.కృష్ణంరాజుతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పర్యవేక్షించారు. పెన్షన్లు అందుకుంటునన మహిళను ఆయన ప్రశ్నించారు. పెన్షన్ మొత్తం ఎంత ఇచ్చారు. గతంలో ఎంత ఇచ్చేవారు. ప్రస్తుతం ఎంత ఇచ్చారు. పెన్షన్ పంపిణీలో గతంకి ఇప్పటికి ఉన్న వ్యత్యాసాలపై ఆయన ఆరా తీశారు. అలాగే పెన్షన్ పంపిణీ ఏ మేరకు జరిగిందని ఎంపిడివో రామకృష్ణంరాజును ఆయన ప్రశ్నించారు. చీపురుపల్లి మండలంలో 8723 పింఛన్లకు డబ్బులు డ్రా చేయగా ఇప్పటికే 786 పెన్షన్‌లను పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. అంగవైకల్యం ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారిలో 867 పెన్షన్లు పంపిణీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలంలో గల 18 గ్రామ పంచాయతీల పరిదిలో ఇప్పటి వరకు 90.06శాతం పెన్షన్ల పంపిణీ పూరిత చేశామని ఎంపిడిఓ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. చీపురుపల్లి మండలంలో పెన్షన్ల పంపిణీ విధానంపై జిల్లా కలెక్టర సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే చీపురుపల్లి మండలంలో గల 18 పంచాయతీలలోనూ 8723 పెన్షన్లకి గాను 786 పెన్షన్ల పంపిణీ చేసినందుకు ఎంపిడివోను అభినందించారు. మిగిలిన పెన్షన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఎంపిడివోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే మార్గం : తహాశీల్దార్



కురుపాం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

పర్యావరణ పరిక్షణకు మొక్కలు పెంపకమే మార్గమని కురుపాం తహాశీల్దార్ రమణమ్మ అన్నారు. శనివారం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా జనసేన నాయకుడు ఎస్.వంశీ ఆధ్వర్యంలో కురుపాం తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టాలని, వాటి సంరక్షణ బాధ్త కూడా వారే తీసుకోవాలని సూచించారు. అప్పుడే వాటి ఫలితం దక్కుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి నాయుడు, ఆర.ఐ కరుణ, రెవెన్యూ సిబ్బంది, మండల జనసేన నాయకులు శ్రీరామ్, మురళి, రవి, ప్రసాద్, రాదాకృష్ణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పుట్టిన రోజు సందర్భంగా పలు కార్యక్రమం



పాచిపెంట, ఆగస్టు 31 ప్రభాతవార్త :


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కల్యాన్ పుట్టిన రోజు సెప్టెంబర్ 2వ తేదీన జరుగుతున్న సందర్భంగా మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు మండల జనసేన పార్టీ కార్యకర్తలు తెలిపారు. జనసేన పార్టీ కార్యకర్తలు ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదీన మండల పరిదిలో సోమవారం స్థానిక శివాలయంలో జనసేనపార్టీ అధ్యక్షుడు, రాష్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపార. అదే రోజు ఎనిమిది గంటల సమయంలో స్థానిక కమ్యూనిటీ హాల్ వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10 గంటలకు పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందుకుంటున్న రోగులకు పండ్లు పంపిణీ, 12గంటలకు కేక్ కటింగ్ చేసి అనంతరం అన్నదానం శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మూడు గంటలకు మొక్కలు నాటే కార్యక్రమం, సాయంత్రం ఐదు గంటలకు గరిల్లవలస గిరిజన గ్రామంలో పవన్‌కల్యాణ్ అభిమానులు కేకు కటింగ్, అలాగే పాచిపెంట ఎగువ వీధిలో ఏడు గంటలకు కేక్ కటింగ్ చేసి పలు కార్యక్రమాలలో పవన్ కల్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేస్తారని మండల జనసేన పార్టీ కార్యకర్తలు పిలుపునిచ్చారు.

## వర్షంలోనూ ఆగని సామాజిక పించన్ల పంపిణీ

లక్కవరపుకోట, ఆగస్టు 31 ప్రభాతవార్త :

మండలంలోని శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక పెన్షన్ల పంపిణీ అన్ని గ్రామాలలో సచివాలయ రెవెన్యూ ఉద్యోగులు పంపిణీ చేశారు. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో 31నే పెన్షన్లు అందజేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉద్గోఉలు ముందు రోజు రాత్రికి ఇంటికి వెళ్ళకుండా కార్యాలయంలో ఉండిపోయి తెల్లవారి ఉదయం ఆరు గంటల నుంచే ఇంటింటికి వెళ్ళి పెన్షన్లు అందేజేశారు. ఒకపక్క జోరున వర్షం కురుస్తున్నా ఎక్కడా పెన్షన్ల పంపిణీ ఆగలేదు. పలు గ్రామాలలో అధికారులు నాయకులు కలిసి పెన్షన్లు అందజేశారు. రంగరాపురంలో మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లు నాయుడు, ఎంపిటిసి భర్త గ్రామ పెద్ద కలవల పలి జగ్గన్నదొర పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయ ప్రధానార్చకులు మృతి



బొబ్బిలి, ఆగస్టు 31 ప్రభాతవార్త :

బొబ్బిలి శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులు భద్రం అప్పలాచారి శుక్రవారం రాత్రి శివైఖ్యం అయ్యారని కుటుంభ సభ్యులు తెలియజేసారు. శనివారం బొబ్బిలి ఎమ్మెల్యే ఆలయ ధర్మకర్తలు ఆర్‌వి ఎస్‌కెకె రంగారావు (బేబినాయన) వెంటనేవెళ్ళి ఆయన పార్ధవ దేహంకు పుష్పగుచ్చం సమర్పించారు.అనంతరం ఆయన కుంభ స్యభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేసారు.ఆలయ ప్రధాన అర్చకులగా 30సంవత్సరంగా ఆలయంలో తన సేవలు అందజేయుచున్నారు.

## పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



కురుపాం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టింది. సెప్టెంబర్ నెల పెన్షన్ పంపిణీకి ఒకటవ తేదీ ఆదివారం శెలవు కావడంతో ఆగస్టు 31వ పేదలకు వితంతువులకు అంగవైకల్యం మొదలైన వారికి పెన్షన్స్ పంపిణీ చేసి ప్రభుత్వం నిరూపించింది. శనివారం కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గుమ్మలక్ష్మీపురంలో పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు పెన్షన్ లబ్దిదారులకు ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదల ప్రభుత్వామని ఆమె అన్నారు. ఒకటవ తేదీ ఆదివారం కావటంతో ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సీతంపేటలో ఉచిత వైద్య శిబిరం



కొత్తవలస, ఆగస్టు 31 ప్రభాతవార్త :

మండలంలోని సీతంపేటలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి 55 మందికి తనిఖీలు నిర్వ హించారు. ఐదు గురికి జ్వరాలు ఉంటే రక్త పరీక్షలు చేసినట్లు హెల్త్ అసిస్టెంట్ సత్యారావు తెలిపారు. వైరల్ జ్వరాలు కారణంగా జలుబు, దగ్గు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రిలలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, మూత్ర పరీక్షలు అందు బాటులో ఉన్నాయని తెఇపారు. వర్షకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చెకెన్‌గున్యా, టైఫాయిడ్, వాంతులు విరోచనలు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండా లని తెలిపారు. అందరూ కాచి చల్లార్చిన నీటినే తాగాలని, నిల్వ ఆహార పదార్థాలు తినరాదని, చేపలు, మాంసం, గొంగూర తినరాదని, వేడి వేడి ఆహార పదార్థాలను తినాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి కామేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఈశ్వరరావు, ఆశ వర్కర్స్ విజయలక్ష్మి, జగేశ్వరిలు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో 97 శాతం ఎన్‌టిఆర్ భరోసా పంపిణీ



బొబ్బిలి, ఆగస్టు 31 ప్రభాతవార్త :

97 శాతం ఎన్‌టిఆర్ భరోసా పంఫీ చేసారని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్ కె.కె.రంగారావు (బేబి నాయన) పారాది గ్రామంలో అన్నారు. ప్రభుత్వం ఒక రోజు ముందే ఎన్‌టిఆర్ భరోసాతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ఎంపిడిఓ రవికుమార్, ఈఓఆర్‌డి అల్లు బాస్కరరావు, తన సిబ్బంది ప్రతీ ఇంటికి తెల్లవారిసరికే వెళ్ళుసరికే ప్రజలలో ఆనందం వెల్లు విరుస్తుందన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో వన మహొూత్సవం



లక్కవరపుకోట, ఆగస్టు 31 ప్రభాతవార్త :

ఐసిడిఎస్ అధికారుల ఆదేశాల మేరకు మండలంలో అంగన్వాడీ కేంద్రాలలో వన మహోత్సవం కార్యక్రమం శనివారం ఉత్సహంగా నిర్వహించారు. మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీలో గల అంగన్వాడీ కేంద్రం 28,385 కేంద్రాలలో రంగరాజపురం సూపర్‌వైజర్ బాగ్యలక్ష్మి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, పలువురు మహిళలు పాల్గొని మొక్కలు నాటారు. గ్రామంలో మూడు అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు వరలక్ష్మి, రామలక్ష్మి, పి.వరలక్ష్మి తదితరులతో పాటు ఆయాలు కూడా పాల్గొన్నారు. సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలపై ఉందని, తద్వారా ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు. మండలంలోని అనిన అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు.

## మెగా అభిమానుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



సాలూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ మెగాస్టార్ చిరంజీవి, డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమాన సంఘం టౌన్ ప్రెసిడెంట్ పిళ్ళా మురళి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 పవన్ కల్యాన్ పుట్టిన రోజు సందర్భంగా వాలీబాల్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంటు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్.పి భంజ్‌దేవ్, టౌన్ సిఐ అప్పలనాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శనివారం ఉదయం వాలీబాల్ టోర్నమెంటును భంజ్‌దేవ్, సిఐ అప్పలనాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు యువకులకు క్రీడలు పట్ల ఆసక్తి ఎక్కువ ఉందని అందువలన ఇలాంటి టోర్నమెంటులు నిర్వహిస్తే వారి ప్రతిభను వెలికి తీయవచ్చన్న మెగా అభిమానులను అభినందించారు. మెగా అభిమాన సంఘం వైస్ ప్రెసిడెంట్ శంభాన రామకృష్ణ, మొదవ శ్రీను, పరుశురాం, సంతూ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 3 నుంచి 'పొలం పిలుస్తోంది' : ఎడిఎ

గజపతినగరం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

రైతుల కోసం రూపొందించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం సెప్టెంబర్ 3వ తేదీనుంచి నవంబర్ వరకు ప్రతి మంగళ, బుధ వారాల్లో రైతు సేవా కేంద్రాల వద్ద నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ గజపతినగరం సహాయ సంచాలకుడు మహరాజన్ తెలిపారు. వ్యవసాయ శాఖకు అనుబంధ శాఖలైన పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ,ఎపిసిఎన్ఎఫ్ విభాగం,మార్కెటింగ్ శాఖ, ఉద్యానవన శాఖ,పట్టు పరిశ్రమ శాఖ,ఆత్మ విభాగం ప్రతినిధులతో పాటు శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.రైతులకు వ్యవసాయ,అనుబంధ శాఖల ద్వారా అందుతున్న పథకాలు, ఖరీఫ్ కాలంలో అధిక దిగుబడులు సాదించేందుకు మార్గాలు, సమగ్ర వ్యవసాయ యాజమాన్య పద్దతులు, సమర్ద సస్య రక్షణ చర్యల మీద అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మహరాజన్ సూచించారు. సెప్టెంబర్3న ఉదయం పాత బగ్గాం,మద్యాహ్నం కొత్తబగ్గాం, 4న ఉదయం మరుపల్లి ,మద్యాహ్నం ఎం.గుమడాం,10న ఉదయం కొణిశ, మద్యాహ్నం గంగచోళ్లపెంట,11న ఉదయం సీతారాంపురం, మద్యాహ్నం కాలంరాజుపేట,17న ఉదయం ముచ్చెర్ల, మద్యాహ్నం జిన్నాం,18న ఉదయం తుమ్మికాపల్లి,మద్యాహ్నం లోగిశ,24న ఉదయం పురిటిపెంట, మద్యాహ్నం గజపతినగరం,25న ఉదయం శ్రీరంగరాజపురం,మద్యాహ్నం గజపతినగరం గ్రామాల్లో ఈ సమావేశాలు జరుగుతాయని తెలిపారు.

## పేదల పెన్నిది చంద్రన్న : ముల్లు రమణ



చీపురుపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :

ఒకరోజు ముందే పెన్షన్ అందజేసి అవ్వ తాతాలతో పాటు పేదల పెన్నిధిగా తన పేరును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సార్థకత చేసుకున్నారని తెలుగుదేశంపార్టీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముల్లు రమణ అన్నారు. శనివారం నాడు జరిగిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో రామాంజనేయ కాలనీలో శాసనసభ్యుడు కళా వెంకట్రావు సూచనల మేరకు ముల్లు రమణ పలువురు లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ప్రజలకు ఇచ్చిన భరోసాను చంద్రన్న శతశాతం పూర్తి చేస్తున్నారన్నారు. పెన్షన్ దారులు శెలవులు కారణంగా ఇబ్బందులు పడకుండా ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడంతో అవ్వతాతల మోహాలో చిరునవ్వులు చిందుతున్నాయన్నారు. తన సతీమణి ప్రాతినిధ్యం వహిస్తున్న కమరం పావలస పంచాయ తీల్లో శ్రీ దుర్గా మల్లేశ్వరి ట్రస్టు ద్వారా అర్హులైన పేదలకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున తన సొంత ఖర్చులతో పెన్షన్ అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయ కాలనీ స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి ముస్తాబైన గ్రామ సచివాలయం



శృంగవరపుకోట, ఆగస్టు 31 ప్రభాతవార్త :

మండలంలోని బొడ్డవర గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మూలబొడ్డవర గ్రామ సచివాలయ ప్రారంభానికి ముస్తాబైంది. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా అంచనా విఉవ 43.6 లక్షల రూపాయలతో గ్రామ సచివాలయం నిర్మాణం చేపట్టారు. ఇంతవరకు పాత పంచాయతీ కార్యాలయంలోనే సచివాలయం సిబ్బంది ప్రజలకు సేవలందించారు. అయితే గత రెండేళ్ళ క్రితమే సచివాలయం నిర్మాణం అర్థాంతంగా నిచిలిపోయింది. ఇక ప్రభుత్వం పూర్తిస్థాయిలో సచివాలయ నిర్మాణం జరిగి ప్రారంభానికి ముస్తాబైంది. త్వరలో కూటమి ప్రజా ప్రతినిధులు సచివాలయాన్ని ప్రారంభిస్తారని సమాచారం.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



విజయనగరం, ఆగస్టు 31 ప్రభాతవార్త ప్రతినిధి :

పేదలకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశ్యంతో ఒక రోజు ముందే పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ముందు రోజే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లఉ పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని వెల్లడించారు. బొండపల్లి మండలం జియ్యన్నవలస గ్రామంలో శనివారం ఉదయం మంత్రి మంత్రి శ్రీనివాస్ పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. కిడ్ని వ్యాధిగ్రస్తుడు చుక్క అప్పారావు పురిపాకలోకి వెళి మరీ పింఛన్ అందించారు. ఇటీవలే ప్రమాదానికి గురై కాలు పోగొట్టుకున్న ఎర్ర శ్రీను కదలలేని పరిస్థితిలో ఉంటే అతని పూరి గుడిసెలోకి వెళ్ళి మరీ మొర విన్నారు. అతనికి ప్రభుత్వం నుంచి సహకారాన్ని అందిస్తామని పింఛన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. శిథిలావస్థకు చేరిన అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. దాని స్థానంలో కొత్త భవనాన్ని నిర్మిస్తామని, అంతవరకు ప్రత్యామ్నాయ భవనంలో కేంద్రాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అంతవరకు ప్రత్యామ్నా భవనంలో కేంద్రాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తులతో మమేకమై, వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద కాలువలను నిర్వహించాలని ఆదేశించారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని, పూర్తిస్థాయిలో తాగునీరు అందేఆ చూడాలని సూచించారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తమ దృష్టికి తీసుకొస్తే వీలైనంత వేగంగా వాటిని పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో పేదలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో ఒక రోజు ముందే రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, తహాశీల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఎసి రవికుమార్, ఎపిఎం సులోచన, గ్రామ కార్యదర్శి అప్పలరాజు, ఇతర మండలస్థాఇ అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వెయిట్‌లిఫ్టింగ్‌లో సెంచూరియన్ విద్యార్థినులకు పతకాలు



నెల్లిమర్ల,ఆగస్టు 31 ప్రభాతవార్త :

అనకాపల్లిలో జరుగుతున్న వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సెంచూరియన్ విద్యార్థినులు పతకాలు సాధించారు. ముగ్గురు విద్యార్థినులు మూడు బంగారు పతకాలను, మూడు వెండి పతకాలను సాధించారు. వి.రమాదేవి సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం, జూనియర్ విభాగంలో వెండి పతకం సాధించింది. అలాగే శ్రీలక్ష్మి సీనియర్ విభాగంలో బంగారు పతకం సాధించింది.శ్రీపాద శ్రీజ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పోటీల్లో పాల్గొని యూత్ విభాగంలో బంగారు పతకం, జూనియర్ విభాగంలో వెండి, సీనియర్ విభాగంలో మరో వెండి పతకాన్ని సాధించింది.ఈ ముగ్గురు విద్యార్థినులను చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ చాన్సలర్ ప్రశాంత్‌కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ అభినందించారు. కోచ్ అర్జున్‌ను, స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణను ప్రశంసించారు.

**సెంచూరియన్‌లో సఖి సమావేశం :** సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో శనివారం సిఎస్ఆర్ క్లబ్ ఆద్వర్యంలో సఖి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని అన్నారు. ఎదిగే వయసులో పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు,యునిసెఫ్ సీనియర్ కన్సల్టెంట్ శ్రీలత మాట్లాడుతూ యోగా, శారీరక వ్యాయామం చేయడం వల్ల రోగాలకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ కార్య్కరమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, సిఎస్ఆర్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణి, అలనా తో పాటు నేచర్ ఎన్‌జిఓ ప్రతినిధులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో ఘనంగా వీడ్కోలు



దత్తిరాజేరు, ఆగస్టు 31 ప్రభాతవార్త :

మండలంలోని కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పర్యవేక్షకురాలు కె.రత్నమ్మ పదవి విరమణ సందర్భంగా వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర పి.స్రవంతి డాక్టర్ కె.రఘు, సూపర్‌వైజర్స్ సి.హెచ్.ఓ శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రత్నమ్మ సేవలు మరువలేనివని ఆమె 32 సంవత్సరాలు వివిధ పిహెచ్‌సిలో సేవలందించి అధికారులు సిబ్బంది, ప్రజలు దగ్గర మన్ననలు పొందారు. మిగిలిన జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు లోకేష్‌లు ప్రశంస



చీపురుపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను, పార్టీ ఆశయాలను, తన సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో నియోజకవర్గంలోనే టాపర్‌గా నిలిచిన చీపురుపలి మండల గొల్ల ముగాం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గడి సన్యాసప్పలనాయుడు ఆ పార్టీ జాతీయ ప్రదాన అధ్యక్షుడు ముఖ్మంత్రి చంద్రబాబునాయుడుతో పాటు ఆపార్టీ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ నుంచి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆరు క్షల 26 వే పాయింట్లతో ప్రథమ లిస్టులో నిలిచిన గడి సన్యాసప్పలనాయుడు సేవలను అబినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ స్వయంగా సంతకాఉ చేసిన ప్రశంస పత్రాన్ని చీపురుపలి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కళా వెంకట్రావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పార్టీ విస్తృత అభివృద్దికి యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు మల్లిక్‌నాయుడు, సాథనిక నాయకులు మాజీ ఆర్‌ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, రౌతు కామునాయుడు, గరివిడి మండల నాయకులు పైల బలరాం, సారిపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే లోకం మాధవి



భోగాపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

మండలంలోని ముక్కాంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పెన్షన్ల పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్ళి ఒక వైపు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కర్రోతు సత్యం, జనసేన వందనాల రమణ, మండల కోఆర్డినేటర్ పల్ల రాంబాబు, మండల సీనియర్ నాయకులు పరుపుల సుధాకర్, పల్లంట్ల జగదీష్, మైలపల్లి అప్పలకొండ, నర్సింహులు, కర్రోతు శ్రీను, గురుమూర్తి, సూరిబాబు, రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వచ్ఛత పక్వాడా

మెరకముడిదాం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

మండలంలోని ఉన్న అన్ని పాఠశాలల్లో నేటి నుంచి 15వ తేదీ వరకు స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి ఎం.చంద్రశేఖరరావు అన్నారు. సెప్టెంబర్ 1న ప్రతిజ్ఞ, 2న తల్లిదండ్రుల సమావేశం, 3న పారిశుద్ధ్యం జాగ్రత్తలు, 4న గ్రామ సందర్శన 6న నీటి సంరక్షన్ 7న నీటి పరిశుభ్రతపై పోటీలు, 9న చేతులు శుభ్రత, 11న వ్యక్తిగత పరిశుభ్రత, 12న స్వచ్ఛ పక్వాడా ఎగ్జిబిషన్ 13,14 తేదీల్లో భవిష్యత్ ప్రణాళిక, 15వ బహుమతులు ప్రదానం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క పాఠశాల ప్రదానోపాధ్యాయుడు కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాల్సిందిగా అన్ని పాఠశాల ప్రదానోపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారి ఆదేశించారు.

## సామాజిక పెన్షన్ పంపిణీ

బలిజిపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :

మండలంలోని అరసాడ గ్రామంలో సామాజిక పెన్షన్ పంపిణీ నిర్వహించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 31 పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఉదయం ఆరు గంటల నుంచి ఇంటి వద్దకు వెళ్ళి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యకర్తలు పెద్దలు పెన్షన్ కార్యక్రమాల్లో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. అరసాడలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై ధ్వజమెత్తిన వైస్ చైర్‌పర్సన్



ఇచ్ఛాపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

మున్సిపల్ అధికారుల తీరుపై వైస్ చైర్ పర్సన్లు లాబాల స్వర్ణమణి, ఉలాల భారతి దివ్యలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చైర్‌పర్సన్ పిలక రాజ్య లక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరి గింది. ఎమ్మెల్యే బెందాళం అశోక్ శుక్రవారం ఫకీరు పేటలో చేపట్టాల్సిన రోడ్డు శంకుస్థాపన అర్ధాంత రంగా వాయిదా వేయడంపై వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కమిషనర్ ఎన్.రమేష్ వ్యవహార శైలిపై మండిపడ్డారు. ముందుగా సమాచారం ఇచ్చి తాను వార్డు ప్రజలతో ఏర్పాట్లు చేసుకుంటే వాయిదా వేసిన విషయం తనకు ఎందుకు తెలియపర్చలేదని అన్నారు. ఇదే విషయమై చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అనుసరించిన వ్యవహారంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకానొక దశలో చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌ల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. మున్సిపాలిటీలో కుక్కలను పట్టేందుకు ఐదుగురు కౌన్సిలర్లుతో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. అన్న క్యాంటీన్ పనులను నామినేషన్ పద్ధతిలో కేటాయించడంపై వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి డీసెంట్ అందజేశారు. అన్న క్యాంటీన్‌లకు తాను వ్యతిరేకం కాదని 5లక్షల రూపాయల పని నామినేషన్ పద్ధతిలో ఎలా కేటాయిస్తారని నిలదీశారు. మాస్టర్ ప్లాన్ ఆమోదంపై కౌన్సిల్‌కు సమాచారం ఇవ్వకుండా ఎలా పొందుపర్చారని టిపిఎస్ సూర్యనారాయణపై ధ్వజమెత్తడంతో ఈ అంశాన్ని కూడా వాయిదా వేశారు. మున్సిపాలిటీలో ఆవుల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య కోరారు. కాలువల్లో పూడికతీత పనులకు కౌన్సిలర్లుకు సమాచారం లేకుండా అనవసరమైన చోట పనులు చేపట్టడంపై దాఖలైన టెండర్లుపై వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి డీసెంట్ అందజేశారు. మున్సిపాలిటీలో టాయ్‌లెట్లు మరమ్మతులకు 11.50లక్షలు, గేట్లు ఏర్పాటు చేయుటకు 14 లక్షల నాన్ ప్లాన్ గ్రాంటు నిధులు కేటాయించడంపై ఇరువురు వైస్‌చైర్‌పర్సన్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు జగన్, లీలారాణిలు కూడా అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ రెండు అంశా లను వాయిదా వేసినట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని, స్మశానవాటిక అభివృద్ధి చేయాలని కౌన్సిలర్ లీలారాణి కోరారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా ఎం.రాంబాబు పేరును కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ ప్రతిపాదించగా మెజార్టీ కౌన్సిల్ సభ్యులు మద్ధతు తెల్పడంతో రాంబాబును స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమిస్తూ చర్యలు తీసుకున్నారు. మున్సిపాలిటీలో పన్ను వేసేందుకురెండేళ్లుగా ఎందుకు తిప్పుతున్నారని లబ్ధిదారులతో సహా కౌన్సిల్ సమావేశానికి వచ్చి ఫిర్యాదు చేయడంతో వైస్‌చైర్‌పర్సన్ భారతిదివ్య నిలదీశారు. లంచం ఇస్తేనేపనులు అవుతున్నాయని లంచం కావాలంటే చెప్పాలని అనడంతో కమిషనర్‌కు, వైస్‌చైర్‌పర్సన్‌కు మళ్లీ వాగ్వివాదం చోటు చేసుకుంది. అవసరమైతే కోర్టుకు వెళ్లండని అనడంతో కోర్టుకు ఈడ్చుతానని, అధికారుల భరతం పడతానని వైస్‌చైర్‌పర్సన్ అన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్



ఆముదాలవలస, ఆగస్టు 31 ప్రభాతవార్త :

డిప్యూటీ సీఎం కె.పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వారోత్స వాల్లో భాగంగా తోటవాడ గ్రామంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు కొత్తకోట నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జనసేనపార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. పార్టీ బలోపేతానికి, జనసేన సభ్యత్వాన్ని ఘనంగా చేపట్టినట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి వైద్యానికి అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బురిడి క్రాంతికుమార్, టీడీపీ, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆముదా వలస మున్సిపాలిటీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా శనివారం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రామ్మోహన రావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మజ్జి రాంబాబు, ఎస్.గణేష్, జి.కోటేష్, జి.అశోక్, టి.రమణ, మన్మథ, సాయి, సీతారాం, జనసైనికులు, పవన్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



జలుమూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త :

మండలంలో అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ప్రధానంగా ఓపి రిజిష్టర్, సిబ్బంది హాజరు పట్టిక తనిఖీ చేశారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రబలుతున్న వ్యాధులు పట్ల ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని వైద్యాధికారి ప్రసన్నలక్ష్మిని సిబ్బందిని కోరారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను వైద్యాధికారిణిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మీటింగ్‌హాలు, లేబరేటరీ గదులు విస్తరించవల్సిన ఆవశ్యకత ఉందని మెడికల్ ఆఫీసర్ ప్రసన్నలక్ష్మి తెల్పగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి స్పందించి సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సిబ్బంది పనితీరు పట్ల ఎమ్మెల్యే సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలమల చంద్రభూషణరావు, సర్పంచ్‌లు బగ్గు గోవిందరావు, పంచిరెడ్డి రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## కుమార్‌నాయక్‌కు 'ఉద్దానం బంధు' అవార్డు



కాశీబుగ్గ, ఆగస్టు 31 ప్రభాతవార్త :

ప్రముఖ జానపద కళాకారులు కుమార్‌నాయక్‌కు ఉద్దానం సాహితి సంస్కృతి వేదిక 'ఉద్దానం బంధు' అవార్డుతో సత్కరించనుంది. ఉత్తరాంధ్ర జానపద కళా రూపాల పరిరక్షణలో ఆయన చేస్తోన్న సేవలను గుర్తించి ఈ అవార్డు బహుకరిస్తున్నట్లు వేదిక అధ్యక్షులు లండ రుద్రమూర్తి తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడులో నిర్వహించే ఒక కార్యక్రమంలో ఈ అవార్డు అందజేస్తున్నట్లు రుద్రమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కవి సమ్మేళం, పాటల పోటీ, నృత్య ప్రదర్శనలు ఉంటాయని రామకృష్ణ అంబటి పర్యవేక్షణలో జరిగే ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ సరిత కరుణాకర్, గౌరవ అతిథులుగా చిక్కోలు జానపద కళావేదిక అధ్యక్షులు రాపాక ధనరాజు, ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, వజ్రపుకొత్తూరు సర్పంచ్ ప్రతినిధి గురయ్యానాయుడు, సర్పంచ్ వంక చిరంజీవి, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ జుత్తు నీలకంఠం, కళాకారులు కొండప్ప, వెంకటరావు, గంగ రాజు, ఎంపీటీసీ కొవిరి భాగ్యవతి, గ్రామ అభివృద్ధి సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



ఇచ్ఛాపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకరోజు ముందుగానే పింపణీ చేశారు. 21వ వార్డులో కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ యాదవ్ పింఛన్లు పంపిణీని పర్యవేక్షించారు. తహశీల్దార్ వెంకటరావు బాలకృష్ణాపురం, మండపల్లి గ్రామాల్లో పింఛన్లు పంపిణీ పరిశీలించారు. నీలాపుపుట్టుగలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు, నరేంద్ర, మోహనరావు, విశ్వనాథం పాల్గొన్నారు. 11వ వార్డులో కౌన్సిలర్ ఆశి లీలారాణి పింఛన్లు పంపిణీ చేశారు. 16వ వార్డులో మాజీ కౌన్సిలర్ నాగరాజుపాత్రో పింఛన్లు పంపిణీ చేశారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ



రణస్థలం, ఆగస్టు 31, ప్రభాతవార్త :

మండలంలోని బంటుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్లను సర్పంచ్ నడుకుడిటి రజినీ ఎన్‌ఈఆర్ శనివారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌లు ఇద్దరూ ఇంటి పెద్ద కొడుకులు వలే ప్రతీ నెలా1వ తేదీన ఫించన్లు అందజేసి ఆదుకుంటున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిపాలెం సర్పంచ్ ఆకుల రవికుమార్, పంచాయతీ కార్యదర్శి కె.గోవిందరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకుతో టయోటా కిర్లోస్కర్ మోటార్స్ భాగస్వామ్యం

టెక్కలి, ఆగస్టు 31, ప్రభాత వార్త :

టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) నేడు వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం , టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం అని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సంస్థ యొక్క సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలిపారు.

## యాంత్రీకరణ సాగుతో అధిక దిగుబడులు



ఆముదాలవలస, ఆగస్టు 31 ప్రభాతవార్త :

ఆముదాలవలస పట్టణంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ యాంత్రీకరణపై యువ రైతులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వ్యవసాయ, ఉద్యాన పంటలలో ఉపయోగించే వివిధ పరికరాలు, యంత్రాలపై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామీణ యువతకు వ్యవసాయ యంత్రీకరణలో ఉన్నటువంటి అన్ని మెలకువలను వారం రోజుల పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, శాస్త్రవేత్తలతో తరగతులు నిర్వహించడం జరుగుతుందని విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.నీలవేణి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో ఉపయోగించే వివిధ యంత్రాలు వాటి పనితీరు, వాటిని ఏ విధంగా పరిరక్షించుకోవాలన్న విషయాలపై కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపూడి నుంచి వ్యవసాయ ఇంజనీరింగ్ శాస్త్రవేత్త ఈఆర్‌పి బాబు యువ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ రైతులు ఇటీవల జరిగిన యాంత్రీకరణ మేళాలో కూడా పాల్గొని వివిధ యంత్రాలను, వ్యవసాయ పరిశోధనా స్థానం రాగోలు పొలాలను సందర్శించారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న వ్యవసాయ యంత్ర పరికరాలపై, ఉద్యానయంత్ర పరికరాలపై సేద్యవిభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్, ఉద్యాన విభాగం శాస్త్రవేత్త డాక్టర్ వి.హరికుమార్ రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయం, ఉద్యాన పంటలలో ఉపయోగించే వివిధ పిచికారీ యంత్రాలు, స్ప్రేయర్లు, డ్రోన్లు, పిచికారి చేసేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.అనూష వివరించారు. యాంత్రీకరణలతో వ్యవసాయ సాగు చేయడం వలన తక్కువ పెట్టుబడి ఖర్చవుతుందని రైతులకు వివరించారు. తక్కువ సమయంలో వ్యవసాయ సాగు చేసి ఖర్చులను అధిగమించుకోవడానికి రైతులకు ఉపయోగకరంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## 15 వేల తమలపాకులతో ఆంజేయస్వామికి పూజలు



వీరఘట్టం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో శనివారం వయన తేజ పూజ కార్యక్ర మాన్ని వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞకర్త ఎస్‌వి ఎల్‌ఎన్ శర్మయాజీ నేతృత్వంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరపూజ, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీప్రసన్నాంజనేయస్వామికి 15వేలు తమలపాకులు, అయిదు వందల యాభై నిమ్మకాయలు, సింధూరం, పంచామృతాభిషేకాలు, పలు రకాల పండ్లుతో స్వామి వారికి నివేదన చేసి ప్రత్యేకపూజలు జరిపారు. వయన తేజ పూజా కార్యక్రమాలను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగ కర్త మరియు అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్‌విఎల్‌ఎన్ శర్మయాజీ సంపూర్ణ సహాయ సహకారాలతో గురుగుబిల్లికి చెందిన అర్చకులు నేతేటి ప్రసాదరావుశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు చేయడం వల్ల అనుకున్న కోరికలు నెరవేరుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాలకొండ, గంగంపేట, మందస, అంబకండితో పాటు ఒడిస్సా రాష్ట్ర రాయగడ, గుణుపూర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఉచిత ప్రసాదంను అందజేశారు.

## ఇచ్ఛాపురంలో 13.6 ఎంఎం వర్షపాతం నమోదు



ఇచ్ఛాపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

ఇచ్ఛాపురంలో గడచిన 24 గంటల్లో 13.6 ఎంఎంల వర్షపాతం నమోదైనట్లు తహ శీల్దార్ ఎన్.వెంకటరావు చెప్పారు. ఈ మేరకు డొంకూరులో పర్యటించి సముద్రతీరాన్ని పరిశీ లించారు. అక్కడే ఉన్న తుపాన్ షెల్టర్లును పరిశీలించి మత్స్యకారులకు వేటకు వెళ్లరాదని సూచించారు. పునరావాస కేంద్రంలో విద్యుత్, తాగునీరు, ఆహారం అందుబాటులో ఉంచాలని ఆదేశిం చారు. తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు పది మంది వీఆర్వోలకు ఆర్‌ఐలు, డీటీలతో కంట్రోల్ రూం ఏర్పాటు పనులు పర్యవేక్షించారు. రూరల్ ఎస్సై శ్రీనివాస రావు పునరావాస కేంద్రాలను పరిశీలించారు.

## గుడ్లవల్లేరు సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి : పిడిఎస్‌యు



కాశీబుగ్గ, ఆగస్టు 31 ప్రభాతవార్త :

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సంఘటనపై పూర్తిస్థాయి సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవా లని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యా సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కృష్ణా జిల్లా గుడ్ల వల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాలు ఏర్పాటు తీవ్ర ఆందోళనకు గురి చేసిందని, దేశంలో విద్యార్థినిలకు, మహిళలకు రక్షణ కరువవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీడియోలు రికార్డు చేయబడ్డాయనే అనుమానాలు కూడా కళాశాల విద్యార్థిని విద్యార్థులు లేవనెత్తారని, వీటిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినిలను, స్త్రీలను వ్యాపార వస్తువుగా మార్చుతున్న విష సంస్కృతికి మూలాలైన అశ్లీల చిత్రాలు, సాహిత్యం, సినిమాలు, డ్రగ్స్ వంటి వాటిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని డిద్యార్థినిలకు రక్షణ కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తోంది.

## జీఓ నెంబరు 117ని రద్దు చేయాలి



నరసన్నపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :

యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు నరసన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తికి నరసన్నపేట నియోజకవర్గ ఉపాధ్యాయులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేయడమైంది. విద్యాశాఖామంత్రి అధికారం లోకి వచ్చిన వెంటనే 117 జీఓ రద్దు చేస్తామన్నారు. దీని ప్రాప్తికి వెంటనే జీవో రద్దు చేయాలని, ప్రతి గ్రామంలో ఒకటి నుంచి 5 తరగతులు ఉండేటట్లుగా ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని, రాష్ట్రమంతా ఒకే సిలబస్ ఉండేలా చూడాలని, ఉపాధ్యాయులను మెథడాలజీ పేరుతో వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేయడం సరికాదని ఖాళీ స్థానాలలో ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని కోరడమైంది. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ విద్యాశాఖ మంత్రితో మాట్లాడి నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కె.వైకుంఠరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.దమయంతి, పోలాకి మండల అధ్యక్షుడు కార్యదర్శులు ఎస్.రాజేష్, పి.ఉమాభాస్కర్, నరసన్నపేట ప్రధాన కార్యదర్శి కె.ఆదినారాయణ, ఏఆర్‌ఆర్ భూషణ్‌రావు, సునీల్, గౌతం తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన తెదేపా సీనియర్ నాయకులు జగన్నాథం



రణస్థలం, ఆగస్టు 31, ప్రభాతవార్త :

రాష్ట్రమంత్రి నారా లోకేష్ ను విశాఖపట్నంలో ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిసిని జగన్నాథం నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేయాలని మంత్రి లోకేష్ ఆయనుకు సూచించారు.

## ఉద్దానం హెల్పింగ్ సొసైటీ భరోసా కార్యక్రమం



కాశీబుగ్గ, ఆగస్టు 31 ప్రభాతవార్త :

వజ్రపుకొత్తూరు మండలం బైపల్లి గ్రామానికి చెందిన తామాడ నిరంజన్ (28)కు ఒక పెయింటర్‌గా పని చేస్తూ ఒక్కరి కష్టంతో తల్లి మరియు తమ్ముడు అర్జున్‌కు చదివిస్తున్నాడు. విధి ఆడే ఆటలో నిరంజన్‌కు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో కుడికాలుకు ఆపరేషన్ జరిగింది. తలపైన కూడా సుమా రుగా 20 కుట్లు కూడా వేశారు. తనకు ఉన్న ఆర్థికపరిస్థితి సరిలేని కారణంగా ఉద్దానం హెల్పింగ్ సొసైటీ వారికి సహాయం కోరారు. స్పందించిన ఉద్దానం హెల్పింగ్ సొసైటీ సభ్యులు తమ వంతు సహాయంగా దాతలు యొక్క సహకారంతో 12వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుహెచ్‌ఎస్ అధ్యక్షులు బత్తిని తిరుపతి, ఉపాధ్యక్షులు కొయ్యల చంటి, ఇన్‌చార్జ్‌లు ఝాన్సీ, సైనీ, శాంతి, కారాడ కుమార్, గర్తం పుష్ప, గర్తం అజయ్ గ్రామ యువత పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



కొత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీల్లో ఒకటైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కొత్తూరు మండలం ఓంద్రుజోల పంచా యతీలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపి ణీలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొని పలువురు లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లప్పుడూ పింఛను దారుల యోగ క్షేమాలు గురించి ఆలోచించే ప్రభుత్వం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అనంతరం హరితాంధ్ర కోసం అడుగేద్దాం కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పలు రకాల మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఓంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు ఈశ్వరి, నాగేంద్ర, తెదేపా నేతలు ఎల్.తులసివరప్రసాదరావు, మాతల గాంధీ, అగతముడి మాధవరావు, అరుణ్‌కుమార్ నాగల్ల అప్పన్న, ఎంపీడీఓ ఎం.పావని, ఈఓపిఆర్‌డి బివిఆర్ ప్రసాదరావు, సచివాలయ కార్యదర్శి గవర ఢిల్లేశ్వరరావులతో పాటు పలువురు దేశం నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసనసభాపతి



ఆముదాలవలస, ఆగస్టు 31 ప్రభాతవార్త :

ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని చింతాడ మరియు కృష్ణాపురం గ్రామాల్లో పలు కుటుంబాలను మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పరామర్శించారు. చింతాడ గ్రామంలో బోర చిన్నంనాయుడు మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. అతని కుటుంబాన్ని పరామర్శించిన తమ్మినేని సీతారాం మృతికి గల కారణాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కృష్ణాపురం గ్రామానికి చెందిన కూన ఉపేంద్ర ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని తమ్మినేని పరామర్శించారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేనితో పాటు బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పొన్నాడ చిన్నారావు, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామూహిక నీమాస్త్రం తయారీపై అవగాహన



కొత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త :

కొత్తూరు మండలంలోని కర్లెమ్మ గ్రామంలో పలువురు రైతులతో శనివారం ఐటీడీఏ ముస లయ్య, డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణల ఆధ్వర్యంలో 200 లీటర్ల నీమాస్త్రం తయారు చేసినట్లు స్థానిక విలేకర్లకు ఎంటి సూర్యనారాయణ తెలిపారు. ముందుగా రైతుల వెరిఫికేషన్‌లో భాగంగా రైతులను మరియు మహిళా రైతులను కలిసి ఎంతెంత విస్తీర్ణంలో ప్రకృతి సేద్యం చేస్తున్నారు. ఎటువంటి కషాయాలు వాడుతున్నారు, ఎంత దిగుబడి వచ్చిందన్న అంశాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. భూమి కలిగిన రైతులందరూ ప్రకృతి వ్యవసాయం పద్ధతిలోనే సాగు చేయాలని వివరించారు. వీటితో పాటు రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో రసాయన ఎరువులు, పురుగు మందులు వ్యవసాయ విడనాడాలని, రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం నీమాస్త్రం తయారీ మరియు దాని ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఎ ముసలయ్య, డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసీఆర్‌పిలు స్వాతి, రమణమ్మ, భూదేవి, చిన్నాలతో సహా పలువురు రైతులు హాజరయ్యారు.

## జీవ వైవిధ్యానానికి తీవ్ర నష్టం కలిగించే వయ్యారి భామ



కాశీబుగ్గ, ఆగస్టు 31 ప్రభాతవార్త :

ఎన్నిసార్లు పీకినా మళ్లీ మళ్లీ పెరిగి, వదలని వయ్యారిభామ కలుపు మొక్కలు వలన స్థానిక మొక్కల వైవిద్యానికి తీవ్ర నష్టం జరుగుతుందని వయ్యారిభామ అవగాహన వారోత్సవాలు పురస్కరించుకుని శనివారం పలాస మండలం లోని బ్రాహ్మణతర్లా హైస్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని జాతీయ హరిత దళం క్లబ్, జూనియర్ రెడ్‌క్రాస్ క్లబ్‌ల ఆధ్వ ర్యంలో విద్యార్థులు వయ్యారిభామ వదలను మామ అనే నినాదంతో పాఠశాల ఆవరణలో పెరిగిన వయ్యారిభామ కలుపు మొక్కలను పీకి కాల్చివేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ మొక్క శాస్త్రీయనామం పార్థినీయం హిస్టరో ఫోరస్. స్థానికంగా క్యారెట్ గడ్డి, నక్షత్ర గడ్డి, ముక్కుపుడక గడ్డి ఇలా చాలా పేర్లతో పిలుస్తారు. 1956లో అమెరికా నుంచి దిగుమతి చేసుకున్న గోధుమ విత్తనాలతో పాటు ఇవి మనకు వచ్చాయి. వీటికి మొలకెత్తే సామర్థ్యం ఎక్కువ. అందుకే దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించి ఇప్పుడో పెద్దసమస్యగా తయారైంది. ఇవి అన్ని ప్రాంతాల్లో విస్తరించడం వలన స్థానికంగా పెరిగే ఔషద, వన్య మొక్కలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. తద్వారా మన ప్రాంత జీవ వైవిద్యం నాశనం అవు తుందని అందుకే వీటిని విత్తనాలు ఏర్పడక ముందే పీకి కాల్చివేయాలని అన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఎస్‌వి రమణారావు, ఎన్జీసీ క్లస్టర్ కోఆర్డినేటర్ కొయ్యల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగ్గా ఉపాధ్యాయ సిబ్బంది అప్పన్న, ఈశ్వరరావు, మధుబాబు, రమేష్, సుధాకుమారి, రజనికుమారి, జ్యోతమ్మ, కోటేశ్వరరావు, రవితేజ, తులసిరాణి పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి

కొత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాలతో సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందే వృద్ధులు, వితంతు, వికలాంగ పింఛన్లను కొత్తూరు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకర్ పంపిణీ చేశారు. ఈ మేరకు తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకర్ మండలంలోని మెట్టూరులో పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

## రాష్ట్రమంత్రి లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

విశాఖపట్నంలో ఎన్టీఆర్ భవన్‌లో రాష్ట్రమంత్రి వర్యులు నారా లోకేష్ ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ కు నియోజకవర్గం పరిధిలో ఉన్న అంబేద్కర్ యూనివర్శిటీ మరియు ఐఐఐటీ వంటి విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే వివరించారు.త్వరలోనే నియోజకవర్గ పర్యటనకు వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యేకు మంత్రి హామీ ఇచ్చారు. ఆయన వెంట పలువురు నియోజవర్గ నాయకులు ఉన్నారు.

## నిరుపేదలకు 'శ్రేయ ఫౌండేషన్' సహాయం

గార, ఆగస్టు 31, ప్రభాత వార్త :

సంపాదనలో ఎంతో కొంత నిరుపేదలకు ఇవ్వడంలో సంతృప్తి ఉంటుంది. ఆ సంతృప్తిని ఎంత పెట్టినా కొనలేం. సామాజిక బాధ్యతను తమ కర్తవ్యంగా భావించిన 'శ్రేయ గ్రూప్ ఆఫ్ కంపెనీలు' ఔదార్యం చూపించాయి. కస్టమర్లు, ఉద్యోగులకు వెన్నుదన్నుగా నిలిచాయి. ఈ మేరకు ముంబైలోని రాడిసన్ బ్లూ హొటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శ్రేయ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా కస్టమర్లు, ఆర్థికంగా వెనుకబడిన ఉద్యోగులకు మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా శ్రేయ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, శ్రేయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ హేమంత్ కుమార్ రాయ్ మాట్లాడుతూ ప్రధానంగా నాలుగు ప్రోగ్రామ్‌ల ద్వారా సేవ చేసేందుకు ముందుకు వచ్చామన్నారు.

# ఇక ఒకే ఓవర్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ క్యాన్సిల్!

## రెండు బౌన్సర్‌లను బౌల్డ్ చేయడం రద్దు

## బౌలర్లకు భారత్ క్రికెట్ బోర్డు ఝులక్

## ఐపిఎల్ మెగా వేలానికి ముందే షాకింగ్ న్యూస్



**ఢిల్లీ:** మెగా వేలానికి ముందే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నిబంధనల్లో మార్పులు చేసేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయం తీసుకోనుంది. ఆటను ఆసక్తికరంగా మార్చేందుకు ఐపీఎల్-2024లో రెండు మార్పులు తీసుకొచ్చింది. ఒకే ఓవర్‌లో ఇంపాక్ట్ ప్లేయర్, రెండు బౌన్సర్‌లను బౌల్డ్ చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఇంపాక్ట్ ప్లేయర్ జట్టుకు అదపు ఆటగాడిని ఆడే అవకాశం ఇవ్వగా, బౌలర్లకు రెండు బౌన్సర్ల రూపంలో పెద్ద ఆయుధం లభించింది. అయితే ఈ నియమాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ఇంపాక్ట్ ప్లేయర్ నియమం ఆట సమతుల్యతకు భంగం కలిగిస్తోందనే వాదన తెరముందుకు వచ్చింది. ప్రధానంగా ఇంపాక్ట్ ప్లేయర్ నియమాన్ని తొలగించాలనే డిమాండ్ వచ్చింది. దీంతో ఇప్పుడు ఈ రెండు నిబంధనలను భారత్ క్రికెట్ బోర్డు మరల సమీక్షిస్తోంది. ఈ రెండు నిబంధనలను తొలగిస్తే అది బ్యాట్స్‌మెన్‌పై ప్రభావం చూపుతుందని, కానీ ఖచ్చితంగా బౌలర్ల చేతి నుండి పెద్ద ఆయుధం పోతుంది. కాగా టీ20 అనేది బ్యాట్స్‌మెన్‌ల ఫార్మాట్ అని నమ్ముతుంటారు. బౌలర్లు తమను తాము రక్షించుకునేందుకు చాలా తక్కువ అవకాశాలు కలిగి ఉంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని భారత్ క్రికెట్ బోర్డు ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ టొమెస్టిక్ టి20 టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం ఈ నియమాన్ని తీసుకొచ్చింది. బౌలర్లను ఒకే ఓవర్లో రెండు బౌన్సర్లు వేయడానికి అనుమతించడం ద్వారా ప్రయోగాలు చేసింది. దీన్ని క్రికెటర్లు ఘనంగా స్వాగతించారు. అక్కడ విజయం సాధించిన తర్వాత, దీన్ని 2024 ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అమలు చేసింది. అయితే అంతర్జాతీ య క్రికెట్‌లో ఒక బౌన్సర్ మాత్రమే అనుమతించనున్నారు. అందుకే ఇప్పుడు వాటిని తొలగించాలని క్రికెట్ బోర్డు ఆలోచన చేస్తోంది. అయితే ఒకవైపు ఇద్దరు బౌన్సర్ల నిబంధనను స్వాగతించగా, ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనపై మాత్రం దుమారం రేగింది. దీంతో 12 మంది ఒకే మ్యాచ్‌లో ఆడగలిగారు. అదే సమయంలో బౌలర్లు కూడా ఘోర పరాజయం పాలయ్యారు. అందుకే ఇండియన్ ప్రీమియర్ లీగ్ చివరి సీజన్‌లోనూ అత్యధిక స్కోరింగ్ నమోదైంది. అయితే ఈ నింధనలపై చాలా వివాదాలు రావడంతో భారత్ క్రికెట్ బోర్డు వీటిపై సమీక్షిస్తోంది.



## బుచ్చిబాబు టోర్నీలో తమిళనాడు ఘన విజయం

**ఢిల్లీ:** దేశవాళ్లీ టోర్నమెంట్ అయిన బుచ్చిబాబు టోర్నీ-2004లో స్టార్లతో కూడిన ముంబై క్రికెట్ జట్టు దారుణ పరాభవానికి గురైంది. తమిళనాడు నిర్దేశించిన 510 పరుగుల భారీ ఛేదనలో ముంబై 223 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో తమిళనాడు 286 పరుగుల తేడాతో ఘన విజయం నమోదు చేసి సెమీ ఫైనల్స్‌లోకి అడుగు పెట్టింది. ముబయి జట్టులో టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. ఈ టోర్నీలో ముంబైకి ప్రాతినిధ్యం వహిస్తున్న అయ్యర్ తమిళనాడు క్రికెట్ అసోసియేషన్‌తో జరిగిన మ్యాచ్‌లో తీవ్ర నిరాశపరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి ఔటయిన శ్రేయస్ రెండో ఇన్నింగ్స్‌లో 22 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు. మరోవైపు తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగులకే పరిమితిమైన సూర్యకుమార్ యాదవ్ ఈ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు రాలేదు. ఇక సర్ఫరాజ్ డకౌట్ అయ్యాడు. ముంబై జట్టు బ్యాటర్లలో షామ్స్ ములానీ 68 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. తమిళనాడు బౌలర్లలో అచ్యుత్ 3 వికెట్లు, సాయి కిషోర్ 3 వికెట్లు తీశారు.

## బ్యాడ్మింటన్‌లో భారత్ పతకం ఖాయం

**ఢిల్లీ:** పారాలింపిక్స్-2024లో భారత్ బ్యాడ్మింటన్ ప్లేయర్లు అదరగొట్టారు. సుహాస్ యతిరాజ్, సుకాంత్ కదమ్ ఇద్దరూ ఎస్‌ఎల్-4 విభాగంలో సెమీ ఫైనల్‌కు చేరుకుని దేశానికి పతకం ఖాయం చేశారు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఎస్‌ఎల్-4 విభాగంలో సుకాంత్ థాయ్‌లాండ్‌కు చెందిన ప్లేయర్ సిరిపోంగ్ టీమ్రరోమ్‌ను ఓడించి గ్రూప్ బిలో చివరి నాలుగు స్థానాల్లో నిలిచాడు. అంతకు ముందు తన మొదటి గ్రూప్ మ్యాచ్‌లో మలేషియాకు చెందిన అమీన్ ఎమ్‌హెచ్‌డి బుర్హానుద్దీన్‌ను ఓడించాడు. టాప్ సీడ్ సుహాస్ తన గ్రూప్-ఎలో ఇండోనేషియాకు చెందిన హిక్మత్ రామ్దిని, కొరియాకు చెందిన క్యుంగ్ షిన్‌లను ఓడించి సెమీస్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకున్నాడు. రెండు సెమీ ఫైనల్ మ్యాచ్‌లు సెప్టెంబరు 1వ తేదీన జరుగనున్నాయి. కాగా సుహాస్ యతిరాజ్, సుకాంత్ కదమ్ ఇద్దరు షట్లర్లు సెమీస్‌లో పోటీ పడనున్నారు. గెలిచిన వారు ఫైనల్‌కు వెళ్తారు. దీంతో స్వర్ణం కాని, రజతం కాని భారత్‌కు ఖాయమనేది తేలిపోయింది. సెమీస్‌లో ఓడిపోయిన ఆటగాడు మూడో స్థానం కోసం కాంస్య పతక పోరుకు సిద్ధమవుతాడు. దీని ప్రకారం భారత్‌కు బ్యాడ్మింటన్‌లో రెండు పతకాలు వచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. కాగా ఇప్పటికే పారాలింపిక్స్‌లో శుక్రవారం ఒక్క రోజునే భారత్ 4 పతకాలను గెలుచుకుంది. వాటిలో మూడు షూటింగ్ విభాగంలోను, ఒకటి పరుగు విభాగంలో వచ్చాయి. ఈ నాలుగింటిలో ఒకటి స్వర్ణం కాగా, మరొకటి రజతం, రెండు కాంస్య పతకాలు ఉన్నాయి. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ ఎస్‌హెచ్-1లో అవని లేఖరా స్వర్ణ పతకం, ఇదే విభాగంలో మోనా అగర్వాల్ కాంస్య పతకం, పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్-1 ఈవెంట్‌లో మనీష్ నర్వాల్ రజత పతకం, 100 మీటర్ల 135 విభాగం పరుగులో ప్రీతి పాల్ కాంస్య పతకాన్ని సాధించారు.

## యుఎస్ ఓపెన్‌లో ఒలింపిక్ విజేతలకు ఝులక్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక యుఎస్ ఓపెన్‌లో సంచలనాల పర్వం కొనసాగుతోంది. పారిస్ ఒలిపిక్స్-2024లో పతకాలు కొల్లగొట్టిన ముగ్గురు ప్రపంచ టాప్ క్రీడాకారులు అనూహ్యంగా గ్రాండ్‌స్లామ్ నుండి నిష్క్రమించారు. తొలుత పారా ఒలింపిక్స్‌లో రజత పతక విజేత, ప్రపంచ టెన్నిస్ సంచలనాలకు కేరాఫ్ అయిన కార్లోస్ అల్కరాజ్ రెండో రౌండ్‌లోనే ఓటమి పాలవ్వగా, ఆ షాక్ నుండి తేరుకునే లోపే పారిస్ ఒలిపింక్స్‌లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన టాప్ సీడ్ ఒవాక్ జకోవిచ్ సైతం పరాజయం పాలయ్యాడు. ఇక కాంస్య పతకంతో మెరిసిన లొరెంజో ముసెట్టి ఖేల్ కూడా మూడో రౌండ్‌లోనే ముగిసింది. ఫేవరెట్‌గా యూఎస్ ఓపెన్‌లో అడుగు పెట్టిన అల్కరాజ్ 74వ ర్యాంకర్ బోటిక్ చేతిలో ఓటమి చెంది బిత్తరపోగా, ఆస్ట్రేలియా కెరటం అలెక్సీ పాపిరిన్ పట్టుదల ముందు జకోవిచ్ తలొగ్గాడు. హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో అలెక్సీ 6-4, 6-4, 2-6, 6-4తో జకో జోరును అడ్డుకున్నాడు. అలాగే పారిస్‌లో కంచు మోత మోగించిన లొరెంజో ముసెట్టి పోరాటినిక బ్రాండన్ నకషిమ చెక్ పెట్టాడు.

## వెస్ట్ ఢిల్లీ లయన్స్ విజయం

### ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో 7 బంతుల్లో 5 సిక్స్‌లు కొట్టిన క్రిష్



**ఢిల్లీ:** ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డిపిఎల్)లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ విజయం సాధించింది. డిపిఎల్-2024 సీజన్‌కు సంబంధించి 21వ మ్యాచ్ వెస్ట్ ఢిల్లీ లయన్స్‌కు, సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్స్‌కు మధ్య జరిగింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 4 పరుగుల తేడాతో గెలుపు నమోదు చేసింది. తొలుత ఆడిన పశ్చి ఢిల్లీ జట్టు 20 ఓవర్లలో 178/5 స్కోరు చేయగా, దక్షిణ ఢిల్లీ 15 ఓవర్లు మాత్రమే ఆడగా, 123/5 స్కోరు చేసినప్పటికీ జట్టు ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. తొలుత టాస్ గెలిసి బ్యాటింగ్ ఎంచుకున్న వెస్ట్ ఢిల్లీ లయన్స్‌కు శుభారంభం లభించింది. ఓపెనర్ క్రిష్ యాదవ్ అంకిత్ కుమార్‌తో కలిసి తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అంకిత్ 21 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 28 పరుగులు చేసి ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ హృతిక్ షొకీన్ వేగంగా పరుగులు చేయడంలో విఫమయ్యాడు.


18 బంతుల్లో 16 పరుగులతో నెమ్మదిగా ఇన్నింగ్స్ ఆడాడు. అదే సమయంలో మరో ఎండ్ నుండి క్రిష్ తన తుపాన్ బ్యాటింగ్‌ను కొనసాగించాడు. చివరికి సెంచరీని కూడా సాధించగలిగాడు. క్రిష్ 68 బంతల్లో 106 పరుగులు చేశాడు. ఇందులో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు కూడా ఉన్నాయి. దీంతో వెస్ట్ ఢిల్లీ లయన్స్ 5 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసి విజయం సాధించింది. సౌత్ ఢిలీన సూపర్ స్టార్స్ తరపున రాఘవ్ సింగ్ 2 వికెట్లు తీశాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సౌత్ ఢిల్లీకి బ్యాడ్ స్టార్స్ లభించింది. ఓపెనర్ సౌరభ్ దేస్వాల్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ బాట పట్టాడు ప్రియాంష్ ఆర్య వేగంగా పరులు చేసేందుకు ప్రయత్నించి 9 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 24 పరుగులు చేశాడు. ఆ తర్వాత కెప్టెన్ ఆయుష్ బదోని దూకుడు చూపించాడు. అతను కేవలం 7 బంతుల్లో 5 సిక్సర్లు కొట్టి 30 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అయితే అతను ఔట్ అయిన వెంటనే మిగిలిన బ్యాట్‌మెన్స్ త్వరగా పరగులు చేయలేకపోయారు. దీని కారణంగా, సౌత్ ఢిల్లీ ఆట ఆగిపోయే సమయానికి నిర్ణీత స్కోరు కంటే 4 పరుగులు వెనకబడి ఉంది. ఇక ఈ మ్యాచ్‌లో అద్భుత సెంచరీలు ఆడిన వెస్ట్ ఢిల్లీకి చెందిన క్రిష్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

## రెండోటెస్టు తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక ఆలౌట్

### 256 పరుగుల ఆధిక్యంలో ఇంగ్లండ్



**ఢిల్లీ:** రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక స్వల్ప స్కోరుకే పరిమితమైంది. ఇంగ్లండ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో 196 పరుగులకే శ్రీలంక ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్ స్కోరు 358/7తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ 427 పరుగులకు ఆలౌట్ అయింది. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో 5 వికెట్లు, మిలాన్ రత్నాయకే 2 వికెట్లు, లహేరు కుమార మరో 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక 55.3 ఓవర్లలో 196 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఇక 256 పరుగుల అధిక్యంలో ఇంగ్లండ్ కొనసాగుతోంది. కమిందు మెండీస్ 120 బంతుల్లో 74 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లతో ఒంటరి పోరాటం చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, అట్కిన్‌సన్, ఒలీ స్టోన్, మాథ్యూ పాట్స్ తలా 2 వికెట్లు తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో 231 పరుగుల ఆధిక్యం దక్కించుకున్న ఇంగ్లండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ కోల్పోయి 25 పరుగులు చేసింది. డాన్ లారెన్స్ 7 పరుగులకే ఔట్ కాగా, కెప్టెన్ ఓలీ పోప్ (2 బ్యాటింగ్), బెన్ డకెట్ (15 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. చేతిలో 9 వికెట్లు ఉన్న ఇంగ్లండ్ ఓవరాల్‌గా 256 పరుగుల ఆధిక్యతలో ఉంది. కాగా ఇంగ్లండ్ యువ పేస్ బౌలర్ అట్కిన్‌సన్ 115 బంతుల్లో 118 పరుగులు, 14 ఫోర్లు, 4 సిక్సులు చేసి లార్డ్స్ ఆనర్ బోర్డులో చోటు దక్కించుకున్నాడు. శ్రీలంకతో రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో అద్భుత బ్యాటింగ్ ఆకట్టుకున్న అట్కిన్‌సన్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 26 ఏళ్ల అగ్కిన్‌సన్‌కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇదే తొలి శతకం కావడం విశేషం. గత నెలలో వెస్టిండీస్ సిరీస్ ద్వారా లార్డ్స్‌లోనే అంతర్జాతీయ టెస్టు అరంగేట్రం చేసిన అతడు ఆడిన మొదటి మ్యాచ్ 2 ఇన్నింగ్స్‌ల్లో 5 వికెట్ల ప్రదర్శనతో మొత్తం 12 వికెట్లు తీసి ఇప్పటికే లార్డ్స్ ఆనర్ బోర్డులో తన పేరు నమోదు చేసుకున్నాడు. ఇప్పుడు బ్యాటింగ్ ప్రతిభతో మరోసారి అందులో చోటు దక్కించుకున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.